


నేటి దినపత్రిక
# సూర్య
శుక్రవారం
22 డిసెంబరు
2023
పేజీలు 12
ప్రకాశం
బాపట్ల


- వైకాపా ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత
- సిట్టింగ్ ఎమ్మెల్యేలపై సొంత పార్టీలోనే ఆగ్రహావేశాలు
- వర్గపోరును ఎదుర్కొంటున్న మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి, దర్శి ఎమ్మెల్యేలు
- అవినీతి ఆరోపణలతో సంధిగ్ధంలో ఒంగోలు
- యరగొండపాలెం ఇన్‌చార్జి కోసం పోటీలో ముగ్గురు
- పర్చూరులోను కొనసాగుతున్న వర్గపోరు
- త్వరలో సమీక్షించనున్న సీఎం
- ఒంగోలు, గిద్దలూరు, మార్కాపురం, పర్చూరులో ఇన్‌ఛార్జిలను మార్చే అవకాశం?

# వైకాపాలో బంతాట?!



**ప్రకాశంలో జిల్లాలో వైకాపా పరిస్థితి బంతాటలా మారింది. సార్వత్రిక ఎన్నికల్లో ఎవరు ఎక్కడ నుంచి పోటీ చేస్తారో తెలియని పరిస్థితి నెలకొంది. వైకాపాకు వ్యతిరేక పవనాలు వీయడం, వైకాపా సిట్టింగ్‌లపై సొంత పార్టీ వర్గీయులే తిరుబాటు ప్రకటిస్తున్నారు. వైకాపాను గాడిలో పెట్టేందుకు అధిష్టానం మార్పులకు తెరలేపింది. ఇప్పటికే నాలుగు నియోజకవర్గాలలో మార్పులు చేయగా మరో నాలుగు నియోజకవర్గాలలో వైకాపా నేతలకు స్థానచలనం చేసేందుకు రంగం సిద్ధమయ్యింది.**

సూర్యప్రతినిధి, ఒంగోలు

2019 ఎన్నికల్లో దూసుకుపోయిన వైకాపా నేడు చతికిలపడిన పరిస్థితి నెలకొంది. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని అనేక నియోజకవర్గాలలో వైకాపా నాయకుల పరిస్థితి డోలాయమానంగా మారింది. ఒక వైపు వైకాపా ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత, మరో వైపు జిల్లాలోని వైకాపా సిట్టింగ్ ఎమ్మెల్యేలపై స్థానిక నాయకుల తిరుగుబాటుతో వైకాపాకు పరిస్థితులు భిన్నంగా మారాయి. త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో విజయం కోసం వైకాపా అధిష్టానం నష్టనివారణ చర్యలకు ఉపక్రమించినా అవి పెద్దగా ఫలితాలు ఇవ్వకపోగా కొత్త సమస్యలకు దారితీస్తున్నాయి. ఇప్పటికే ఉమ్మడి ప్రకాశంలోని అద్దంకి, సంతనూతలపాడు, కొండపి, యరగొండపాలెం నియోజకవర్గాలలో ఇన్‌ఛార్జిలను మార్చేందుకు సిద్ధమై ముడింటికి మార్చారు. యరగొండపాలెం ఇన్‌చార్జ్ సమస్య ఇంకా కొలిక్కిరాలేదు. ఇదే తరుణంలో అంతర్గత పోరు వైకాపాకు తలపోటుగా మారింది. పశ్చిమ ప్రకాశంలోని గిద్దలూరులో వైకాపా ఎమ్మెల్యే అన్నా రాంబాబు నాయకత్వాన్ని స్థానిక వైకాపాకు చెందిన రెడ్డి సామాజిక వర్గం తీవ్ర స్థాయిలో వ్యతిరేకిస్తుంది. ఈ మేరకు ఎమ్మెల్యే రాంబాబుపై ఇప్పటికే అనేక సార్లు వైకాపా అధిష్టానానికి రెడ్డి సామాజికవర్గం నాయకులు ఫిర్యాదు చేసి రాబోయే ఎన్నికల్లో అభ్యర్థిని మార్చాలని కోరారు. అదే విధంగా కనిగిరిలో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ రావుకు సైతం సొంత పార్టీ వారే వ్యతిరేకిస్తున్నారు. గడపగడపకు మన ప్రభుత్వంలో సైతం ఎమ్మెల్యే బుర్రా తీరును స్థానిక వైకాపా నాయకులు

మిగతా 3లో



## లోక రక్షకుడు ఏసుక్రీస్తు

దర్శిలో ఘనంగా సెమి క్రిస్మస్ వేడుకలు

పాస్టర్ల దంపతులకు దుస్తులు పంపిణీ చేసిన వెంకాయమ్మ, శివప్రసాద్‌రెడ్డి

7 లో...

## శ్రీ హరిహరక్షేత్రంలో అంగరంగ వైభవంగా ధనుర్మాస వ్రత వేడుకలు

- అంకురార్పణ చేసిన టీటీడీ పాలక మండలి సభ్యులు శిద్దా సుధీర్, మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దంపతులు
- స్వామివారి కైంకర్య పోషకులు జ్యోతి గ్రానైట్ సి.ఓ.ఒ మావులేటి శివరామ్ దంపతులు
- ప్రాతఃకాలంలో గోదాదేవి సమేత శ్రీ రంగనాథస్వామి తిరుప్పావై పారాయణం



12 లో...





3 లో...

## రచ్చకెక్కిన వైసిపి ముఠా తగాదాలు

సీఎం జగన్ పుట్టినరోజు సాక్షిగా బహిర్గతం

ఇన్‌ఛార్జి మార్పుతోనూ సద్దుమణగని విభేదాలు

అయోమయంలో వైకాపా కార్యకర్తలు

# యువగళం ఏపి నవశకానికి ఆరంభం

- వైకాపా పతనానికి సమరశంఖం నవశకం సభ
- ఓటమి భయంతో వైసిపి అరాచకాలు
- తెదేపా - జనసేనతోనే రాష్ట్ర భవిష్యత్తు
- బాబు పాలన కోసం ప్రజలంతా ఎదురుచూపు
- ఉమ్మడి ప్రకాశం జిల్లా ఎమ్మెల్యేలు ఏలూరి, గొట్టిపాటి, స్వామి

సూర్యప్రతినిధి, ఒంగోలు

యువనేత నారా లోకేష్ పూర్తి చేసిన యువగళం పాదయాత్ర నవశకానికి ఆరంభమని, ప్రజా వ్యతిరేక, నియంతృత్వ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు పూరించిన సమర శంఖమే నవశకం సభ అని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. యువనేత లోకేష్ యువగళం జనగళంగా మారి జనగర్జనకు నాంది పలికిందన్నారు. లోకేష్ వేసే ప్రతి అడుగు జగన్‌కు ముచ్చెమటలు పట్టిస్తున్నాయన్నారు. అన్ని వర్గాల ప్రజలు వైసిపి పాలనతో విసిగి వేసారని ప్రభుత్వ పతనం ఖాయమన్నారు. వైసీపీ ప్రభుత్వానికి ఓటమి భయం పట్టుకుందన్నారు. అడ్డదారిలో గెలవాలనే

మిగతా 3లో







## ఘనంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: మండల కేంద్రం ,మేజర్ పంచాయతీ కర్లపాలెం సచివాలయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నక్కా లలితకుమారి పుట్టినరోజు కేక్ కట్ చేసి సి ఎం కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది హనుమంతు ,సాయి ,సద్దాం ,అట్ల రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

**మండల పరిషత్ కార్యాలయంలో ....**



జననేత ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వైస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు కర్లపాలెం మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా జరిగాయి.సి ఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు జరుపుకోవటం మండల ప్రజలు అందరి తరపున పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియ జేశారు. కార్యక్రమంలో పాల్గొన్న బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీటీసీ తాండ్ర సాంబ శివరావు మాట్లాడుతూ సంక్షేమ సారథిగా ఆంధ్రప్రదేశ్ లో పరిపాలన సాగిస్తూ, జన రంజకమైన పరిపాలన దక్షతకు నిదర్శనంగా నిలిచిన జగన్ మోహన్ రెడ్డి గారి లాంటి వ్యక్తులనే మరలా ముఖ్యమంత్రిగా ఎన్నుకోవలసిన ఆవశ్యకత ఆంధ్రప్రదేశ్ ప్రజలందరిపై ఉందిని తెలియజేశారు. వైసిపీ నాయకులు కార్యకర్తలు ఐకమ త్యంతో పని చేసి మరలా ముఖ్యమంత్రి గా జగనన్నను తెచ్చుకునే విధంగా శ్రమించాలని తెలియజేశారు. ప్రజల కష్టాలను తీరుస్తూ కరోనా సమయంలో కూడా ఎన్నో లక్షల మంది ప్రాణాలను నిలబెట్టిన జగన్ మోహన్ రెడ్డి నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాక్షిం చారు. కార్యక్రమంలో గణపవరం ఎంపీటీసీ నాగలక్ష్మి పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల సృష్టికర్త జగన్ మోహన రెడ్డి



వేమూరు(భట్టిప్రోలు), మేజర్‌న్యూస్: సంక్షేమ పథకాల సృష్టికర్త ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని, ఆ పథకాలను అందిస్తూ ప్రజల హృదయాలలో ఆయన చిరస్థాయిగా నిలిచిపోయారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వేమూరు నియోజకవర్గ ఇన్చార్జ్ వరికూటి అశోక్ బాబు పేర్కొన్నారు. గురువారం నియోజకవర్గ కేంద్రం వేమూరులో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 52వ జన్మదినాన్ని పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వరికూటి అశోక్ బాబు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాలన రాష్ట్రంలో సువర్ణ అక్షరాలతో లిఖించబడిందని రాష్ట్ర ప్రజలు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి అన్నివేళలా అండగా ఉంటారని తెలియజేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ బొల్లిముంత ఏడుకొండలు,జడ్పిటిసి గాజుల హేమలత,ఎంపీపీ యల్లమాటి మోహనరావు, పిఎసిఎస్ అధ్యక్షులు గాజుల భానుప్రకాష్,మాజీ ఎంపీపీ బొలిశెట్టి ప్రభాకర రావు,వైస్ ఎంపీపీ షేక్ బాజీ, కోఆప్షన్ సభ్యులు సువర్ణ రాజు తదితరులు పాల్గొన్నారు. అనం తరం భట్టిప్రోలు వ్యవసాయ మార్కెట్ యార్డులో జరిగిన కార్యక్రమంలో సీఎం పుట్టినరోజు రాష్ట్ర మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున సమక్షంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.

# జగన్ పుట్టినరోజు సందర్భంగా రక్తదానం చేసిన కోన రమాదేవి

బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: బాపట్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రథం బజార్ నందు ఘనంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించిన పట్టణ అధ్యక్షుడు కాగిత సుధీర్ బాబు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బాపట్ల నియోజకవర్గ శాసనసభ సభ్యుడు కోన రఘుపతి వారి సతీమణి కోన రమాదేవి పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కోన మాట్లాడుతూ దేశానికి ఆదర్శంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పరిపాలన సామాజిక సాధికారత, మహిళా సాధికారతను సాకారం చేసిన



గొప్ప పరిపాలన దక్షకుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి అని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే ఆశ యాలను ఆచరణలో పెడుతూ రాజ్యా ంగ స్ఫూర్తితో పాలన చేస్తున్న ముఖ్య మంత్రి వైయస్ జగన్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలను రాజ్యాధికారంలో భాగ స్వాములు చేశారని,విద్యా, వైద్య రంగా ల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చి పేదల కు సామాన్యులకు మెరుగైన ఉన్నత విద్యా, వైద్యం అందిస్తూ యావ త్ దేశం తన వైపు చూసేలా ఆలోచిస్తున్న ముఖ్య మంత్రి అని అన్నా రు.గ్రామ/వార్డు సచి వాలయ వ్యవస్థ, గ్రామ/ వార్డు వాలం టీర్ వ్యవస్థలను ఏర్పాటుశచేసి మహా త్మా గాంధీజీ కలలు కన్నా గ్రామ స్వరా జ్యాన్ని సాకా రం చేస్తూ ఇంటిముందుకే ప్రభుత్వ పాలన తీసుకువచ్చిన ముఖ్యమంత్రి వైయస్ జగన్‌కి ప్రజలు బ్రహ్మ రథం పడుతున్నారని తెలియజేశారు. అనంతరం బాపట్ల పొట్టి శ్రీరాములు ఏరియా వైద్యశాల నందు గర్భిణీ స్త్రీలకు పండ్లు పంపిణీ చేసి రక్తదాన శిబిరం లో పాల్గొని రక్త దానం చేశారు. ఈ కార్యక్రమాల్లో కోన రమాదేవి మరియు నాయకులు కార్య కర్తలు స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులుపాల్గొన్నారు.

# మినీ థియేటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు





బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం సూర్యలంక బీచ్ రోడ్, ముత్తాయిపాలెం, చింతావారిపాలెం నందు రోటరీ క్లబ్ సభ్యులు కొల్లా శ్రీనివాసరావు, నన్నపనేని బాలకృష్ణ ఉమ్మడిగా నిర్మించిన శ్రీ హర్ష ఎంటర్టైన్మెంట్ వారి పిక్చర్ టైం మినీ సినిమా థియేటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోన రఘుపతి బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు, చామకూరి శ్రీధర్ జాయింట్ కలెక్టర్, గంధం రవీందర్ ఆర్డిఓ, టి. వెంకటేశులు డిఎస్పి, రాజా వాసిరెడ్డి భూపాల్ ప్రసాద్, సుశీల్ చౌదరి, గంట గోపాలకృష్ణ, బాపట్ల మున్సిపల్ కమిషనర్ భాను ప్రతాప్ చే అత్యంత వైభవంగా ప్రారంభించారు. బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి సతీమణి రమాదేవి చేతుల మీదగా థియేటర్ లో ప్రభాస్ నటించిన సలార్ సినిమా ట్రైలర్ ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో బాపట్ల నియోజకవర్గ పెద్దలు రాజకీయ నాయకులు ప్రముఖులు పాల్గొని థియేటర్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# విద్యార్థుల్లో శాస్త్రీయ అవగాహన అవసరం

బాపట్ల,మేజర్‌న్యూస్: బాల్యదశ నుండే విద్యార్థుల్లో మూఢనమ్మకాలను పారదోలి శాస్త్రీయ దృక్పథం పై అవగాహన పెంపొందించేందుకు చెకుముకి టాలెంట్ టెస్ట్ ఎంతగానో దోహదపడుతుందని జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు వై .భాస్కర్ రావు అన్నారు .గురువారం బాపట్ల సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. సందర్భంగా భాస్కర రావు మాట్లాడుతూ ఈ టాలెంట్ టెస్ట్ కు ప్రభుత్వ పాఠశాలల నుండి రెండు టీములు, ప్రైవేటు పాఠశాలల నుండి ఏడు టీములు హాజరయ్యాయి. వీటిలో సరస్వతి మెమోరియల్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారు. ప్రైవేటు పాఠశాలల విభాగంలో పట్టణంలోని లిటిల్ ఏంజిల్స్ విద్యార్థులు ప్రథమ స్థానం సాధించారు ప్రశ్నపత్రాలకు ఎస్ఎంజి హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు టి. రమాదేవి



ప్రశ్నపత్రాల కస్టోరియన్ గా వ్యవహరించారు. చెకుముకి టాలెంట్ టెస్ట్ కేంద్రాన్ని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్రా రామారావు సందర్శించారు. పాఠశాల ఫిజిక్స్ ఉపాధ్యాయిని ఇందిరమ్మ టాలెంట్ టెస్టును పర్యవేక్షించారు .జనవిజ్ఞాన వేదిక బాపట్ల పట్టణ కార్యదర్శి బి. కోటిలింగాచారి, జన విజ్ఞాన వేదిక సీనియర్ నాయకులు నూతలపాటి కోటేశ్వరరావు, బి. శివరామకృష్ణ పాల్గొన్నారు.

# ఏఆర్ పోలీస్ సెమి క్రిస్మస్ వేడుకల్లో జిల్లా ఎస్పీ

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఏఆర్ పోలీస్ కార్యాలయ ఆవరణలో జిల్లా పోలీస్ సిబ్బంది వారి కుటుంబ సభ్యులు అందరూ కలిసి సంయుక్తంగా డిసెంబర్ 25న జరగనున్న క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. వేడుకలో ఎస్పీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో పోలీస్ సిబ్బంది వారి కుటుంబ సభ్యులతో కలిసి నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలలో పాస్టర్ ఎం. నాతనియేల్ క్రిస్మస్ ఆరాధన నిర్వహించారు. అనంతరం ఎస్పీ సెమి క్రిస్మస్ కేక్ ను కట్ చేసి, అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది అందరూ సోదర భావంతో ఐక్యంగా సెమీ క్రిస్మస్ ఏర్పాటు చేయటం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ వేడుకలలో పోలీసు సిబ్బంది వారి కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొనడం చాలా సంతోషించదగ్గ విషయమన్నారు. క్రీస్తు జీవించిన జీవన విధానం, ఎదుటి వ్యక్తుల పట్ల చూపిన ప్రేమ ప్రతి ఒక్కరూ అనుసరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనటం వ్యక్తిగతంగా తనకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. పోలీసు అధికారులు, సిబ్బంది వారి కుటుంబ సభ్యులకు



జిల్లా ఎస్పీ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన విందులో ఎస్పీ పోలీస్ సిబ్బందితో కలిసి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బాపట్ల డిఎస్పీ టి.వెంకటేశులు, బాపట్ల ఏ.ఆర్ డిఎస్పీ ఎం.డి.హెచ్.ప్రేమ్ కుమార్, జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వి.సూర్యనారాయణ, అడ్మిన్ ఆర్.ఐ ఎల్. మన్మథరావు, వెల్ఫేర్ ఆర్.ఐ బి.శ్రీకాంత్ నాయక్, హొంగార్డ్ ఆర్.ఐ ఎల్.గోపీనాథ్, బాపట్ల పట్టణ ఇన్స్పెక్టర్ శ్రీనివాశులు, బాపట్ల రూరల్ సీఐ జి.వేణుగోపాల్ రెడ్డి, పాస్టర్ ఎం. నాతనియేల్, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ వెంకటేశ్వర స్వామి అష్టాక్షరి హోమం



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: బాపట్ల ఆర్టీసీ పాత బస్టాండులో వేంచేసి శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి వారి దేవాలయము నందు మండలం(41) రోజులుగా గోవింద మాలలో ఉన్న గోవిందులచే నేడు వెంకటేశ్వర అష్టాక్షరి హోమం నిర్వహించబడినది ఈ హోమం నందు గోవిందలు, ఆలయ కమిటీ సభ్యులు సోమయ్య, శ్రీనివాస రావు, మోహన శ్రీనివాస్, రమణ బాబు, హనుమంతరావు, సత్యంబాబు, భార్గవ అర్చక స్వాములచే వైఖానస ఆగమోక్తము గా నిర్వహించబడినది ఈ కార్యక్రమమందు భక్తులుఅధికసంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలి



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి, అంగన్వాడీ వర్కర్ల పట్ల ఉదాసీన వైఖరి అవలంబించి,సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అంగన్వాడీ వర్కర్లు డిమాండ్ చేశారు.అంగన్వాడి వర్కర్లు చేపట్టిన నిరసన దీక్షలు గురువారం నాటికి పదో రోజుకు చేరాయి. వేమూరు మెయిన్ రోడ్ లో మానవహారం నిర్వహించి తమ సమస్యలు పరిష్కరించాలంటూ నినాదాలు చేశారు.సిఐటియు నాయకులు అగస్టిన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా కూడా తమగోడు పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. కొంత మంది తమ న్యాయమైన సమస్యల పట్ల తాము ఆందోళన చేస్తుంటే వేరే ధోరణిలో మాట్లాడటం సముచితం కాదన్నారు.ప్రభుత్వం తక్షణం అంగన్వాడి వర్కర్ల సమస్యలు పరిష్కారం కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్ల యూనియన్ అధ్యక్షులు బసవమ్మ, విజయ పాల్గొన్నారు.

# రమణమ్మ డెత్ మిస్టరీ వీడేనా?

## పోలీసులకు సవాల్‌గా మారిన రమణమ్మ మృతి

### నలుగురు సిఐలు, ఆరుగురు ఎస్సైలతో ముమ్మర దర్యాప్తు వేగవంతం

### ఎఫ్ఎస్ఎల్ రిపోర్ట్ కోసం ఎదురుచూపు - పోలీసుల అదుపులో ఏడుగురు?

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండలంలోని రాజుపాలెం చెంచు పాపాయిపాలెం మధ్య అదృశ్యమై మృతదేహంగా మారిన కొండూరి రమణమ్మ మృతి పోలీసులకు ఒక సవాలుగా మారింది. వివరాల్లోనికి వెళితే ఈనెల 12వ తేదీ సాయంత్రం అనురాధ హెచరీ నుండి పనిచేసుకొని తిరిగి ఇంటికి వచ్చి తన సొంత గ్రామమైన చెంచు పాపాయిపాలెంకు వెళు తుండగా మార్గమధ్యంలో అదృశ్యం అయింది. అయితే 15వ తేదీ ఉదయం 9 గంటల సమయంలో పద్మావతి హెచరీ ప్రక్క గొర్రెల కాపరి శవాన్ని చూసి స్థానికులకు తెలపడం, వారు పోలీసులకు సమాచారం అందించడంతో హుటాహుటిన పోలీసులు రంగ ప్రవేశం చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్‌కు తరలించి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఎస్పీ మల్లికా ఖర్గ్ ఈ మృతిని చాలెంజ్‌గా తీసుకొని సిబ్బందికి సూచనలు ఇస్తూ ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు సమాచారం. ఇటీవల జిల్లా ఎస్పీ సంఘటన జరిగిన ప్రదేశంలో చుట్టుపక్కల సుమారు నాలుగు గంటల సేపు విస్తృతంగా కాలినడకన పర్యటించి సిబ్బందికి సూచనలు ఇస్తూ ఎవరైనా సమాచారం తెలిపితే మాకు తెలపాలని వారి పేరు గోప్యంగా ఉంచుతామని కూడా చెప్పడం జరిగింది. ఏఎస్పి శ్రీనివాసరావు, డిఎస్పి నారాయణస్వామి రెడ్డి నేతృత్వంలో ఒంగోలు ఒకటవ, రెండవ పట్టణ, తాలూకా, త్రిపురాంతకం, సిఐలు పాటు మరో ఆరుగురు ఎస్సైలు 9 రోజులు పాటు గ్రామంలో ఉండి దర్యాప్తు చేస్తున్నారని తెలిసింది. టవర్ డంపు సాంకేతిక పరిజ్ఞానము ద్వారా మృతురాలి ఫోనుకు ఎవరు చేసి ఉంటారని ఆరా తీస్తున్నారు. వచ్చిన సమస్యల్లా పోస్టుమార్టం ప్రాథమిక నివేదికలో మృతురాలి శరీరంపై ఎలాంటి గాయాలు లేకపోవడం, అత్యాచారంకు గురైనట్లు తేలక పోవడంతో పోలీసులు దర్యాప్తు నెమ్మదిగా నడుస్తుందని సమాచారం. పోలీసులు అనురాధ, పద్మావతి హెచరీ చుట్టుపక్కల పరిసర ప్రాంతాల్లో ముమ్మరంగా గాలింపు చర్యలు చేపడుతున్నారు. 12వ తేదీ రాత్రి కొండూరి రమణమ్మ అదృశ్యమైనది ఒకచోట, మృతి చెందినది మరొక చోట, మృతదేహం లభ్యమైనది ఇంకొక ప్రదేశంలో కావడంతో పోలీసులు విచారణలో అంతుపడటం లేదు. ఎవరైనా ఆమెను అఘాయిత్యం చేసి ఉంటారని అనుకుంటే శరీరంపై ఎలాంటి గాయాలు లేవు.



ఎక్కడో చంపేసి మృతదేహాన్ని రెండు రోజుల తర్వాత వేరే చోట పడేయడంతో దీని వెనుక సుమారు ఇద్దరు కన్నా ఎక్కువ వ్యక్తులు ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. చంపడానికి గల కారణాలు కూడా స్పష్టంగా తెలియడం లేదు. ఇలాంటి కేసు పోలీసులకు ఎప్పుడు ఎదురవలేదని ప్రజలు చర్చించుకోవడం జరుగుతుంది. హెచరీల్లో పనిచేసే కూలీలకు ఆమెను చంపవలసిన అవసరం ఏముంది...? లేక ఆమె కరెంట్ షాక్‌కు గురై ఏమైనా మరణించిందా..? అలా సంభవిస్తే ఆమె ఒంటి మీద గాయాలు లేకపోవడంతో పాటు మృతదేహం అదృష్టమైన నాలుగు రోజులు తర్వాత కనిపించడం పలు సందేహాలకు తావిస్తోంది. ఎట్టకేలకు రెండు మూడు రోజుల్లో ఛేదించే దిశగా పోలీసులు దర్యాప్తు వేగవంతం చేస్తున్నారు.

## రచ్చకెక్కిన వైసిపి ముఠా తగాదాలు

### -సీఎం జగన్ పుట్టినరోజు సాక్షిగా బహిర్గతం
### -ఇన్‌ఛార్జి మార్పుతోనూ సద్దుమణగని విభేదాలు
### -అయోమయంలో వైకాపా కార్యకర్తలు

సింగరాయకొండ, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు సాక్షిగా సింగరాయకొండ మండలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఠా తగాదాలు మరోసారి బట్టబయలు అయ్యాయి. గురువారం జగన్ పుట్టినరోజు వేడుకలను సింగరాయకొండ మండలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిర్వహించింది. తమ నేత పుట్టినరోజు వేడుకలను కలసికట్టుగా కాకుండా రెండు గ్రూపులుగా నిర్వహించారు. ఆ పార్టీ మండల కమిటీ అధ్యక్షులు సామంతుల రవికుమార్ రెడ్డి నాయకత్వంలో కందుకూరు రోడ్డు సెంటర్లో జగన్ జన్మదినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి ఎన్నాబత్తిన వెంకటేశ్వరరావు, వడ్డెలు కార్పొరేషన్ డైరెక్టర్ యనమల మాధవి తో పాటు పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు. మరోవైపు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షులు బత్తుల అశోక్ కుమార్ రెడ్డి తన ఆసుపత్రి ఆవరణలోనే వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆర్టీసీ నెల్లూరు జోనల్ చైర్మన్ బత్తుల సుప్రజ, రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి శీలం రాము, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రావూరి ప్రభావతి, మూలగుంటపాడు మాజీ సర్పంచ్ చొక్క కిరణ్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ కొండెపి నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా నియమితులైన వారం రోజుల్లోపే సింగరాయకొండ మండల పార్టీలో ఇలా ముఠా తగాదాలు రచ్చకెక్కడం విశేషం. డాక్టర్ బత్తుల అశోక్ కుమార్ రెడ్డి, సామంతుల రవికుమార్ రెడ్డి మధ్య ముఠా తగాదాలు నియోజకవర్గ మాజీ సమన్వయకర్త వరికూటి అశోక్ బాబు కాలంలోనూ రెండు ముఠాల మధ్య రాజకీయాలు ఉప్పు, నిప్పులా మండాయి. నియోజకవర్గ ఇన్‌ఛార్జి మార్పుతో నియోజకవర్గంలో ముఠా తగాదాలు సద్దుమణుగుతాయని అధిష్టానం భావించి మార్పు చేసింది. ఈ ముఠా తగాదాలు యథావిధిగా కొనసాగుతున్నడంతో మండలంలో కార్యకర్తలు అయోమయంలో పడ్డారు. కొత్త ఇంచార్జ్‌ఈ ముఠా తగాదాలను ఎలా నిలువరిస్తారని చర్చలు జోరందుకున్నాయి.

## వైకాపాలో బంతాట!

**మొదటి పేజీ తరువాయి** తీవ్ర స్థాయిలో వ్యతిరేకించి కార్యక్రమాలను బహిష్కరించారు. దర్శి నియోజకవర్గం నుంచి ఈసారి ఎన్నికల్లో బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిని పోటీకి దించేందుకు అధిష్ఠానం రంగం సిద్ధం చేసిన తరుణంలో స్థానిక ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ దీనిని పూర్తిగా వ్యతి కిస్తుండటంతో బూచేపల్లి, మద్దిశెట్టి మధ్య వర్గ విభేదాలు తారాస్థాయికి చేరాయి. యర్రగొండపాలెం ఇన్‌చార్జ్ విషయంలో ఇప్పటికే వివాదం అధిష్ఠానం దృష్టికి వెళ్లింది. ఇక్కడ నుంచి పోటీకి ముగ్గురు పోటీ పడుతుం డగా వీరిలో ఏ ఒక్కరికి అవకాశమిచ్చినా మిగిలిన ఇద్దరు అధిష్ఠానం నిర్ణయించే వ్యక్తితో విభేదించే అవకాశాలు అధికంగా ఉన్నాయి. మార్కాపురంలో వర్గపోరు వైకాపాకు తప్పడం లేదు. సిట్టింగ్ ఎమ్మెల్యే కెపి నాగార్జునరెడ్డికి అవకాశమిస్తే వైకాపా జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి వర్గం విభేదిస్తుంది. దీంతో పాటు జంకె గత ఎన్నికల్లో వైకాపా అధిష్ఠానం నిర్ణయం మేరకు సహకారం అందించినా ప్రస్తుతం ఆ పరిస్థితి కనిపించడం లేదు. జిల్లా కేంద్రమైన ఒంగోలులోను పరిస్థితి గుంభనంగా మారింది. ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి గత కొన్ని రోజులుగా చేస్తున్న వ్యాఖ్యలు తీవ్రస్థాయిలో చర్చకు దారితీశాయి. ఒక వైపు ఒంగోలు భూకుంభకోణం బాలినేని వర్గీయులను వెంటాడుతుంది. ఇప్పటికే ఒంగోలులో అధికార పార్టీ చేసిన అక్రమాలపై ప్రజలల్లో తీవ్ర వ్యతిరేకత ఉన్న తరుణంలో వైకాపా అధిష్ఠానం ఈ స్థానంపై ఆచుతూచి అడుగులు వేసే అవకాశాలు ఉన్నాయి. చీరాలకు చెందిన మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్‌ను పర్చూరు ఇన్‌చార్జ్‌గా నియమించారు. అయితే అప్పటి వరకు అక్కడ ఇన్‌చార్జ్ బాధ్యతలు నిర్వహించిన రామనాథంబాబు వర్గం నాటి నుంచి వైకాపా అధిష్ఠానం తీరుపై గుర్రుగానే ఉంది. ఇలాంటి విపత్కర పరిస్థితుల నేపథ్యంలో త్వరలో వైకాపా అధినాయకుడి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమీక్ష నిర్వహించనున్న తరుణంలో జిల్లాలో మరో నాలుగు నియోజకవర్గాలలో అభ్యర్థులకు స్థానచలనం కల్పించే అవకాశాలు అధికంగా కనిపిస్తున్నాయి.

## ఎస్సీ ఎస్టీ రిలీఫ్ ఫండ్స్ రూ.5కోట్లు మంజూరు చేయించాలి

### ఎస్సీ, ఎస్టీ కేసుల్లో బాధితులకు భూములు, ఉద్యోగాలు ఇప్పించాలి

### మంత్రి నాగార్జునకు దళిత నాయకుల విజ్ఞప్తి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాకు 5 కోట్ల పెండింగ్ ఎస్సీ ఎస్టీ రిలీఫ్ ఫండ్స్ మంజూరు చేయించాలని అలాగే ఎస్సీ ఎస్టీ హత్య కేసుల్లో బాధితులకు భూములు ఉద్యోగాలు మంజూరు చేయించాలని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జునకు దళిత నాయకులు నీలం నాగేంద్ర రావు, సృజన్ మాదిగ, దార అంజయ్యలు విజ్ఞప్తి చేశారు. గురువారం సాయంత్రం సెమీక్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడానికి వచ్చిన మంత్రి మేరుగ నాగార్జునను స్థానిక ఏఎంసి గెస్ట్ హౌస్‌లో దళిత నాయకులు కలిసి దళిత సమస్యలపై చర్చించారు. జిల్లాకు ఎస్సీ ఎస్టీ రిలీఫ్ ఫండ్స్ నిలిపివేశారని ఎస్సీ, ఎస్టీ బాధితులు కలెక్టరేట్ చుట్టూ తిరుగుతున్నారని, వెంటనే 5 కోట్లు సోషల్ వెల్ఫేర్ డైరెక్టర్‌తో మాట్లాడి నిధులు రిలీజ్ చేయించాలన్నారు.

అలాగే దేవరకొండ రత్తమ్మ ఎరుకుల కులస్తురాలు హత్య కేసులో రేలుఫ్ ఇచ్చారేగాని వారసులకి ఉద్యోగం పెన్షన్ కలెక్టర్ మంజూరు చెయ్యలేదన్నారు. పోలీస్ ఛార్జ్ షీట్ చేసిన ఫైల్లు చేసిన కేసులకు ఆర్డీవోల ఎంక్వయిరీల పేరుతో కొర్రీలు వేస్తూ బాధితులకు రిలీఫ్ ఆలస్యం చేస్తున్నారన్నారు. అలాగే దళిత మహిళలు కొండ్రు నాగమ్మ భూములను ఆక్రమించుకున్న కేసులో మార్కాపురం ఎంఆర్వో పోలీస్‌లకు రిపోర్ట్ ఇచ్చి తరువాత ముద్దాయిలతో కుమ్మక్కు అయ్యి రిపోర్ట్ పోలీస్‌లు మర్చి రాయించి కేసు కట్టడం లేదన్నారు. అలాగే జిల్లాలో దళితులకు స్మశాన భూములు ఇవ్వాలని ప్రభుత్వం జీవో లు ఇచ్చిన జిల్లా కలెక్టర్ అమలులో చెయ్యడం లేదన్నారు. దళిత సమస్యలపై అధికారులతో సమావేశం ఏర్పాటు చెయ్యాలని దళిత నాయకులు మేరుగ నాగార్జునకు విజ్ఞప్తి చేశారు. ఇంకా మంత్రి కలిసినవారిలో మాల మహానాడు నాయకులు కాకుమాను రవి, తానికొండ ఆనంద్, పాలెటి శ్రీనివాస్ రావు తదితరులు ఉన్నారు.

## యువగళం ఏపి నవశకానికి ఆరంభం

**మొదటి పేజీ తరువాయి** కుట్రలకు తెర తీస్తుందని, దీనిలో భాగంగానే ఓట్ల తొలగింపునకు కుట్రలు పడుతుందన్నారు. యువగళం నవశకం విజయవంతం సందర్భంగా ఆయన మీడియాకు ప్రకటన విడుదల చేశారు. పాదయాత్ర ప్రారంభం నుంచి వైకాపా ప్రభుత్వం కల్పించిన అడ్డం కులు, పోలీసుల అరాచకాలను అధిగమిస్తూ యువగళం పాదయాత్ర పూర్తి చేసుకుని నవశకం సభ సరికొత్త చరిత్ర సృష్టించిందన్నారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో యువతను ఏకతాటి పైకి తీసుకువచ్చి భవిత కోసం యువత గర్జించేలా లోకేశ్ చేసిన కృషికి నిదర్శనమే నవశకం సభ అన్నారు. నవశకం సభకు లక్షలాదిమంది హాజరై తమ ఆకాంక్షను వ్యక్తం చేశారన్నారు. యువ గళం నవశకం వేడుకను గ్రాండ్ సక్సెస్ చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, టీడీపీ ఎమ్మెల్యే, పొలిట్ బ్యూరో సభ్యుడు నందమూరి బాలకృష్ణలను ఒకే వేదికపై చూసిన తర్వాత వైఎస్సార్సీపీలో ఓటమి భయం మొదలైందన్నారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి తాడేపల్లి రాజభవనం తలుపులు బద్దలుకొట్టే వరకు సాగే యుద్ధం ఇది అన్నారు. తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు చెప్పినట్లుగా టీడీపీ, జనసేన పొత్తు చారిత్రాత్మకం, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు ఇది చాలా అవసరం అన్నారు. టీడీపీ - జనసేన పొత్తు రెండు పార్టీల వ్యక్తి గత ప్రయోజనాల కోసం ఏర్పాటు కాదన్నారు. ఈ పొత్తు 5 కోట్ల ఆంధ్రుల భవిష్యత్తు కోసం ఏర్పాటు అన్నారు. టీడీపీ, జనసేన పొత్తు పెట్టుకున్న రోజే వైఎస్సార్సీపీకి ఓటమి ఖాయమైందన్నారు. మళ్లీ వైసీపీ అధికారంలోకి వస్తే ప్రజలు తమ ఇళ్లలో కూడా సురక్షితంగా ఉండలేని స్థాయికి నేరాల రేటు పెరుగుతాయన్నారు. సిబిఐ - ఈడీ కేసుల్లో పూర్తిగా అవినీతి కేసుల్లో కూరు కుపోయిన జగన్ లాంటి సైకో సీఎం ఆంధ్రప్రదేశ్ కి అవసరం లేదని ప్రజలు విజ్ఞతతో ఆలోచించాలన్నారు. రాష్ట్రానికి అభివృద్ధి, సంపద సృష్టిలో పేరొందిన చంద్రబాబు లాంటి విజన్ ఉన్న నాయకుడు కావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. రాష్ట్రమంతా ఇప్పుడు గట్టిగా 'హలో ఏపీ, బైబై వైఎస్సార్సీపీ' అని నినదిస్తుందని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.

# చంద్రశేఖర్‌రెడ్డి నేతృత్వంలో ఘనంగా సిఎం జగన్ జన్మదిన వేడుకలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమ సలహాదారులు యన్ చంద్ర శేఖర్ రెడ్డి కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. సలహాదారులు యన్ చంద్రశేఖర్ రెడ్డి ఆహ్వానం మేరకు వేడుకలలో హాజరైన ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసెస్ అసోసి యేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వినుకొండ రాజారావు మాట్లాడుతూ సంక్షేమ సంతకాల ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేయడం కోసం మధ్యలో దళారీ వ్యవస్థ లేకుండా చేసినందువల్ల సరాసరి లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు చేరుతున్నాయ న్నారు. అలాగే ఎన్నో సంవత్సరాలుగా రెగ్యులర్



కోసం ఎదురు చూస్తున్న కాంట్రాక్టు ఉద్యో గులను రెగ్యులర్ చేసినందుకు ధన్యావాదాలు తెలిపారు. అలాగే మరికొంతమంది ఉద్యోగులు రెగ్యులర్ కోసం ఎదురుచూస్తున్నారని, వారికి కూడా పూర్తిస్థాయిలో వందశాతం గ్రాస్ శాలరీ ఇవ్వాలని, రెగ్యులర్ చేయాలని, రెగ్యులర్ ఉద్యోగులకు రావాల్సిన రాయితీలను వెంటనే విడుదల చేయటుకు సలహాదారులు కృషి చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన కేట్ కట్ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకురాలు కె.పద్మ, బాపట్ల జిల్లా అధ్యక్షుడు సత్యం రాజు, యన్‌టి ఆర్ జిల్లా అధ్యక్షులు కోట రవి, కృష్ణా జిల్లా నాయకులు కంచర్ల వెంకటేశ్వరరావు, ప్రకాశం జిల్లా నాయకులు శేషు, తూర్పుగోదావరి జిల్లా నాయకుడు రాయుడు శ్రీనివాస్, పశ్చిమ గోదావరి జిల్లా నాయకులు ప్రసాద్ బాబు, శ్యాం కృష్ణ, నెల్లూరు జిల్లా నాయకులు రసూల్, నాయక్ పాల్గొన్నారు.

## 10వ రోజుకు చేరిన అంగన్వాడీల సమ్మె

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: అంగనవాడి మీద వెలిగండ్ల ప్రాజెక్టు కార్యాలయం నందు గురువారం పదో రోజు జరిగినది. రాష్ట్ర ప్రభుత్వము పదో రోజు అవుతున్న నేటికీ పరిష్కార మార్గాలు చేయటం లేదని, ఆర్థికంగా భారము లేనివి రెండు జీవోలు ఇచ్చారని జిల్లా సీఐ టుయు నాయకులు రాయల మాలకొండయ్య అన్నారు. అంగనవాడి సెంటర్లలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ ఆర్థికంగా వెనకబడిన పిల్లల తప్పక వేవేవారు లేరని వారిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం చర్చలకు పిలిచి అంగనవాడి సమస్యల మీద పరిష్కరిస్తారని వారన్నారు. ప్రాజెక్టు కార్యాలయం నుంచి బిక్షాటనచేసుకుంటూ బస్టాండ్ సెంటరులో మానవహారం చేపట్టడం జరిగినది. ఈ కార్యక్రమంలో అంగనవాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ సోము వెంకట శ్రీలక్ష్మి, గొర్రెముచ్చు సలోమి, నాగేంద్రమ్మ, రెడ్డెం తిరుపతమ్మ, నారాయణమ్మ, సువర్ణ, ఆదిలక్ష్మమ్మ, కృష్ణకుమారి, దొడ్డ హైమావతి, ఎం.పార్వతి, హుస్సేనమ్మ, గడ్డం రాధా, తాతపూడి ప్రమీల, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## అభిమానంతో సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయం



కర్లపాలెం,మేజర్‌న్యూస్: అభిమానంతో సేవా కార్యక్ర మాలు చేయడం అభినందనీయమని పెదగొల్లపాలెం గ్రామ సర్పంచ్ యల్లావుల నాని అన్నారు.కర్లపాలెం ఐలాండ్ సెంటర్లలో వైస్సార్ ఆహార దాన్ ట్రస్ట్ కొక్కిలి గడ్డ రామ రాజు ఆధ్వర్యంలో మిత్రుల సహకారంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా యల్లావుల నాని పాల్గొని 50 మంది వృద్ధులు ,వికలాంగులకు చీరెలు స్వీట్స్ పంపిణీ చేశారు.తొలుత వైస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. అనంతరం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు కేక్ కట్ చేసి వృద్ధులు ,అభిమానులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు షేక్ ఇమ్రాన్ ,తాతపూడి మనోహర్,సలగల ధర్మేంద్ర ,పిట్ల బళ్లారెడ్డి ,యాసిన్ ,పిన్నిబోయిన శ్రావణకుమార్ ,శ్రీకాంత్ ,బాలు ,బోలగాని వెంకటేశ్వర్లు తదితరులు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## దత్త జయంతి ఉత్సవములు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల శ్రీ శంకర విద్యాలయం వేద పాఠశాలలో శ్రీ దత్తాత్రేయ జయంతి మరియు శ్రీ శంకర విద్యాలయ 107వ వార్షికోత్సవములు ది.22-12-2023 శుక్రవారం నుండి ది.26-12-23 మంగళవారం వరకు జరుగుచున్నవని ప్రతిరోజు ఉదయం గోపూజ, ఏకాదశ రుద్రాభిషేకం, సహస్రనామార్చన, మంత్రపుష్పం, ప్రసాద వినియోగము జరుగును. 22,23,24 తేదీలలో సాయంత్రం 6 గంటలకు ఆధ్యాత్మిక ఉపన్యాసం ఉంటుంది. 25వ తేదీ పాఠశాల వార్షికోత్సవం జరుగుతుంది. 26వ తేదీ మధ్యాహ్నం రెండు గంటల నుండి స్వామి వారికి లక్ష బిల్వార్చన, రాత్రి 8 గంటలకు భక్తులకు భోజన ప్రసాద వితరణ జరుగుతాయని శ్రీ శంకర విద్యాలయ కార్యాలయ సంఘం ఓ ప్రకటనలో తెలియజేశారు. కావున భక్తులందరూ పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు .ఈ కార్యక్రమంలో శ్రీ శంకర విద్యాల యసంఘ ఉపాధ్యక్షులు అనంత గోపాలకృష్ణమూర్తి, కార్యదర్శి చలపతిరావు, సంయుక్త కార్యదర్శి భుజగేంద్ర మౌళి పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడలు పట్ల మక్కువ చూపించాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి విద్యార్థి క్రీడలు పట్ల మక్కువ చూపించి శారీరకంగా ఆరోగ్యకరంగా దృఢంగా ఉండాలని రాష్ట్ర వన్య కుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ చెన్నూ లక్ష్మణరావు( ఎల్.జి) అన్నారు. గురువారం జాతీయ స్థాయి తైక్వాండో ఫాటోలకు ఎంపికైన క్రీడాకారులను అభినందించారు ఈ సందర్భంగా ఎల్.జి, ప్రముఖ న్యాయవాది వైఎస్ఆర్ పార్టీ సీనియర్ నాయకులు శేరు శ్రీనివాసరావు మాట్లాడుతూ బోధి ధర్మ క్రీడాకారులు పట్టణంలో జరిగిన రాష్ట్ర స్థాయి టైక్వాండో పోటీలలో బంగారు పతకాలు సాధించడం అభినందనీయం అన్నారు. దై యూ ధమాన్ లో జరుగన్నునావరల్డ్ టైక్వాండో గుర్తింపు పొందిన ఇండియా టైక్వాండో వారి 2వ జాతీయ స్థాయి పోటీలకు.1.డింపు సాయి 2.రామ్ కిరణ్ 3. రిషి 4. ప్రేమ్ సాయి 5. ఆది లను అభినందించారు.బోధి ధర్మ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఫౌండర్ రాష్ట్ర టైక్వాండో ప్రధాన కార్యదర్శి మాస్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విజేతలుగా ఎంపికైన క్రీడాకారులకు రోహిత్ వర్మ కౌచ్ గా వ్యవహరిస్తారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బొల్లిశెట్టి రామకృష్ణ, క్రీడాకారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర విద్యార్థులను ప్రపంచ స్థాయిలో పోటీపడేలా తీర్చిదిద్దుతా: సీఎం జగన్



బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ట్యాబ్‌ల ద్వారా విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుందని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా చెప్పారు. విద్యా సంక్షేమ, సమగ్ర శిక్ష అభియాన్ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లోని ఎనిమిదోవ తరగతి విద్యార్థులకు ట్యాబ్ ల పంపిణీ కార్యక్రమం గురువారం స్థానిక కలెక్టరేట్ లోని స్పందన సమావేశ మందిరంలో జరిగింది. అల్లూరి సీతారామరాజు జిల్లాలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు ట్యాబ్ లను పంపిణీ చేస్తూ సర్కార్ బడిలో చదివే విద్యార్థులను ప్రపంచ స్థాయిలో పోటీపడేలా తీర్చిస్తానని హామీ ఇచ్చారు. జిల్లాలోని విద్యార్థులంతా తిలకించేలా ప్రత్యక్ష ప్రసారానికి ఏర్పాట్లు చేశారు. అందులో భాగంగా జిల్లాలో ఎనిమిదో తరగతి విద్యార్థులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ట్యాబ్ లను అందించారు. విద్యారంగం అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన యాప్ ల వినియోగంతో విద్యార్థుల ఆలోచనలు, మేథోశక్తి పెరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న11,462 మంది విద్యార్థులకు బైజూస్ యాప్ ఎక్కించిన ట్యాబ్ లను అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ చెప్పారు. ఇప్పటివరకు 6,554 ట్యాబ్లు రాగా, మిగిలిన 4,908 ట్యాబ్ లు ఐదు రోజుల్లో జిల్లాకు వస్తాయని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న వనరులను విద్యార్థులు అందిపుచ్చు కొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల శాసన సభ్యులు కోన రఘు పతి, జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, బుడా చైర్మన్ దేవినేని మల్లికార్జునరావు, జిల్లా విద్యా శాఖ అధికారి పివి రామారా వు, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మానవత్వమే దైవత్వం : ఆ దైవత్వమే అఖండ ఫౌండేషన్ రూపం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: వినూత్న రీతిలో సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగుతున్న అఖండ ఫౌండేషన్. మరోమారు మానవత్వం చాటుకున్న అఖండ ఫౌండేషన్. అధ్యక్షులు విన్నకోట సురేష్ ఆదేశాల మేరకు బాపట్ల జిల్లా కంకటపాలెం గ్రామంలో పంజగల సాంబశివరావు కిడ్నీ వ్యాధితో బాధపడుతూ బుధవారం స్వర్గస్తులైనారు. వారి పార్థివ దేహానికి నివాళులర్పించి మట్టి ఖర్చుల నిమిత్తం కుటుంబానికి 5000 ఆర్థిక సాయం అందజేసిన అఖండ ఫౌండేషన్ సభ్యులు చేజర్ల సతీష్, పులిగడ్డ శ్యాంప్రసాద్,ఈ సందర్భంగా చేజర్ల సతీష్ మాట్లాడుతూ ఫౌండేషన్ సభ్యుల సహకారంతో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని, పంజగల సాంబశివరావు కిడ్నీ సమస్యతో బాధపడుతూ సరైన వైద్యం అందించడానికి హార్దిక స్తోమత లేక కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ ఉందని అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్ తెలిపిన వెంటనే వారి కుటుంబానికి మట్టి ఖర్చులు నిమిత్తం 5000/రూ ఆర్థిక సాయం ఇవ్వడం జరిగిందని ఆయన మరణం మాకు ఎంతో బాధగా ఉందని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేష్ ప్రధాన కార్యదర్శి వంగపాటి శివ, రెడ్డి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీయూ మండల అధ్యక్షులుగా గుడారంకయ్య





కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం ఎంపీయుపి ఉర్దూ స్కూల్ ఎం.వి రాజుపాలెంలో కర్లపాలెం ఎస్టియూ మండల కౌన్సిల్ సమావేశం మండల అధ్యక్షులు పి. పరిశుద్ధరావు అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈసమావేశంలో ఎస్టీయూ ఉపాధ్యాయులు కర్లపాలెం మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్.టి.యు బాపట్ల జిల్లా అధ్యక్షులు బడుగు శ్రీనివాసరావు పాల్గొని ఎస్ టి యు ఉద్యమ చరిత్ర గురించి తెలియజేశారు. ఎస్.టి.యు సంఘం ఉపాధ్యాయుల బాధ్యతలు, హక్కుల కోసం ఉపాధ్యాయుల సమస్యల సాధన కొరకు ముం దుండి పోరాడుతుం దన్నారు. బాపట్ల జిల్లా ఉపాధ్యాయవాణి కన్వీనర్ పివి నాగరాజు ఎలక్షన్ అధికారిగా వ్యవహరిం చారు. ఎస్టీయూ కర్లపాలెం మండల శాఖ అధ్యక్షులుగా వై. గుడారం కయ్య ,ప్రధాన కార్యదర్శి ఓ. శ్రీనివాసరావు,కోశాధికారి బి. సుబ్బారావు,గౌరవ అధ్యక్షులు పి. రామారావు, జిల్లా కౌన్సిలర్లు ఎన్. బి. సుభానీ, బి. వెంకటేశ్వర్లు బి. నాగరాజు, పి. పరిశుద్ధరావు తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ఎస్టీయూ బాపట్ల జిల్లా మైనార్టీ కన్వీనర్ ఎన్. బి.సుభాని, బాపట్ల జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు బి.వెంకటేశ్వర్లు, బాపట్ల జిల్లా ఉపాధ్యక్షులు బి.నాగరాజు, వై.గుడారంకయ్య, కె. బుజ్జిబాబు, ఏ. సంగీతబాబు, ఎస్. ఏసుదాసు, పి. వెంకటరావు, వై. తిరుపతయ్య, టి.శివయ్య, బి.సుబ్బారావు, రత్నప్రమేష్, ఎమ్. శ్రీనివాసరాజు, డి. ఆదినారాయణ, శ్రీనివాసరావు, పి. సురేష్, సి.హెచ్ ఇమ్మానుయేలు, తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హెల్త్ అధికారుల సమస్యలు పరిష్కరించాలి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి జన్మదిన కానుకగా రాష్ట్ర వ్యాప్తంగా ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్లు (వై. యస్. ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్స్ లో విధులు నిర్వహిస్తున్న తమ యొక్క ప్రధానమైన సమస్యలు పరిష్కరించాలని సీ.యం చిత్రపటానికి కమ్యూనిటీ హెల్త్ అధికారులు వినతి పత్రం సమర్పించారు. వైయస్సార్ విలేజ్ క్లినిక్స్ ద్వారా గ్రామీణ ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లకు, 11 నెలల నుండి ఇన్సెంటివ్స్ (ప్రోత్సాహకాలు) అందడం లేదని, జీతాలు కూడా సకాలంలో రావటం లేదని, హెల్త్ సెంటర్ (విలేజ్ క్లినిక్) అద్దెలు, కరెంట్ బిల్లులు కూడా తామే కడుతున్నామని, 2023 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులందరికీ 23% శాలరీ ఇంక్రిమెంట్ ఇచ్చి, 5 సంవత్సరాలు పాటు సేవలు అందించిన సి.హెచ్.వోలకు మాత్రం ఒక్క రూపాయి కూడా జీతం పెంచలేదని, పని చేస్తున్న అదే గ్రామాల్లో (హెడ్ క్వార్టర్స్) లో ఉండేందుకు హెచ్. ఆర్. ఏ ఇవ్వకపోగా మాకు వస్తున్న ఇన్సెంటివ్స్ (ప్రోత్సాహకాలు)ను 4000-5000 కుదించి, హెడ్ క్వార్టర్స్ లో నివసించేందుకు ఆ కుదించిన మొత్తాన్ని ఇస్తామని అధికారులు చెప్పడం జరిగిందన్నారు. వీటి వల్ల సి.హెచ్.వోలంతా అప్పులపాలై ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని, విలేజ్ క్లినిక్స్ లో అందిస్తున్న సేవల్ని గుర్తించి ముఖ్యమంత్రి గారి జన్మదినం సందర్భంగా వారి జన్మదిన కానుకగా అయినా మా ప్రధానమైన సమస్యలను పరిష్కరించాలని వారి చిత్రపటానికి వినతి పత్రం అందజేసి, సి.హెచ్.వో లను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం మండలం లో పని చేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు శ్రీకాంత్, సుబ్రమణ్యం,ప్రియరాని, పుష్పలత,షైనీ మేఘన,రత్న కుమారి, అనూష,లావణ్య ,స్వరూప,రమ్య, నీలిమ,దీప్తి,రాధ ప్రశాంతి, ప్రియాంక మరియు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా రంగంలో జగనన్న సంస్కరణలు



రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి విద్యార్థి చదువుకు దూరం కాకూడదని జగనన్న విద్యారంగం పట్ల చేపడుతున్న సంస్కరణను ప్రతి ఒక్కరు గుర్తించాలని మున్సిపల్ వైస్ చైర్మన్ గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్ అన్నారు గురువారం స్థానిక మున్సిపల్ హైస్కూల్లో ఎనిమిదో తరగతి విద్యార్థులకు బైజుస్ ట్యాబులు అందచేశారు. ఈ సందర్భంగా గుజ్జర్లమూడి మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యా రంగాన్ని విస్మరించి పేద విద్యార్థులను విద్యకు దూరం చేసిందని కానీ జగనన్న ప్రతి పేద విద్యార్థి ఆర్థిక లోటుతో చదువు కు దూరం కాకూడదని ప్రతి విద్యార్థి కి కావలసిన పుస్తకాలు పెన్నులు నిఫారం అందిస్తూ కార్పొరేట్ కు దీటుగా విద్యాలయాలు తీర్చిదిద్దా రని ఆయన తెలిపారు. పాఠశాలలో పౌష్టికాహారం కోడిగుడ్డు చిక్కీలు రాగిజావ అందిస్తూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూన్నారని తెలి పారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ కట్ట మంగ,కౌన్సిలర్ చదలవాడ శ్రీనివా సరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు శ్రీదేవి ఉపాధ్యాయ ఉపాధ్యా యులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాటూరి ఆధ్వర్యంలో జగనన్న జన్మదిన వేడుకలు



రేపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం కె.ఎస్. ఆర్.రెసిడెన్సీలో ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా కాటూరి శివ నాగబాబు మాట్లాడుతూ సంక్షేమానికి రథసారధిగా నిలుస్తూ రాష్ట్ర ప్రజల మనలను పొందుతున్న జగన్ అన్న మరో 30 సంవత్సరాలు సీఎం గా కొనసాగాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో 21 వ వార్డు కౌన్సిలర్ కరిముల్లా చంద్రశేఖర్ పెద్దిరెడ్డి జమీర్ కోటి వాసు బాబు తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి రాష్ట్రానికి ముఖ్యమంత్రి జగనన్న కావాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: పేద బడుగు బలహీన వర్గాలు ఆర్థికంగా స్థిరపడి సమాజంలో ఉన్నతమైన స్థితికి వెళ్లాలంటే కచ్చితంగా జగనన్న సీఎం అవ్వాలని కైతేపల్లి సర్పంచ్ రేపల్లె నియోజకవర్గం సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మండలి అంజయ్య అన్నారు గురువారం స్థానిక సచివాలయం వద్ద ఏర్పాటుచేసిన జగనన్న మళ్ళీ కావాలి కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ గతంలో వృద్ధులను వితంతువులను పెన్షన్ల నిమిత్తం అనేక ఇబ్బందులకు గురి చేసే వారిని ప్రస్తుతం జగనన్న అధికారం చేపట్టిన తర్వాత వాలంటీర్ల ఏర్పాటు చేసి వారి ఇంటి వద్దకే ప్రతినెల 1వ తేదీన పెన్షన్ అందిస్తున్నారని ఆయన తెలిపారు. కరోనా సమయంలో జగన్ ఏర్పాటు చేసిన వాలంటరీ వ్యవస్థ ఎంతగా పని చేసిందో ప్రతి ఒక్కరూ గుర్తు చేసు కోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఈఓపి ఆర్డి కె ఎస్ మల్లిఖార్జునరావు, పంచాయతీ కార్య దర్శి కె వెంకటేశ్వరరావు, సచివాలయ సిబ్బంది వైఎస్ఆర్ పార్టీ నాయకులు వాలేంటర్ లు తదితరులు పాల్గొన్నా రు.

## విద్యారంగం పట్ల జగనన్న చేస్తున్న కృషి అభినందనీయం



రేపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో విద్యారంగం పట్ల జగనన్న చేస్తున్న కృషి ఎందరో విద్యార్థులను ఉన్నత స్థితిలో ఉంచడానికి ఎంతగానో కృషి చేస్తుందని పెనుమూడి గ్రామ సర్పంచ్ దారం విజయ్ అన్నారు గురువారం స్థానిక పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు టాబ్ లను అందజేశారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ ప్రతి సామాన్యులు తమ పిల్లలను ఆర్థిక ఇబ్బందులతో చదువుకు దూరం చేయకూడదని దృఢ సంకల్పంతో జగనన్న కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను ఆధునికరించి అనేక మౌలిక సదుపాయాలను కల్పిస్తూ అందరిని మేనమామ లాగా చూసుకుంటున్నారని ఆయన తెలిపారు. జగనన్న అధికారం చేపట్టిన నాటి నుంచి అలాంటి విద్యార్థులను వాలంటరీ సచివాలయ వ్యవస్థ ద్వారా తిరిగి పాఠశాలల్లో చేర్పించి వారికి కావలసిన పుస్తకాలు యూనిఫామ్ తో పాటు పౌష్టికాహారం అందిస్తూ వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్య



నగరం, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యనందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి చేస్తున్న కృషి ఎన్నటికీ మరువలేమని ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య అన్నారు. గురువారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చిన ట్యాబ్‌లను ఆయన అందజేసి మాట్లాడుతూ మండలంలో 274 మంది విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేశామన్నారు. కార్యక్రమంలో జడ్‌పిటీసీ సభ్యురాలు మాన్యం నాగమణి, మండల తహశీల్దారు ఎం. ప్రమీల, ఎంపీడీఓ చక్రపాణిప్రసాద్, ఎంఇఓలు కె. హరి బాబు, వీరాంజనేయులు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బొర్రా ఆధ్వర్యంలో జగనన్న జన్మదిన వేడుకలు



రేపల్లె, మేజర్‌న్యూస్: భారతదేశంలో సంక్షేమ రథసారథి ముఖ్యమంత్రి జగనన్న మరో మారు ముఖ్యమంత్రి కావాలని వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ న్యాయవాది బొర్రా శ్రీనివాసరావు ఆకాంక్షించారు గురువారం ముఖ్యమంత్రి జన్మదినోత్సవం సందర్భంగా మండలంలోని బేతపూడి గ్రామంలో కేక్ ను కత్తిరించి కార్యకర్తలకు సీఎం జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం 150 బైకులతో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వ వైద్య శాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. పట్టణంలోని నిరాశ్రయుల ఆశ్రమంలో భోజన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అసెంబ్లీ సీటు ను తనకు ఇవ్వాలని అధిష్టానాన్ని కోరినట్లు తెలిపారు. గౌడ, కాపు సామాజికవర్గాలలో ఉన్న మిత్రుల సహకారంతో అత్యధిక ఓట్లు సొంతం చేసుకుంటానని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మాజీ ఇంచార్జీ మోపిదేవి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత పాలకులు కులాల మధ్య సఖ్యత లేకుండా కుల రాజకీయలను ప్రోత్సహించారని అన్నారు. గౌడ సామాజికవర్గంలో సీటు ఇస్తే బొర్రా శ్రీనివాసరావు కు ఇవ్వాలన్నారు, కాపు సామాజిక వర్గానికి ఇవ్వదలిస్తే తన పేరును పరిశీలించాలని కోరారు. ఇద్దరిలో ఎవ్వరికీ ఇచ్చిన ఒకరికొకరం కులాలకు అతీతంగా సహకరించుకుం టామని చెప్పారు. డాక్టర్ గణేష్ కు ఇవ్వాలంటే మరో సారి పరిశీలించుకోవాలని సూచించారు. విలేకరుల సమా వేశంలో సర్పంచ్ కోన శ్రీనివాసరావు ఎంపిటీసీ సభ్యులు మస్తాన్ రావు, బేతపూడి వైఎస్ఆర్ పార్టీ ఇంచార్జ్ తేజ వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఐలవరం విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: విద్యకు అన్ని విధాలతోడ్పాటును అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని ఎంపీపీ దావూరి వెంకటలలిత మల్లేశ్వరరావు అన్నారు.భట్టిప్రోలు మండలంలోని ఐలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం విడుదల చేసిన ట్యాబ్ లను విద్యార్థులకు అందించారు.ఈ సందర్భంగా జరిగిన సభకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాచర్ల మోహనరావు అధ్యక్షత వహించారు.ఎంపీపీ మాట్లాడుతూ విద్యా ప్రమాణాల పెంపునకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంతగానో కృషి చేస్తున్నారని పేర్కొ న్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తదుపరి నాడు-నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేయడం జరిగింది అన్నారు. అదే విధంగా విద్యార్థులకు కావలసినటువంటి, బట్టలు, వాటితో పాటు ట్యాబులు కూడా అందించి సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించేందుకు కృషి చేస్తున్నట్టు వివరించారు.ఈ సందర్భంగా 82 మంది విద్యార్థులకు గాను 80 మంది ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబులుఅందించారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాచర్ల కోటేశ్వరరావు,కో-ఆప్షన్ సభ్యులు షేక్ సలీం,ఎంఈఓ లు పులి లాజరు,దేవరాజ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ వినియోగదారుల దినోత్సవ సందర్భంగా వ్యాసరచన, క్విజ్ పోటీలు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బాపట్ల జిల్లా స్థాయిలో పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన ,వక్తృత్వము మరియు క్విజ్ పోటీలు నిర్వహించుట జరిగినది. బాపట్ల పట్టణంలోని ఏవివి ఉన్నత పాఠశాల నందు ఈ పోటీలు నిర్వహించుట జరిగినది .ఈ పోటీలకు జిల్లాలోని వివిధ మండలాల నుండి 70 మంది విద్యార్థులు హాజరైనారు. వక్తృత్వం తెలుగు మీడియం విభాగంలో బి వేదశ్రీ , జిల్లా పరిషత్ హై స్కూల్ కొండ మంజులూరు విద్యార్థిని ప్రథమ స్థానాన్ని ద కైవసం చేసుకుంది. ఇంగ్లీష్ మీడియం విభాగంలో జి మురళీకృష్ణ జడ్పీహెచ్ఎస్ బూదవాడ విద్యార్థి ప్రథమ స్థానంలో నిలిచినాడు వ్యాసరచనలో తెలుగు మీడియం విభాగంలో బి. భవ్యశ్రీ జడ్పీహెచ్ఎస్ కొండమంజులూరు విద్యార్థిని,. ఇంగ్లీష్ మీడియం విభాగంలో ఎం శ్రీవల్లి జడ్పీహెచ్ఎస్. బూదవాడ విద్యార్థిని ప్రథమ స్థానంలో నిలిచింది.క్విజ్ లో వి. శరణ్య వలపర్ల విద్యార్థిని ప్రథమ స్థానాలను కైవసం చేసుకున్నది. విజేతలను జిల్లా విద్యాశాఖ అధికారి పి వి జె విజయ రామారావు అభినందించారు.ఈ కార్యక్రమం బాపట్ల జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ మహమ్మద్ సాదిక్ కౌశల్ కోఆర్డినేటర్ పి భాను చంద్రమూర్తి ల ఆధ్వర్యంలో నిర్వహించుట జరిగినది. ఈ పోటీలకు డిసిఐసి కన్వీనర్ డి. ఇమ్మానియేలు వ్యవహరించారు. పోటీలలో విజేతలగా నిలిచిన వారికి జిల్లా కలెక్టర్ చేతుల మీదగా బహుమతులు అందజేస్తారని తెలిపారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని రెగ్యులర్ చేయాలి: కె ఎస్ లక్ష్మణ్ రావు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని హెచ్ఆర్ పాలసీ సమాన పనికి సమానమేత్రం అమలు చేయాలని ఏపీ పీడీఎఫ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణ్ రావు డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ,ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు బాపట్ల జిల్లా కేంద్ర ధర్నా చౌక్ వద్ద గురువారం రెండు రెండవ రోజు సమ్మె కొనసాగింది. ఈ శిబిరంలో పాల్గొన్న లక్ష్మణరావు మాట్లాడుతూ సమగ్ర శిక్షలో పనిచేస్తున్న అన్ని విభాగాల ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం 10 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్ సామాజిక భద్రత పథకాలు పదవీ విరమణ వయసు 62 సంవత్సరాలు పెంచాలన్నారు అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని మహిళా ఉద్యోగులకు చైల్డ్ కేర్ లీవులు మంజూరు చేయాలని ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు చెల్లించాలని పెండింగ్లో ఉన్న సమస్యలన్నిటినీ పరిష్కరించాలని కోరారు. గత 12 సంవత్సరాలుగా చాలీచాలని జీతాలతో ఐదు సంవత్సరాలు పెరగని వేతనంతో కుటుంబాల్లో ఆర్థికపరమైన ఇబ్బందులు అప్పులు బాధలతో శతమవుతున్నారని తెలిపారు.ఇటీవల మృతి చెందిన ఎమ్మెల్సీ షేక్ చార్జీ మృతి పట్ల శిబిరంలో రెండు నిమిషాలు సంతాపం ప్రకటించారు. శిబిరంలో పాల్గొన్న వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ న్యాయమైన అపరిస్కృతంగా ఉన్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం సానుకూల దృక్పథంతో పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ పక్షాన 10000 ఆర్థిక సాయం ఏపీటీఎఫ్ 5000 ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు కే రామారావు ఏపీటీఎఫ్ నాయకులు షేక్ చాంద్ బాషా, జిలాని, కత్తి శ్రీనివాసరావు, బాలాజీ, ఏ శ్రీనివాసరావు, యు పి ఎఫ్ జిల్లా అధ్యక్షులు జై వినయ్ కుమార్, సమగ్ర శిక్ష బాపట్ల జిల్లా నాయకులు టీ మాణిక్యరావు, పి జాన్ వెస్లీ, జీ రమేష్, వి సాయికుమార్, ఎస్ టి యు యూనియన్ కి చెందిన పివి నాగరాజు, బుజ్జి బాబ, ఏవి నారాయణ, శ్యాంసుందర్, అప్పారావు, వీరాంజనే యులు, బడుగు శ్రీనివాసరావు, సుభాని తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా సీఎం జగన్ జన్మదిన వేడుకలు



మార్టూరు, మేజర్‌న్యూస్: వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నేతలు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో రక్తదానం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి,అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూక్య సునీత బాయ్, రాజా నాయక్, గడ్డం మస్తాన్వలి, మండల విద్యాశాఖ అధికారి వస్రా నాయక్, సర్కిల్ ఇన్స్పెక్టర్ అక్కేశ్వరరావు, సెక్రటరీ తన్నీరు శ్రీనివాసరావు, షేక్ మహమ్మద్ రషీద్, రవిచంద్ర సన్నీ, పఠాన్ కాలేశావలి, కారుచోలా సులేమాన్, కాకోలు వెంకటేశ్వర్లు,బాబు నాయక్, అట్లూరి సుకుందరావు, కాకోలు రామారావు, బుడే తదితరు నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## వేములలో పంట కోత ప్రయోగం



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వేముల గ్రామంలో వరి పంట, పంట కోత ప్రయోగంను అధికారులు గురువారం నిర్వహించారు. ప్రధాన మంత్రి పసల్ భీమా యోజన పథకం కింద వేముల గ్రామం ఎంపిక చేయబడింది. 5 ఐ5మీటర్లులో 12.210కేజీలు దిగుబడి వచ్చినట్లు అధికారులు తెలిపారు. దీని ప్రకారం ఎకరాకు 26బస్తాలు దిగుబడి వస్తుందని జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.శ్రీనివాసరావు తెలిపారు. ఈ పంట కోత ప్రయోగం మండల వ్యవసాయ అధికారి యం.డి.ఫరుక్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్.బి.కె సిబ్బంది వి.నిర్మల, యం.తిప్పేస్వామి, యం.పి.ఈ.ఓ రజాక్, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

# శాంతి, సంతోషానికి చిహ్నం క్రిస్మస్

## కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ మరియు సీఎం జన్మదిన వేడుకలు





అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి, మేజర్ న్యూస్: శాంతి, సంతోషానికి చిహ్నమే క్రిస్మస్ పండుగ అని శాప్ నెట్ చైర్మన్ కృష్ణ చైతన్య అన్నారు. సింగరకొండ రహదారిలోని వైయస్సార్సీపి కార్యాలయం వద్ద సెమీ క్రిస్మస్ మరియు ముఖ్యమంత్రి జగన్ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ చైతన్య, గరటయ్య లు నియోజకవర్గ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రైస్తవులు డిసెంబర్ 25వ తేదీన క్రిస్మస్ పండుగను ఎంతో పవిత్రంగా జరుపుకుంటారని అన్నారు. ఏసు దీవెనలు ముఖ్యమంత్రి జగన్ కు ఎల్లప్పుడూ ఉండాలని అదేవిధంగా నియోజకవర్గ ప్రజలకు సుఖ సంతోషాలతో ఉండేలా యేసు దీవెనలు ఉండాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి ఏసుక్రీస్తు మంచి ఆరోగ్యాన్ని, మంచి ఆలోచనలను, ప్రజల యొక్క ఆలోచనలకు అనుగుణంగా నిర్ణయం తీసుకుని సమర్థవంతమైన పరిపాలన అందించేలా ఆశీస్సులు అందజేయాలని ప్రార్థిస్తున్నట్లు గరటయ్య అన్నారు. అనంతరం క్రిస్మస్ కేకు కట్ చేశారు. సంఘ కాపరులకు నూతన బట్టలు పంపిణీ చేశారు.



### 175 సీట్లు గెలవాలంటే ముఖ్యమంత్రి ఆలోచన మారాలి...

రాష్ట్రంలో 175 స్థానాలలో వైసీపీ గెలవాలంటే ముఖ్యమంత్రి ఆలోచనలో మార్పు రావాలని, తిరిగి అద్దంకి నియోజకవర్గం పై పునరాలోచన చేయాలని కృష్ణ చైతన్య కోరారు. అద్దంకి నియోజకవర్గం లో గత నాలుగున్నర సంవత్సరాల కాలంలో 90 శాతం పైగా గ్రామాలలో పర్యటించానని నిత్యం ప్రజల్లో ఉంటూ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని తెలిపారు. పార్టీ కార్యకర్తల కోరికకు అనుగుణంగా మంచి నిర్ణయం రావాలని, అందరి ప్రార్థనలతో అద్దంకి వైసీపీ తరపున పోటీ చేసి గెలిచేలా తనను దీవించాలని కోరారు. రానున్న రోజుల్లో కూడా ఈ వేడుకలను ఇదే విధంగా జరుపుకోవాలని, తాను ఎల్లప్పుడూ అందరికీ అండగా ఉంటానని తెలిపారు. గతంలో ఒక పార్టీలో పని చేస్తున్న తన తండ్రి కి కాకుండా బి ఫామ్ మరొకరికి కేటాయించినప్పటికీ ఇండిపెండెంట్ గా పోటీ చేసిన తర్వాత ఆ పార్టీ అధిష్టానం నా తండ్రికి మద్దతు తెలిపి గెలిపించిన సంఘటనను ఈ సందర్భంగా గుర్తు చేశారు. కొన్ని శక్తులు తనకు అవకాశం రాకుండా అడ్డుకుంటున్నాయని వారికి కూడా యేసు మంచి బుద్ధిని ప్రసాదించాలనీ అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మంచి నిర్ణయం తీసుకుంటారనే నమ్మకం తనకుందనీ కృష్ణ చైతన్య తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జ్యోతి హనుమంతరావు, బల్లికురవ, పంగులూరు, కొరిసపాడు మండలాల పార్టీ కన్వీనర్లు చింతల పేరయ్య, శ్రీనివాసరెడ్డి, తో పాటు నియోజకవర్గంలోని వివిధ హెూదాలలోని పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ అనుబంధ విభాగాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం జగన్‌కు జీవితాంతం రుణపడి ఉంటా

- జగన్ జన్మదినం సందర్భంగా అన్నదానం నిర్వహించిన గంటా రమణయ్య

- వైయస్సార్ అభిమానిగా అన్నదానం ఏర్పాటు చేయడం పట్ల గంటా రమణయ్యను అభినందించిన వైకాపా నేతలు

- గంటా రమణయ్యను సన్మానించిన వైకాపా నేతలు



పామూరు, మేజర్‌న్యూస్: తనకు వైఎస్ఆర్ కుటుంబం అంటే ఎంతో అభిమానం అని సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డికి జీవితాంతం వీరాభిమానిగా జీవితాంతం రుణపడి ఉంటానని వైకాపా మండల నాయకులు గంటా రమణయ్య అన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం పట్టణంలోని అనిల్ గార్డెన్స్ ఆవరణంలో నిర్వహించారు. జన్మదిన వేడుకల సందర్భంగా గంటా రమణయ్య భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గంటా రమణయ్య మాట్లాడుతూ సీఎం





వైయస్ జగన్మోమోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా అన్నదానం నిర్వహించడం తనకు ఎంతగానో సంతోషంగా ఉందన్నారు. భారీ అన్నదానం ఏర్పాటు చేయడం పట్ల గంటా రమణయ్య, కుటుంబ సభ్యులను ఘనంగా శాలువాలతో సత్కరించారు. సీఎం జగన్ జన్మదిన వేడుకల కార్యక్రమం విజయవంతం చేయడానికి కృషి చేసిన ఎంపీపీ గంగసాని లక్ష్మి, వైకాపా మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి లను వైకాపా మండల నాయకులు గంటా రమణయ్య, సతీమణి గంటా రమణమ్మ, కుమారుడు గంటా మధు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలు గ్రామాలు చెందిన వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# సీఎం పుట్టిన రోజు సందర్భంగా చీమకుర్తిలో విద్యుత్ ప్రభ..



చీమకుర్తి, మేజర్‌న్యూస్ః ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహ్‌రెడ్డి పుట్టిన రోజు పురస్కరించుకొని వై.యస్.భారతి ఫౌండేషన్ అధ్యక్షులు పాటిబండ్ల రాజసులోచన ఆధ్వర్యంలో విద్యుత్తు ప్రభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదిలుగా అద్దంకి వైఎస్సార్‌పార్టీ నియోజకవర్గ పరిశీలకులు, ఎయంసి మాజీ చైర్మన్ మారం వెంకారెడ్డి, ఆంధ్రప్రదేశ్ మాదిగ కార్పోరేషన్ చైర్మన్ కె.కనకరావు మాదిగ హాజరై సి.ఎం.పుట్టిన రోజు కేక్‌ను కట్ చేశారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలంతా ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే సురక్షితంగా ఉన్నారని, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేసిన వ్యక్తి ముఖ్యమంత్రి వై.యస్. జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనన్నారు. సంక్షేమ పథకాలు మళ్లీ అమలుకావాలంటే ఖచ్చితంగా ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ 5వ వార్డు కౌన్సిలరు పాటిబండ్ల గంగయ్య, బాపట్ల జిల్లా గిరిజన భవనం అభివృద్ధి కమిటీ చైర్మన్ పేరం శ్రీనివాసరావు, వైఎస్సార్‌పార్టీ నాయకులు పోకూరి రామక్రిష్ణారెడ్డి, చింతలపాలెం యలమంద బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

## భారీ కేక్‌లు కట్ చేసి జగన్‌కు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు







పొదిలి, మేజర్‌న్యూస్: ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు గురువారం మండలంలో ఘనంగా నిర్వహించారు.స్థానిక విశ్వనాథపురం సెంటర్‌లో వైకాపా నగర పంచాయతీ కన్వీనర్ షేక్ నూర్జహాన్ బేగం,మండలంలోని కంబాలపాడు గ్రామంలో సిమెంట్ దుఖానాల అధ్యక్షులు బోణం పిచ్చిరెడ్డిల ఆధ్వర్యంలో సిఎం జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్భంగా ఆయా కార్యక్రమాల్లో ముఖ్య అతిధిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి,నాయకులు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలాలలు వేసి ఘనంగా నివాళర్పించారు. అనంతరం సిఎం జగన్ భారీ జన్మదిన కేక్‌లను కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు.బోణం పిచ్చిరెడ్డి అభిమానులకు అల్పాహార విందును ఏర్పాటు చేశారు.నూర్జహాన్‌బేగం స్థానికప్రభుత్వ వైద్యశాలలో రోగులకు బ్రెడ్లు,పండ్లు పంపిణీ చేశారు.ఆయా కార్యక్రమాల్లో వైకాపా రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాసరెడ్డి,మంల కన్వినర్ దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి,జిల్లా కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు గుజ్జుల సంజీవరెడ్డి,ఉద్యోగుల సంఘం నాయకులు గూడూరి వినోద్,నగర పంచాయతీ బిసీ సెల్ అధ్యక్షులు పులిగొర్ల శ్రీనివాస్‌యాదవ్,రాష్ట్ర రెడ్డి జేఏసి డాక్టర్స్ విభాగం సహాయ కార్యదర్శి యర్రం వెంకటేశ్వరరెడ్డి,మైనార్టీ నాయకులు ముల్లా జాకీర్,ముల్లా హసన్‌వలి,రోటి యస్థాన్,రాములేటి మస్తాన్‌వలి,మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ మస్తాన్‌వలి,గంజి శ్రీను,దోర్నాల చిన్న నారాయణరెడ్డి,బోణం మోహన్‌రెడ్డి,బోణం బ్రహ్మారెడ్డి,పులుసు బ్రహ్మారెడ్డి,పులుసు శ్రీనివాసరెడ్డి,బోణం శ్రీనివాసరెడ్డి. పులిగొర్ల పెద వెంకటేశ్వర్లు,మైలు వెంకయ్య,మందలపు శ్రీనివాసరెడ్డి, ఛోటా ఖాశిం,కోగర వెంకట్రావ్ తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయంలో సీఎం జగన్ జన్మదిన వేడుకలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి, సంక్షేమ పథకాల సృష్టికర్త వైయస్ జగన్మోహనరెడ్డి పుట్టినరోజు వేడుకలను గురువారం మండలంలోని కోవిలంపాడు సచివాలయంలో సర్పంచ్ షేక్ ఖాదరబీబుజ్జి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి ఒకరికొకరు తినిపించుకుని పలువురికి పంచిపెట్టారు. రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమ అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తూ చరిత్రలో నిలిచేలా సంక్షేమ పథకాలను సృష్టించి అమలుచేసి ప్రజల హృదయాల్లో నిలిచిన జననేత ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి రాష్ట్రప్రజల ఆశీస్సులతో రాష్ట్రానికి ప్రజలకు మరిన్ని సేవలందించాలని కోరుకుంటూ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఖాదరబీబుజ్జి, నాయకులు అంకయ్య, భూమిరెడ్డి సూర్యనారాయణ, వై.నాగేశ్వరరావు, రాజారత్నం, సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, స్థానికులు పాల్గొన్నారు.

# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



చీమకుర్తి, మేజర్‌న్యూస్ః ముఖ్యమంత్రి వై.యస్. జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని గ్రామ,వార్డు సచివాలయం అసోసియేషన్ ప్రకాశం జిల్లా అద్యక్షులు కసిరెడ్డి వెంగళరెడ్డి ఆధ్వర్యంలో గురువారం చీమకుర్తి పట్టణంలోని గాంధీనగర్ సచివాలయంలో సిఎం జన్మదిన కేక్‌ను కట్ చేశారు. అనంతర ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబరు ఎం.కోటేశ్వరమ్మ మరియు అసోసియేషన్ మండల నాయకులు తిరుపతమ్మ, సి.హెచ్.ప్రవీణ్ కుమార్, అన్వర్ భాషా సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సియం జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు





కంభం, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా కంభం మండలం కందులాపురం సెంటర్లో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అలాగే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ల ఆధ్వర్యంలో రోగులకు బ్రెడ్లు మరియు పండ్లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సి.హెచ్. తులశమ్మ, జడ్పీటీసీ కె. జ్యోతి,కంభం సర్పంచ్ పల్నాటి బోడయ్య, ఉప సర్పంచ్ సయ్యద్ ఖాసిం,హజరత్ గూడెం సర్పంచ్ షేక్ మహబూబ్ పీరా,వైసీపీ నాయకులు నెమలిదిన్నె చెన్నారెడ్డి, కొత్తపల్లి శ్రీను, సయ్యద్ జాకీర్ హుస్సేన్, డిష్ మున్న, ఎంపీటీసీలు ఆనంద్ ప్రదీప్, ఇమ్మడి నాగరాజు, రఫీ, మండల అధ్యక్షుడు గొంగటి చెన్నారెడ్డి, కాలే.వెంకటేశ్వర్లు, సాంబశివారెడ్డి, సయ్యద్.హుస్సేన్ బాషా, షేక్.జాకీర్ హుస్సేన్, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్.సలీమ్,

### గిద్దలూరులో...

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ప్రకాశం జిల్లా గిద్దలూరు మండలం గిద్దలూరు పట్టణంలోని రాచర్ల రోడ్డులోని వైఎస్సార్ విగ్రహం దగ్గర జగనన్న జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ శుభ సందర్భముగా 52 కేజీల భారీ కేకుపై జగనన్న సంక్షేమ పథకాలు గురించి తెలియజేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు చేరెడ్డి వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ కార్యక్రమాలు, నవరత్నాలను గురించి వివరించారు.

ఈ కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ నాయకులు చేరెడ్డి వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ముఖ్యమైన వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఎర్రం వెంకటరామిరెడ్డి, జయరామిరెడ్డి, మానవ వెంకట్‌రెడ్డి, మానం రమణారెడ్డి, బాలిరెడ్డి మొదలగు వారు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

### మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో

ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను గిద్దలూరు ఎంపీపీ కడప లక్ష్మి, వైకాపా నాయకుడు మాజీ ఎంపీపీ కడప వంశీధర్‌రెడ్డి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకుడు కడప వంశీధర్ రెడ్డి, వైస్ ఎంపీపీ బండారు నోవెల్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు బొర్ర కృష్ణారెడ్డి ఎంపీపీలు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు అందరూ పాల్గొన్నారు.



## శ్రీ ప్రసన్న చెన్నకేశవస్వామి, విశ్వేశ్వర స్వామి దేవస్థానం క్యాలెండర్ ఆవిష్కరణ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : శ్రీ ప్రసన్న చెన్నకేశవ స్వామి, శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానముల వార్షిక క్యాలెండర్‌ను ఒడా ఛైర్మన్ సింగరాజు మీనా కుమారి, ఒంగోలు నగర పాలక సంస్థ మేయర్ గంగాడ సుజాత, ఆలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి పండుగకు భక్తులందరూ కూడా తరలివచ్చి స్వామివారిని దర్శించుకోవాలని కోరారు. అదేవిధంగా భక్తులకి ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థాన పాలకమండలి ఏర్పాట్లు చేయాలని వారు సూచించారు. నగరపాలక సంస్థ తరఫున ఈ ఏర్పాట్లకు తగిన సహకారం అందజేస్తామని వారు అన్నారు. అనంతరం దేవస్థాన పాలకమండలి ఛైర్మన్ ఈదుపల్లి గురునాధరావు, కార్య నిర్వహణ అధికారి డి రజనీకుమారి మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశికి భక్తులకు ఎటువంటి అసౌకర్యము కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని దర్శనం చేసుకునే ప్రతి భక్తునికి దేవస్థాన క్యాలెండర్ ను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు కుర్రా ప్రసాద్ బాబు, పుచ్చకాయల గోవర్ధన రెడ్డి ఈమని మదన్మోహన్ కరేటి కిరణ్ బాబు, నెమ్మాని హరిప్రియ దేవి, దార్ల వెంకట రమణమ్మ, అర్చకులు శంకరమంచి రామకృష్ణశర్మ, పరాంకుశం రమానాథ చార్యులు, కూరపాటి ఆంజనేయ శర్మావధాని, సూపర్ బజార్ డైరెక్టర్ వల్లెపు మురళి, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న నగర్‌లో ముఖద్వారాలకు శంకుస్థాపన



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: స్థానిక జగనన్న నగర్‌లో బుధవారం ముఖద్వారాలకు మండల వైసీపీ కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి శంకుస్థాపన చేశారు. రూ14 లక్షల వ్యయంతో రెండు ముఖద్వారాల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని చెంచిరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటిసి దుంపా రమణమ్మ, వైసీపీ నాయకులు వల్లెపు శ్రీనివాసరావు, దర్శి ప్రేమ్ కుమార్, రాజబాబు, చిరంజీవి, తలారి కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉజ్వల భవితను తీర్చిదిద్దాలి

**కేంద్రీయ విద్యాలయం వార్షికోత్సవ వేడుకలో కలెక్టర్ దినేష్ కుమార్**





ఒంగోలు, మేజర్‌న్యూస్: రాబోయే విద్యాసంవత్సరంలో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేలా ఒంగోలు కేంద్రీయ విద్యాలయ ఉపాధ్యాయులు ఇప్పటి నుంచే అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ సూచించారు. గురువారం కేంద్రీయ విద్యాలయంలో నిర్వహించిన వార్షికోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గతంలో ఈ కేంద్రీయ విద్యాలయంలో పదవతరగతి, ఇంటర్మీడియట్ చదివి ఉత్తమ ప్రతిభ కనపచిన విద్యార్థులకు అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్రీయ విద్యాలయంలో సుమారు రూ.1.5కోట్లతో అవసరమైన అన్ని మౌలిక వసతులను కల్పించినట్లు చెప్పారు. ఒంగోలు ఎం.పి మాగుంట శ్రీనివాసులు రెడ్డి సహకారంతో ఎం.పి. ల్యాడ్స్ ద్వారా కంప్యూటర్ సిస్టమ్స్ కూడా ఏర్పాటు చేశామన్నారు. 18 మంది రెగ్యులర్ టీచర్లను కూడా నియమించామన్నారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, విద్యాలయ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కంభంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ



కంభం, మేజర్‌న్యూస్: గిద్దలూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే ముతుముల అశోక్‌రెడ్డి ఆదేశానుసారం కంభం గ్రామ పంచాయతీ పరిధిలోని 55 పోలింగ్ కేంద్రంలో సంఘ వీధిలో బాబు షూరిటీ భవిష్యత్తు గారెంటీ కార్యక్రమాన్ని షేక్ జిలాని మైనార్టీ తెలుగుదేశం పార్టీ నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ ప్రోగ్రాం గురించి ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 10వ యూనిట్ ఇన్చార్జ్ సయ్యద్ నూరుల్లా ఖాద్రి 61 పోలింగ్ కేంద్రం కన్వీనర్ జెడి బాబు ఒంగోలు పార్లమెంట్ ముస్లిం మైనార్టీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి అతార్ షేక్ హుస్సేన్ (దాదా) జనసేన పార్టీ కంభం మండల అధ్యక్షులు తాటిశెట్టి ప్రసాద్ తెలుగుదేశం పార్టీ నాయకులు ఖాదర్ (చమన్) సంకుల మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ బీసీ సెల్ జిల్లా సెక్రటరీగా మాధవ



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని రామాయపట్నం గ్రామానికి చెందిన జమ్ము మాధవ నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా సెక్రటరీగా నియమితులయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించారని వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయానికి శాయశక్తులా కృషి చేస్తానని ఆయన తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డికి, కందుకూరి శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.





## లోక రక్షకుడు ఏసుక్రీస్తు: జడ్పీ ఛైర్‌పర్సన్

**దర్శిలో ఘనంగా సెమిక్రిష్మస్ వేడుకలు**

**పాస్టర్‌ల దంపతులకు దుస్తులు పంపిణీ చేసిన వెంకాయమ్మ, శివప్రసాద్‌రెడ్డి**





దర్శి, మేజర్‌న్యూస్: ప్రపంచ మనవాళిని కాపాడే లోక రక్షకుడు యేసుక్రీస్తు అని జిల్లాపరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అన్నారు. దర్శిలోని బూచేపల్లి నివాసం లో గురువారం సెమి క్రిస్మస్ వేడుకలను ఛైర్‌పర్సన్ వెంకాయమ్మ ఆమె తనయుడు మాజీ ఎమెల్యే శివప్రసాద్‌రెడ్డి, కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకాయమ్మ మాట్లాడుతూ శత్రువుల పట్ల క్షమా గుణం కల్గి ఉండాలన్నారు. తోటివారిపట్ల కరుణ, సహనం, దయ, ప్రేమ కలిగి వుండాలని కోరారు. మాజీ ఎమెల్యే బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ మన కోసమే కాకుండా తోటి వారు కూడా బాగుండాలని ప్రార్థనలు చేయాలని కోరారు. తోటి వారికి సహాయపడాలని క్రీస్తు ప్రభోదించాడని దీనిని అందరూ పాటించాలని కోరారు. గత 25సంవత్సరాలు నుండి తమ కుటుంబం ఆధ్వర్యంలో క్రిష్మస్ వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జగనన్న క్రిషయాన్ ల ఆర్థిక అభివృద్ధి కోసం పలు పథకాలను ప్రవేశపెట్టారని వాటిని వినియోగించుకొని వృద్ధి లోకి రావాలని కోరారు. ఎన్నికల మేనిఫెస్టులో పాస్టర్లకు చెప్పిన విధంగా అమలు చేసిన ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి అన్నారు. నియోజకవర్గం పరిధిలోని 550మంది పాస్టర్ దంపతులకు బట్టలు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముందుగా కేక్ కట్ చేశారు. జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ వెంకాయమ్మ సభలో తన కిష్టమైన క్రీస్తు పాటను పాడారు. నియోజకవర్గంలోని పాస్టర్లు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డొక్కా వంశీ భౌతికకాయానికి నివాళి



మద్దిపాడు, మేజర్‌న్యూస్: వెల్లంపల్లి హైవే దగ్గర రోడ్డు యాక్సిడెంట్‌లో మరణించిన మద్దిపాడు మండలం కొలచనకోట గ్రామ క్రిస్టియన్ పాలెంకు చెందిన డొక్కా కృపారావు కుమారుడు డొక్కా వంశీ (20) భౌతికాయనికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. గ్రామంలో ఇటీవలే రోడ్డు యాక్సిడెం ట్‌లో గాయపడిన కావూరి శ్యామ్ బాబుని పరామర్శి ంచిన సంతనూతలపాడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇంచార్జి బి.ఎన్.విజయ్ కుమార్, మండల టీడీపీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు, దేవబత్తిన ప్రసాద్, మండల జనసేన అధ్యక్షులు నున్న సుబ్రహ్మణ్యం, జనసేన నాయకులు నాగరాజు, దాసరి అక్కయ్య, నన్నె పోగు సురేష్, రవి, అంగళకుర్తి నరసింహారావు, రాయ పాటి రామాంజనేయులు, పాల్, పరిశుద్ధం, సత్య, షేక్ అబ్దుల్లా, కృష్ణ, నాయకులు, కార్యకర్తలు పరామర్శించా రు.

## ముగిసిన సప్తాహం పూర్ణాహుతి



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని మైనంపాడు గ్రామానికి చెందిన తూర్పుబజారు శ్రీ రామాంజనేయ భక్తభజన బృందంచే రామేశ్వరంలోని పరమ శివుని సన్నిధిలో బ్రహ్మచారి వేణు మాధవ స్వామి భక్త బృంద కమిటీ నిర్వహకులు మాదాల ఆంజనేయులు కాకర్ల గోవిందయ్య సహాయ సహకారాలతో ఈ నెల14న ప్రారంభమైన సప్తహం భజన కార్యక్రమం గురువారం సప్తహం పూర్ణాహుతితో ముగిసింది. హరే రామ రామ రామ, హరే కృష్ణ కృష్ణ కృష్ణ నామంతో ప్రాంతమంతా మార్మోగింది. ఈ సందర్భంగా బ్రహ్మచారి వేణుమాధవ్ స్వామి మాట్లాడుతూ శివ పార్వతి సీతారాముల స్వామి వార్ల ఆశీస్సుల దీవెనలతో ప్రజలు భక్తులకు సంపూర్ణమైన ఆయురారోగ్యాన్ని అష్ట ఐశ్వర్యలుకలిగి ఉండాలని దీవెనలు అందించారు. అనంతరం హరే రామ నామముతో మహిళ భక్తులు నృత్య ప్రదర్శనలు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు పాల్గొన్నారు.

## ప్రజలు మెచ్చిన నాయకుడు జగన్ - ఎమ్మెల్యే మద్దిశెట్టి



దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజలు ఆర్థిక స్థితి గతులను మార్చి ప్రజలు మెచ్చిన నాయకుడుగా జగనన్న నిలిచి పోయాడరని ఎమెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ అన్నారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో నియోజకవర్గం నాయకులు సమక్షంలో జగనన్న పుట్టినరోజును ఘనంగా నిర్వహించారు. కార్యకర్తలు, అభిమానులు మధ్య కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమెల్యే మద్దిశెట్టి వేణు గోపాల్ మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యంను ప్రజలకు అందించడాని అన్నారు. సచివాలయం వ్యవస్థను తీసుకు వచ్చి ఎటువంటి పనులు అయిన గ్రామాలలో అయ్యో విధంగా చేశారని అన్నారు. దీనితో ప్రజలకు వ్యయ ప్రయాసలు తప్పయని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా బలం కలిగిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి: ఈ ఊరి గణేష్



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ప్రజా బలం కలిగిన వ్యక్తి మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని రేపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఈఊరు గణేష్ అన్నారు. గురువారం చెరుకుపల్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఈఊరి గణేష్, రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణారావు, దేవినేని మల్లికార్జున రావు మండల నాయకుల ఆధ్వర్యంలో భారీ కేక్ ను కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి గుళ్ల పల్లి లో ఈఊరి గణేష్ వైద్యశాలలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని మించి ఐదువేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఊరి గణేష్ మాట్లాడుతూ ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తి మన సీఎం, బడుగు బలహీన వర్గాల కోసం అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఆయన నిరంతరం శ్రమిస్తున్నారు. ప్రజల పక్షాన ఉండి మన సీఎం జగన్మోహన్ రెడ్డిను ప్రజలు వదులుకోకూడదు వచ్చే ఎలక్షన్లలో మీరంతా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కు ఓటు వేసి మళ్లీ జగన్మోహన్ రెడ్డిని సీఎంను చేద్దాం అని ఆయన కోరారు. అనంతరం జడ్పీహెచ్ హై స్కూల్లో సీఎం పుట్టినరోజు సందర్భంగా మొక్కలను నాటారు. ఈ కార్యక్రమం లో మండల ఎంపీపీ రత్న ప్రసాద్, జడ్పీటిసి మర్రివాడ వెంకట పావని ప్రసాద్, మండల కన్వీనర్ ఏడుకొండల రెడ్డి, మాజీ ఎంపీపీ చెన్ను కోటేశ్వర రావు, ఆరంబాక సర్పంచ్ కామినేని కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి జగనన్న జన్మదిన వేడుకలు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు వైసీపీ ఆధ్వర్యంలో గురువారం సంతనూటలపాడులో ఘనంగా నిర్వహించారు. స్థానిక జడ్పీ హైస్కూల్లో ఈ వేడుకలను నిర్వహించారు. జగన్ జన్మదినాన్ని పురస్కరించుకొని వైసీపి మండల అధ్యక్షులు దుంపా చెంచిరెడ్డి ఆధ్వర్యంలో హైస్కూల్ ఆవరణలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. రక్తదాన శిబిరాన్ని స్థానిక ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు ప్రారంభించారు. పలువురు వైసీపీ కార్యకర్తలు రక్తదానం చేశారు. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు. చీమకుర్తి డాక్టర్ జవహర్ బ్లడ్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. అనంతరం స్థానిక హైస్కూల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ఎనిమిదో తరగతి విద్యార్థులకు ప్రవేశపెట్టిన ట్యాబ్‌లను ఎమ్మెల్యే టిజెఆర్ సుధాకర్ బాబు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు దుంపా చెంచిరెడ్డి, జడ్పిటిసి దుంపా రమణమ్మ, ఎంపీపీ బి.విజయ, గ్రామ సర్పంచ్ దర్శి నాగమణి, వైస్ ఎంపీపీ టి.రాగమ్మ సంతనూతలపాడు 2 ఎంపిటీసీ బి.సుబ్బారావు, సొసైటీ చైర్ పర్సన్ దుంపా యలమందరెడ్డి, ఏఎంసీ చైర్మన్ మారెళ్ళ బంగారుబాబు, ఎండ్లూరు మద్దులూరు గ్రామాల సర్పంచులు సోమా పుల్లయ్య, బుర్రి శైలజ, పీడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ పెనుబోతు రంగారావు, ఏపిఎం బి.సుధాకర్ రావు, ఎంఈఓ 2 వెంకారెడ్డి హై స్కూల్ హెచ్ఎం పి.రామారావు, వైసిపి నాయకులు తానిపర్తి శేషిరెడ్డి, తన్నీరు మోహనరావు, కత్తినేని శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పామూరులో జగన్ జన్మదిన సంబరాలు



పామూరు, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం పట్టణంలో అనిల్ గార్డెన్స్‌లో నిర్వహించారు. జన్మదిన వేడుకల కార్యక్రమంలో ముందుగా వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి సీఎం జగన్ కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. జన్మదిన వేడుకల కార్యక్రమంలో ఎంపీపీ గంగసాని లక్ష్మి జడ్పిటిసి సభ్యులు చప్పిడి సుబ్బయ్య, వైకాపా మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి, ఉప సర్పంచి యాదాల వెంకట సాయి కిరణ్, వైకాపా మండల నాయకులు గంటా రమణయ్య పాల్గొని జన్మదిన వేడుకల కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల నాయకులు పువ్వాడి రాంబాబు, గంటా మధు, సెంట్రింగ్ చాంద్ బాషా, ఖాదర్ బాషా, మలినేని శ్రీనివాసులు, బద్దిపూడి మార్కు, గంగిరెడ్డి వెంకటరెడ్డి, ఎలికా అచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

## దేశం యావత్తు ఏపీలో అమలౌతున్న సంక్షేమ పథకాల వైపు చూసేలా జగన్మోహనరెడ్డి పాలన



నగరం, మేజర్‌న్యూస్: ప్రతి పేదవాడు ఆర్థికంగా బలపడేందుకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి దక్కుతుందని ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య అన్నారు. గురువారం మండల కేంద్రమైన నగరం మెయిన్ సెంటర్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శ్రీకృష్ణయ్య మాట్లాడుతూ భారత దేశం యావత్తు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలౌతున్న సంక్షేమ పథకాల వైపు చూసేలా జగన్మోహనరెడ్డి రూపొందించటం హర్షణీయమన్నారు. అనంతరం కేక్‌కట్‌చేసి అందరికీ పంచిపెట్టారు. తొలుత డాక్టర్ బిఆర్ అంబేడ్కర్, దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పూలమాలలువేసి ఘననివాళులర్పించారు. కార్యక్రమంలో జడ్‌పీటీసీ సభ్యురాలు మాన్యం నాగమణి, మాజీ ఎంపీపీ చందోలు దేవదాసు, మాజీ జడ్‌పీటీసీ సభ్యుడు ప్రసాదం వాసుదేవ, గ్రామ సర్పంచ్ ఇంకొల్లు రామకృష్ణ, వైకాపా నాయకులు నిజాంపట్నం కోటేశ్వరరావు, జాలాది మునియ్య, ఆయా గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యకు పెద్ద పీట వేసిన జగన్ ప్రభుత్వం



దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి విద్యా విద్యా వ్యవస్థకు పెద్ద పీట వేశారని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అన్నారు. దర్శిలోని జిల్లా పరిషత్ బాలికల హై స్కూల్ లో విద్యార్థులకు ట్యాబులు అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న నాడు నేడు తో ప్రభుత్వ స్కూల్ ల రూపు రేఖలు మార్చడాని అన్నారు. కార్పొరేట్ పాఠశాలకు దీటుగా నేడు ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వినియోగించుకొని ఉన్నత స్థితికి చేరుకోవాలని విద్యార్థులు ను కోరారు. జగనన్న జన్మదినం రోజున ఇటువంటి మంచి కార్యక్రమం చేయటం ఆనందంగా ఉందన్నారు. కష్టపడి చదివి తల్లిదండ్రులు కు, పాఠశాలకు మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అల్ ఇన్ వన్ మెటీరియల్ అందచేత



దర్శి, మేజర్‌న్యూస్: పదవ తరగతి విద్యార్థులకు బూచేపల్లి వెంకాయమ్మ, సుబ్బారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అల్. ఇన్ మెటీరియల్ అందచేశారు. మండలంలోని చందలూరు జిల్లా పరిషత్ హై స్కూల్‌లో పదవ తరగతి చదువు చున్న విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ ఎన్.రమణ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు జి.గురు ప్రసాద్, పిడి సోము అంజిరెడ్డి,విద్యార్థులు పాల్గొన్నారు.

## ముక్తేశ్వరంలో మొక్కలు నాటిన రోటరీ క్లబ్ సభ్యులు




బల్లికురవ, మేజర్‌న్యూస్: మండల పరిదిలోనే ముక్తేశ్వరం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీజీఎన్ఎఫ్, ఎఫర్ట్ వారి సౌజన్యంతో రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు ఆధ్వర్యంలో 60 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షులు తాళ్లూరి సాంబశివరావు మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణానికి చెట్లు ఎంతో దోహదపడతాయని అన్నారు. మనిషికి ఆహారాన్ని అందిస్తూ ఆక్సిజన్‌ని సరఫరా చేస్తూ వాతావరణ కాలుష్యాన్ని అరికడుతుంది అన్నారు. ఓజోన్ పొర రక్షణ, వర్షాలతోపాటు చల్లని వాతావరణాన్నీ మనకందిస్తూ ఉంటాయని అంతే కాక వైద్యపరంగా మనకవసరమైన, మందులు, వనమూలికలను అందిస్తాయని, చెట్ల వలన మనకున్నందున భవిష్యత్ తరాలకోసం, అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్‌గా మన రాష్ట్రాన్ని తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్క మనిషి తన జీవితంలో చెట్లు నాటే కార్యక్రమాన్ని ప్రథమ కర్తవ్యంగా భావించి కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మద్దుమాల కోటేశ్వరరావు, రోటేరియన్ మాదాలసాం బశివరావు, ఉపాధ్యాయులు, బాల బాలికలు పాల్గొన్నారు.

# అద్దంకిలో ఘనంగా ముఖ్యమంత్రి జగన్ జన్మదిన వేడుకలు





అద్దంకి, మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 51 వ జన్మదిన వేడుకలు అద్దంకి పట్టణంలో గురువారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా ఆవరణలో వైఎస్ఆర్సిపి అద్దంకి నియోజకవర్గ ఇన్చార్జ్ హనిమి రెడ్డి ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. అనంతరం పట్టణంలోని బంగ్లా రోడ్డు నందు గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, సింగరకొండ రహదారిలోని ఎన్టీఆర్ కాలనీ వద్ద గల దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చైతన్య బధిరుల ఆశ్రమ పాఠశాల నందు ప్రత్యేక అవసరాలు గల చిన్నారుల మధ్య ముఖ్యమంత్రి పుట్టినరోజు సందర్భంగా కేకును ఏర్పాటు చేసి కట్ చేశారు. చిన్నారులకు నూతన బట్టల పంపిణీ చేశారు. అనంతరం ఆర్ అండ్ బి బంగ్లా వద్ద ఏర్పాటుచేసిన భారీ కేకును కట్ చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలికులు మారం వెంకొరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు కాకాని రాధాకృష్ణమూర్తి, అద్దంకి సంతమాగులూరు మండలాల కన్వీనర్లు గుజ్జుల జగన్మోహన్ రెడ్డి చింతా రామారావు, మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్తేరమ్మ, వైస్ చైర్మన్ పదేశ్, అనంతలక్ష్మి, బీవీ కృష్ణారెడ్డి, కోట శ్రీనివాస్ కుమార్, గోపాల్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, అవిశన ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు ఎంపీపీలు, జడ్పీటీసీలు సర్పంచులు వివిధ హోదాలలోని నాయకులు కార్యకర్తలు అనుబంధ విభాగాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రదర్శించిన జాబితాలను సరిచూసుకోండి

కారంచేడు, మేజర్ న్యూస్: మిచౌంగ్ తుఫాను కారణంగా నష్ట పోయిన రైతుల పంటల జాబితాను ప్రదర్శించామని వాటిని సంబంధిత రైతులు సరిచూసుకోవాలని ఏడీఏ ఎన్ మోహనరావు సూచించారు. మండలంలోని కొడవలివారిపాలెం, స్వర్ణ గ్రామాలలో గురువారం తుఫాను కారణంగా దెబ్బ తిన్న పంట పొలాల దృశ్యాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఏడీఏ మోహనరావు మాట్లాడుతూ ప్రదర్శించిన జాబితాలను సంబంధిత రైతులు ఈ నెల 22వ తేదీలోపు తమ పేర్లు, బ్యాంక్ అకౌంట్ నంబర్లు రైతులు సరిచూసుకోవాలని అన్నారు. అదే విధంగా శనగ పంట దెబ్బ తిన్న రైతులు జెజి-11, కెపికె-2 రకాలు 80శాతం సబ్సిడీపై రైతు భరోసా కేంద్రాలలో అంద జేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో కె సుధీర్‌బాబు, కొడవలివారిపాలెం సర్పంచ్ సాగర్, వ్యవసాయ శాఖ సిబ్బంది, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.



## మండల స్థాయిలో గీతాంజలి విద్యార్థుల ప్రతిభ

పొదిలి,మేజర్‌న్యూస్ : మండల స్థాయిలో జరిగిన చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో గీతాంజలి ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. ఎస్‌కె. ఇమన్,



ఎస్‌కె. హిఫ్సా పర్వీన్, కె. ఈశ్వర్ టీమ్ మొదటి స్థానంలో నిలిచారు. మండల స్థాయిలో మొదటి స్థానంలో నిలిచి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. వీరిని ఎంఈఓ శ్రీనివాసరెడ్డి అభినందించి, మెరిట్ సర్టిఫికెట్లు అందచేశారు. స్కూల్ చైర్మన్ కసిరెడ్డి భాగ్యలక్ష్మి, ప్రిన్సిపల్ ప్రశాంతి విద్యార్థులను అభినందించారు.

## జగన్ పుట్టినరోజు సందర్భంగా రక్తదానం

పొదిలి,మేజర్‌న్యూస్ : ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహనరెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా మార్కాపురంలో ఎమ్మెల్యే కే.పి.నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కొనకనమిట్ల ఎంపిపి మోరబోయిన మురళీకృష్ణ యాదవ్, విద్యా విభాగం ప్రధాన కార్యదర్శి ఏలూరు సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ట్యాబ్ వినియోగం ఉత్తమ ఫలితాలను ఇస్తుంది

### ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమంలో ఎంపీపీ అవిశన జ్యోతి

అద్దంకి, మేజర్‌న్యూస్: ట్యాబ్ వినియోగం విద్యార్థులకు ఉత్తమ ఫలితాలను ఇస్తుందని ఎంపీపీ అవిశన జ్యోతి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ట్యాబ్ పంపిణీ కార్యక్రమం మండలంలోని



ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి శ్రీనివాసులు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న ఈ ట్యాబ్ లను వినియోగించుకుని ఉన్నతిగా చదువుకోవాలని, దేశానికి మంచి సేవలు అందించాలని అన్నారు. ఎంఈఓ గంగాధర్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో విద్య పరంగా సాంకేతిక పరంగా ప్రపంచంతో పోటీ పడాలని, అలా జరగాలంటే అందుకు అవసరమైన శక్తివంతమైన విద్యను ట్యాబ్ ద్వారా అభ్యసించడం ముఖ్యమని అన్నారు. అందుకే పేద పిల్లలు సైతం అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఈ ట్యాబులను అందిస్తున్నట్లు తెలిపారు. ఎం ఈ ఓ 2 సుధాకర్ రావు మాట్లాడుతూ ట్యాబు ద్వారా బోధన, అభ్యసనం సులభంగా ఉంటుందన్నారు. అనంతరం ధర్మవరం, శంఖవరప్పాడు జిల్లా పరిషత్తు పాఠశాల విద్యార్థులకు ట్యాబ్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుబ్బారావు, నారాయణరావు, భాష, శ్రీనివాసులు, మధు, లక్ష్మి కుమారి, పార్థసారథి, తదితరులు ఉన్నారు.

## వెంకటరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు భోజనాలు

పొదిలి,మేజర్‌న్యూస్ : పొదిలి,మర్రిపూడి, కొనకనమిట్ల మండలాల విద్యార్థులకు స్థానిక విశ్వశాంతి పాఠశాలలో చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. పరీక్షలకు హాజరైన విద్యార్థులకు రెడ్డి జేఏసీ డాక్టర్స్ విభాగం



రాష్ట్ర కార్యదర్శి యర్రం వెంకటరెడ్డి ఆధ్వర్యంలో భోజనాలు ఏర్పాటు చేశారు. హబీబుల్లా ఫౌండేషన్ చైర్మన్ కరీముల్లా బేగ్ టాలెంట్ టెస్ట్‌లో పాల్గొని విద్యార్థులు గోల్డ్‌మెడల్ ప్రదానం చేశారు. యర్రం వెంకటరెడ్డిని సన్మానించారు. ఆయన దాతృత్వాన్ని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ ఎంఈఓ యల్లమందారెడ్డి, వైసీపీ పట్టణ కన్వీనర్ నూర్జహాన్, ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, నాసర్ అహ్మద్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించేంత వరకు నిరవధిక సమ్మె

కారంచేడు, మేజర్ న్యూస్: మా సమస్యలను పరిష్కరించేంత వరకు నిరవధిక సమ్మె కొనసాగిస్తూనే ఉంటామని మండల అంగన్‌వాడీ కార్యకర్తలు అన్నారు. మండలంలోని దగ్గుబాడు గ్రామం లోని ప్రధాన రోడ్డుపై బైఠాయించి గురువారం అంగన్‌వాడీ కార్య కర్తలు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలు తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సచివాలయంలో అందజేసి, తమ సమస్యలు పరిష్కరించే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో హరిత, శ్రీలక్ష్మి, మేరీ మరియమ్మ, రాధా, హఫీజ, సరోజిని, క్రీస్తురాజ్యం తదితర అంగన్‌వాడీ కార్యకర్తలతో పాటు సీఐటీయూ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం జగన్ పుట్టినరోజు సందర్భంగా ట్యాబ్‌ల పంపిణీ

చీరాల రూరల్, మేజర్ న్యూస్: శాసన సభ్యుడు కరణం బలరాం కృష్ణమూర్తి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ట్యాబ్‌ల పంపిణీని నిర్వహించారు. స్థానిక పేరాల ఆంధ్రరత్న పురపాలకోన్నత పాఠశాలలోని విద్యార్థులకు ఉచిత ట్యాబ్ పంపిణీ కార్యక్రమాన్ని కరణం బలరాం చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా కరణం బలరాం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సాంకేతిక విజ్ఞానంతో కూడిన విద్యనం దించాలనే ఉద్దేశ్యంతో 8వ తరగతి విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డికి విద్య పట్ల చూపుతున్న ప్రాధాన్యతకు నిదర్శనమని అన్నారు. వినూత్న కార్యక్రమంలో భాగంగా దేశంలో ఎక్కడ లేని విధంగా నాడు-నేడు క్రింద పాఠశాలలకు మహర్దశ కల్పించిన ఘనత జగన్మోహనరెడ్డికే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జంజనం శ్రీనివాసరావు, గవిని శ్రీనివాసరావు, బొనిగల జైసన్‌బాబు, మల్లెల లలితా రాజశేఖర్, మామిడాల రాములు, ఎఈవో, ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.



## పదవ తరగతి విద్యార్థులకు

### మాదిరి ప్రశ్నాపత్రాల పుస్తకాలు పంపిణీ

అద్దంకి, మేజర్ న్యూస్: మండలంలోని తిమ్మాయపాలెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 200 మంది విద్యార్థులకు12 వేల రూపాయల విలువచేసే మాదిరి ప్రశ్నాపత్రాల పుస్తకాలను గురువారం పంపిణీ చేశారు. రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పుట్టంరాజు బుల్లయ్య రామలక్ష్మమ్మల చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు శ్రీరామచంద్రమూర్తి సౌజన్యంతో జరిగిన ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాధర్ అధ్యక్షత వహించారు.. ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షులు



మలాది శ్రీనివాసరావు మాట్లాడుతూ పుట్టంరాజు బుల్లయ్య రామలక్ష్మమ్మలు శ్రీరామచంద్రమూర్తిలాంటి వ్యక్తికి జన్మనిచ్చి ధన్యులైనరని పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో ఉత్తమ ర్యాంకులు సాధించే ముగ్గురికి ప్రోత్సాహక బహుమతులు ఇస్తానని చెప్పారని, కనుక విద్యార్థులు ఈ మోడల్ ప్రశ్నాపత్రాలను వినియోగించుకుని మంచి ర్యాంకులు సాధించాలని, ప్రోత్సాహక బహుమతులను అందుకోవాలని అన్నారు. కార్యదర్శి చప్పిడి వీరయ్య మాట్లాడుతూ తిమ్మాయపాలెం పాఠశాల తో పాటు అద్దంకి మండలంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలకు అవసరమైన సామాగ్రి వారి తల్లిదండ్రుల పేరు మీద రోటరీ తరపున సమకూరుస్తున్నారని వారిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు మంచి లక్ష్యంతో క్రమశిక్షణతో కూడిన చదువును అభ్యసించాలని రోటరీ సభ్యులు నర్రా శ్రీలక్ష్మి అన్నారు. రోటరీ మాజీ అధ్యక్షులు సంధి రెడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ తిమ్మాయపాలెం పాఠశాలకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను పుట్టంరాజు చేశారని అన్నారు. దాత పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి మాట్లాడుతూ తాను పుట్టి పెరిగిన తమ్మాయపాలెం గ్రామ పాఠశాలకు తన వంతు సహాయం ఎల్లప్పుడూ చేస్తానని విద్యార్థులు పరీక్షలలో తగిన మెలకువలు పాటించి ఎక్కువ మార్కులు సాధించాలని పేర్కొన్నారు. అనంతరం దాత పుట్టంరాజు ను పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు రోటరీ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జాగర్లమూడి ప్రతాప్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి

**- డాక్టర్ బి.సీతారామశాస్త్రి**

మార్కాపురం, మేజర్‌న్యూస్: జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మార్కాపురంలోని శ్రీరెడ్డి మహిళా జూనియర్ కళాశాలలో గురువారం నాడు మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ సైన్సు సంబరాలకు చెందిన ప్రశ్నాపత్రాలను సీతారామశాస్త్రి హాస్పిటల్ వైద్యులు డాక్టర్ బాచిమంచి సీతారామశాస్త్రి, వేమన మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నారపురెడ్డి భారతమ్మ, ఆ కళాశాల గణిత శాస్త్ర అధ్యాపకులు జంకే సుబ్బారెడ్డి, జన విజ్ఞాన వేదిక జిల్లా సమత నాయకురాలు ఆర్.ఎం.ఝాన్సీ పాల్, జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు



మునగాల చంద్రశేఖర్ రెడ్డి, యుటిఎఫ్ నాయకులు ఒద్దుల వీరారెడ్డి, బి.శ్రీరాములు, జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు ఏనుగుల రవికుమార్, సయ్యద్ రఫీలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.సీతారామశాస్త్రి మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని, పాఠ్యాంశాలను అవగాహనతో చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు. వేమన డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నారపరెడ్డి భారతమ్మ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తు శాస్త్రవేత్తలుగా ఎదగాలన్నారు. జన విజ్ఞాన వేదిక మండల నాయకులు టంగుటూరి సుధాకర్, కొండేపోగు ప్రదీప్ కుమార్, పట్టణ నాయకులు ఓబినబోయిన రామాంజనేయులు, మండ్లా సాయిబాబు, కే.మల్లికార్జున, కే.శశిధర్, నరసయ్య, ఎస్కే మస్తాన్, ఎనిబెర రాజు, గోళ్ల సురేంద్ర, ఏ.శంకర్ రెడ్డి, జి.సాయికృష్ణ, కే.రంగయ్య, మహమ్మద్ బాబు, ఏనుగుల శివ, ఎస్‌టియు రాష్ట్ర నాయకులు మండ్ల సజీవరాజు, ఎస్కే యాసిన్, జే.వెంకటేశ్వరరెడ్డి, మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు

కంభం, మేజర్‌న్యూస్: జన విజ్ఞాన వేదిక కంభం మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక బోర్డు స్కూల్ నందు మండల స్థాయి చీకుముకి సైన్స్ సంబరాలను ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి



మాల్యాద్రి మాట్లాడుతూ ఇటువంటి పోటీ పరీక్షలు పిల్లల సృజనాత్మకతను పెంపొందిస్తాయని తెలియజేశారు. కంభం మండల శాఖ అధ్యక్షులు నారపరెడ్డి రమణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే శాస్త్ర సాంకేతిక రంగాలపై మక్కువ పెంచుకోవాలన్నారు ప్రధాన కార్యదర్శి వరుకుంట్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మూఢనమ్మకాలను రూపుమాపణలో జనరేజ్ కంభం మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు జన విజ్ఞాన వేదిక కంభం మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక బోర్డు స్కూల్ నందు మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలను ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి మాల్యాద్రి మాట్లాడుతూ ఇటువంటి పోటీ పరీక్షలు పిల్లల సృజనాత్మకతను పెంపొందిస్తాయని తెలియజేశారు. కంభం మండల శాఖ అధ్యక్షులు నారపరెడ్డి రమణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే శాస్త్ర సాంకేతిక రంగాలపై మక్కువ పెంచుకోవాలన్నారు. ప్రధాన కార్యదర్శి వరుకుంట్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మూఢనమ్మకాలను రూపుమాపడంలో జన విజ్ఞాన వేదిక ఎంతో కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక ఉపాధ్యక్షులు నాగేంద్రుడు పార్థసారథి పాఠశాల ఉపాధ్యాయులు గఫూర్ సలీమా, కుర్షిద మణి మరియు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల విభాగంలో ప్రథమ స్థానం జడ్పీహెచ్ఎస్ నల్ల కాలువ విద్యార్థులు, ద్వితీయ స్థానం వివిఎస్ జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ కంభం విద్యార్థినిలు, తృతీయ స్థానం ప్రభుత్వ పాఠశాల తురిమెళ్ళ విద్యార్థులు సాధించారు. ప్రైవేటు పాఠశాలల విభాగంలో ప్రథమ, ద్వితీయ స్థానాలను ఆల్ఫా స్కూల్ విద్యార్థులు, తృతీయ స్థానం చైతన్య స్కూలు విద్యార్థులు సాధించారు.

## మండలంలో ఘనంగా జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



సంతమాగులూరు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను మండలంలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి మండలంలోని సంతమాగులూరు పాత మాగులూరు ఏల్చూరు కొమ్మలపాడు కుందుర్తి గ్రామాలలో కార్యకర్తలు ఘనంగా జన్మదిన వేడుకలుజరుపుకున్నారు. సంతమాగులూరు లో జరిగిన వేడుకలలో వైసిపి సీనియర్ నాయకులు అట్లా పెద్ద వెంకటరెడ్డి ఎంపీపీ పెనుబర్ల ఎల్లమంద ఆలూరు శ్రీనివాసరావు పాల్గొన్నారు కుందుర్తి గ్రామంలో వైసీపీ నాయకులు మలిరెడ్డి శివారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి పులిహోర స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో విప్పల వెంకటరెడ్డి ఎర్రం శ్రీనివాస్ రెడ్డి పడిగపాటి శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సంక్షేమ రథసారథి మన జగనన్న

- **ఘనంగా ముఖ్యమంత్రి జగనన్న జన్మదిన వేడుకలు**
- **భారీ కేక్‌ను కట్ చేసి స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్న వైసీపీ నాయకులు**
- **పేదలకు, యాచకులకు దుప్పట్లు పంపిణీ చేసిన వైసీపీ నాయకులు**
- **రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే అన్నాను, జగనన్నను అత్యధిక మెజారిటీతో గెలిపిద్దాం**

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ప్రజా సంక్షేమ పథకాల రథసారథి మన ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి అని పలువురు వైసీపీ ముఖ్య నాయకులు అన్నారు. గిద్దలూరు శాసన సభ్యులు అన్నా రాంబాబు ఆదేశాల మేరకు గురువారం గిద్దలూరు పట్టణంలోని రాచర్ల రోడ్డులోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి జగనన్న పుట్టినరోజు వేడుకల్లో పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయ ఆవరణలో పలువురు వైసీపీ నాయకులు భారీ కేక్ ను కట్ చేసి ముఖ్య మంత్రి జగనన్నకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ స్వీట్లు పంచుతూ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం పలువురు పేదలకు, యాచకులకు వైసీపీ నాయకులు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ రాష్టంలో మన జగనన్న ప్రతి పేదింటి ప్రజల పెద్ద కొడుకుగా, అవ్వాతాతల ముద్దుల మనవడిగా, ఆడపడుచులకు అన్నగా, విద్యార్థులకు మేనమామగా, రైతుల పాలిట ఆపద్భాందవుడిగా, బడుగు బలహీన వర్గాల ఆశాదీపంగా పేరు పొందారన్నారు. దివంగత నేత రాజన్న ఆశయ వారసత్వాన్ని కొనసాగిస్తూ ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న జనహృదయ నేత అని కొనియాడారు. మనమందరం రాబోయే ఎన్నికల్లో జగనన్నకు, ఎమ్మెల్యే అన్నా రాంబాబుకి అండగా నిలిచి అత్య ధిక మెజారిటీతో గెలిపించు కోవాల న్నారు ముందుగా పలు వురు వైసీపీ నాయకులు రాచర్ల గేట్ సెంటర్లోని దివంగత మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నియోజకవర్గ పరిధిలోని, ఆరు మండలాల్లో





ఎమ్మెల్యే అన్నా రాంబాబు ఆదేశాల మేరకు పలువురు వైసీపీ నాయకులు జగనన్న వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఎంపీపీ, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, వైసీపీ నాయకులు, నగర పంచాయతీ చైర్మన్, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కో -ఆప్షన్ సభ్యులు, వైసీపీ అనుబంధ విభాగాల కార్పొరేషన్ డైరెక్టర్ సభ్యులు,పలు రాష్ట్ర, జిల్లా, మండల కమిటీ సభ్యులు, టౌన్ కన్వీనర్, జెసిఎస్ ఇంచార్జి, సచివాలయ కన్వీనర్‌లు, గృహ సారథులు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు

కందుకూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 51వ జన్మదినోత్సవం ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం స్థానిక వైకాపా కార్యాలయంలో జరిగినది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి పాల్గొని 51 కేజీల భారీ కేకును వైకాపా కార్యకర్తల ఆనందోత్సాహాల మధ్య కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి నిరంతరాయంగా కృషి చేస్తున్నటువంటి ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన వందలాది సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, పేదల మోముల్లో చిరునవ్వులను పూయిస్తున్న ఏకైక పాలనాదక్షుడు జగన్మోహన్ రెడ్డి అని మహీధర్ రెడ్డి పేర్కొన్నారు. పారదర్శకత, జవాబుదారీతనం, ముక్కుసూటి తనం ప్రస్ఫుటించేలా అద్వితీయమైనటువంటి పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయన ఈ రాష్ట్ర అభివృద్ధికి దిక్సూచని ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ,రహీం, ఖాదర్‌బాషా, గంగిరెడ్డి, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు బేస్తవారిపేట ఎంపీపీ వేగినాటి ఓసూరా రెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా భారీ కేక్ కటింగ్ అనంతరం సభలో బేస్తవారిపేట ఎంపీపీ వేగినాటి ఓసురా రెడ్డి మాట్లాడుతూ పేదల ఆశా జ్యోతి, మహిళా పక్షపాతి, బడుగు బలహీన వర్గాల బలం, రైతన్నలకు అన్న దాత, నూతన విద్యా విధానాల రూపకర్త, జనం మెచ్చిన జననేత ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో బేస్తవారిపేట మండల జేసీఎస్ కన్వీనర్ టీవీఎస్పీ శర్మ, బేస్తవారిపేట మండల వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు చిలకల వెంకట రెడ్డి, బేస్తవారిపేట మండల సొసైటీ బ్యాంకు అధ్యక్షుడు బారెడ్డి వెంకటేశ్వర రెడ్డి, గలిజెరుగుల్ల సొసైటీ బ్యాంకు అధ్యక్షులు ఇండేల నాగిరెడ్డి, యువ నాయకుడు, పిటికాయగుళ్ల ఎంపీటీసీ మల్లెల శేఖర్ రెడ్డి, బేస్తవారిపేట మండల మాజీ ఎంపీపీ వెంకటరాజు, జెడ్పిటిసి బండ్లమూడి వెంకట రాజు, క్లాస్-1 కాంట్రాక్టర్ వెన్నా భాస్కర్ రెడ్డి, బండి శ్రీహరి రెడ్డి, సచివాలయం, పివిపురం నాయకుడు తమటం శ్రీనివాస రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.



## నాణ్యతా ప్రమాణాలతో వ్యాపారం నిర్వహించాలి

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: శాసన సభ్యుడు కరణం బలరాం కృష్ణమూర్తి బట్టల దుకాణాన్ని ప్రారంబించారు. స్థానిక రాంబాబు మెస్ రోడ్డులో దుబాయ్ షేక్ బట్టల దుకాణం గురువారం నిర్వహించగా ముఖ్య అతిథిగా కరణం బలరాం హాజరయ్యారు. ఈ సందర్భంగా షాపు యాజమాన్యం కరణం బలరాంను దుశ్శాలవాతో ఘనంగా సన్మానించారు. అనంతరం కరణం బలరాం మాట్లాడుతూ నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ అందరికీ అందుబాటులో ఉండే విధంగా బట్టల వ్యాపారం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జంజనం శ్రీనివాసరావు, బొనిగల జైసన్‌బాబు, ఆసాది అంకాలరెడ్డి, మామిడాల రాములు, సల్లూరి అనిల్, హచ్ రమేష్, పిక్కి నారాయణ, ఎరిపిల్లి రమణ, మచ్చా సువార్త, అక్కల శ్రీనివాసరెడ్డి, గడ్డం శ్రీను, బక్కా అద్దంకి రెడ్డి, దేవేంద్ర, చిలుకోటి శ్రీనివాసరావు తదితర నాయకులు పాల్గొన్నారు.



## రక్తదానం చేసిన యర్రం వెంకటరెడ్డి

పొదిలి,మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా గురువారం మార్కాపురం లో ఎమ్మెల్యే కెపి నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరంలో వైసిపి డాక్టర్స్ విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శి యర్రం వెంకటరెడ్డి రక్తదానం ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి యర్రం వెంకటరెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు.



## బాలల విజ్ఞాన వికాసమే జనవిజ్ఞాన వేదిక లక్ష్యం

అర్ధవీడు, మేజర్‌న్యూస్: మండలం జనవిజ్ఞాన వేదిక శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థి చెకుముకి సైన్స్ సంబరాలు జరిగాయి. ఈ సందర్భంగా మండలం విద్యాశాఖ అధికారి అబ్దుల్ సత్తార్





ముఖ్య అతిథిగా పాల్గొని చెకుముకి ప్రశ్నపత్రాలు విడుదల చేశారు. ఆ సందర్భంగా విద్యార్థి దశ నుంచే శాస్త్రీయ దృక్పధంను పెంపొందించుకోవాలన్నారు. అందుకు జెవివి నిర్వహించే సైన్స్ సంబరాలలో విద్యార్థులందరూ పాల్గొనాలని అన్నారు. మండల జెవివి అధ్యక్షులు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ మూఢ నమ్మకాలను, మూఢ విశ్వాసాలను దూరం చేయడానికి విశేష కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమానికి మండల జెవివి ప్రధాన కార్యదర్శి మల్లికార్జునరావు మాట్లాడుతూ స్థానిక డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకులం విద్యార్థులు డి.మోక్షదర్, బి.నరేష్, బి.స్టాలిన్ జిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌కు ఎంపికయ్యారని అన్నారు. నాయకులు కేసిరెడ్డి, గుర్రయ్య, రవికిరణ్, వంశీ కృష్ణ, నాగేశ్వర రావు, జనార్దన్ రావు, బాబురావు, నర్సయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల విద్యాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత



కందుకూరు, మేజర్‌న్యూస్: భవిత కేంద్రాల్లోని దివ్యాంగ విద్యార్థులకు సుమారు రూ.30 నుంచి రూ.35 వేల విలువ చేసే ట్యాబ్ లను ప్రభుత్వం అందిస్తోంది వారికి సులభతరంగా అర్థమయ్యే రీతిలో ప్రత్యేక యాప్ లను అందులో ఉంచినట్లు నెల్లూరు జిల్లా సమగ్ర శిక్ష సీఎంవో పెంచలయ్య తెలిపారు. కందుకూరు మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో డివిజన్ స్థాయిలోని అన్ని మండలాలలోని దివ్యాంగుల విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేశారు. ఈ నెలాఖరులో ప్రత్యేక బీఈడీ టీచర్లకు, రిసోర్స్ పర్సన్లకు జిల్లా కేంద్రంలో శిక్షణ ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపవిద్యాశాఖాధికారి ఏ శ్రీనివాసరావు మాట్లాడుతూ ట్యాబ్ ల ద్వారా దివ్యాంగులు ఆధునిక సాంకేతికతను అలవర్చుకుంటారని అన్నారు. దివ్యాంగులకు ప్రభుత్వం డిజిటల్ విద్యను మరింత చేరువ చేస్తోందన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని వారికి సూచించారు. ఎంఈఓ కే సుబ్బారెడ్డి మాట్లాడుతూ శారీరక వైకల్యంతో బాధపడుతూ తోటి పిల్లలతో సమానంగా చదువుకోలేక తల్లడిల్లే చిన్నారుల బంగారు భవిత కోసం ప్రభుత్వం డిజిటల్ విద్యను అందుబాటులోకి తెచ్చిందన్నారు. ప్రత్యేక యాప్ లతో కూడిన ట్యాబ్లను పంపిణీ చేశారు. వినికిడి, దృష్టి లోపం ఉన్న విద్యార్థులందరూ ట్యాబ్లు వినియోగించుకునేందుకు వీలుగా ప్రత్యేక సాఫ్ట్ వేర్ ను పొందుపరిచారని తెలిపారు. అనంతరం దివ్యాంగ విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ- 1 ప్రసాదరావు, ప్రత్యేక శిక్షకులు ప్రియాంక డివిజన్ పరిధిలోని ప్రత్యేక విద్య సహాయకులు, ఐఈఆర్పీలు పాల్గొన్నారు.

## పెనాల్టీ లేకుండా పన్నులు చెల్లించండి

### -కమిషనర్ ఎస్ మనోహర్



కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు పుర పాలక సంఘమునకు 2023 - 2024 రెండవ అర్ధ సంవత్సరము వరకు చెల్లించవలసిన ఆస్థి పన్ను, ఖాళీ స్థలం పన్ను మరియు నీటి పన్నులు సకాలంలో చెల్లించాలని కమీషనర్ ఎస్ మనోహర్‌కోరారు. ఈనెల 31వ తేది లోపు పెనాల్టీ లేకుండా చెల్లించాలని కోరారు. అట్లు కాకుండా జనవరి 01, 2024 నుండి చెల్లించిన యెడల 2 శాతం పెనాల్టి తో చెల్లించ వలసి వస్తుందని తెలిపారు. కావున పట్టణ ప్రజలు నెలాఖరు లోపు పన్నులు చెల్లించి పురపాలక సంఘ అభివృద్ధికి తోడ్పడవలసినదిగా కోరారు.

## చెకుముకి పోటీలలో బిఆర్ ఆక్స్‌ఫర్డ్ విద్యార్థుల ప్రతిభ

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు మండల స్థాయిలో గురువారం జరిగిన చెకుముకి టాలెంట్ టెస్ట్ పరీక్షలలో కందుకూరు బిఆర్ ఆక్స్ ఫర్డ్ పాఠశాల లో చదువుతున్న విద్యార్థులు శ్రుతి (10వ తరగతి),రక్షణ (9వ తరగతి),సాయి సాహిత్య (8వ తరగతి) లు ప్రథమ స్థానాన్ని కైవశం చేసుకుని జిల్లా స్థాయికి ఎంపి కయ్యారని విద్యాసంస్థ ల చైర్మన్ ఉన్నం భాస్కర రావు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రత్యేకంగా కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు,డైరెక్టర్స్ బాల భాస్కరరావు, నరేంద్ర బాబు,డీన్ రామారావు, ప్రిన్సిపాల్స్ మల్లికార్జున,నజీర్ తదితరులు పాల్గొన్నారు.



## సైన్స్ ఫెయిర్‌ను ప్రారంభించిన డిప్యూటి డిఇఓ శ్రీనివాసరావు

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మండల స్థాయిలో సైన్స్ ఫెయిర్ గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఉపవిద్యాశాఖాధికారి ఏ శ్రీనివాసరావు, మండల విద్యాశాఖ



అధికారి కె సుబ్బారెడ్డి, ప్రధానోపాధ్యాయులు ఎం నరసింహమూర్తి, హైస్కూల్ సీనియర్ ఉపాధ్యాయులు దామా లక్ష్మీనారాయణ లు సైన్స్ ఫేర్ ను ప్రారంభించారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనలు బాల బాలికలలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుటకు, సాంకేతిక పరిజ్ఞానం ను పెంపొందించుటకు ఎంతగానో దోహదపడతాయని అధికారులు పేర్కొన్నారు. విద్యార్థులు పోటీ తత్వంతో ముందుకు వెళ్లాలని జిల్లా రాష్ట్ర స్థాయిలో నిర్వహించే ప్రదర్శనలో సత్తా చాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ సైన్స్ ఉపాధ్యాయులు కే రమణయ్య, కందుకూరు గర్ల్స్ హైస్కూల్ సైన్స్ ఉపాధ్యాయులు ఏ పార్వతి, కందుకూరు మండలంలోని హైస్కూల్స్, ప్రాథమికోన్నత పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్‌గా విద్యాధరి బాధ్యతలు స్వీకరణ



కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు నూతన సబ్ కలెక్టర్‌గా విద్యాధరి బాధ్యత లు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న ఎస్ఎస్‌శోభిక ఎండిఎం శాఖకు బదిలీకాగా అక్కడ పనిచేస్తున్న విద్యాధరిని కందు కూరు సబ్‌కలెక్టర్‌గా ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ఆమెకు గురువారం బాధ్యతలు స్వీకరించారు.

# హుండాయ్ కార్పొరేట్ కంపెనీకి 34 మంది ప్రకాశం విద్యార్థులు ఎంపిక



కందుకూరు, మేజర్‌న్యూస్: హైదరా బాద్ కేంద్రంగా ఎన్నో సర్వీస్ కేంద్రాలు కలిగియున్న హుండాయ్ కంపెనీ సర్వీస్ ఇంజనీర్లుగా 34 మందిని తమ విద్యార్థులను ఎంపిక చేసుకుందని ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ కరస్పాం డెంట్ కంచర్ల రామయ్య, టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కే.విజయ్ శ్రీనివాస్ లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ లో ఉద్యోగం చేసేలా వారికి బుధవారం నియామక పత్రాలు అందాయన్నారు. ఏడాదికి రూ 2.40 లక్షల వార్షిక వేతనంతో వీరు పని చేయవలసి ఉంటుందని కంపెనీ హెచ్ ఆర్ లు సిద్ధిక్, కుతుబ్ వెల్లడించారు. మెకానికల్ విద్యార్థులు 24 మంది, ఎలక్ట్రికల్ విద్యార్థులు 10 మంది మొత్తం 34 మందిని ఎంపికయ్యారని రామయ్య వివరించారు. మెకానికల్ డిపార్ట్మెంట్ నుండి ఒకే కంపెనీకి 24 మంది ఎంపిక కావడం తమ కాలేజీ విద్యార్థుల సమర్థతకు గీటురాయిగా నిలుస్తుందని టెక్నికల్ డైరెక్టర్ విజయ్ ప్రశంశించారు. భవిష్యత్తులో మెకానికల్ విద్యార్థులకు సాఫ్ట్ వేర్ ఉద్యోగాలకు దీటుగా అవకాశాలు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్లేస్మెంట్ ఆఫీసరు బాలకృష్ణ,అకడమిక్స్ ఇన్ చార్జ్ ఎస్.ఎం. మీరావలి, మెకానికల్ లెక్చరర్ కే.కోటయ్యలు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు క్యారేజి వాహనదారులు అన్ని అనుమతులు పొందాలి

### - ఎంవిఐ రఫీ

కందుకూరు, మేజర్‌న్యూస్: కాంట్రాక్టు క్యారేజీ వాహనముల యజ మానులతో కందుకూరు మోటారు వాహనముల తనిఖీ అధికారి కార్యాలయమునందు సమావేశము ఏర్పాటు చేయుట జరిగినది . ఈ కార్యక్రమములో కందుకూరు మోటారు వాహనముల తనిఖీ అధికారి ఎస్ కె యండి రఫీ మాట్లాడుతూ కందుకూరు పరిధిలో 12 కాంట్రాక్టు క్యారేజీ



బస్సులు ఉన్నాయని తెలుపుతూ కాంట్రాక్టు క్యారేజీ వాహనముల యజమానులకు వాహనము బయలుదేరుటకు ముందుగానే వాహనము యొక్క పూర్తి మెయింటెనెన్సు చూసుకోవలెనని, వాహనంలో ప్రయాణించే వ్యక్తుల యొక్క పూర్తి వివరములు వాహనంలో ఉంచుకోవలెనని అదేవిధంగా వాహనము యొక్క ధ్రువపత్రాలు అనగా ఫిట్నెస్, పర్మిట్, టాక్స్, ఇన్సూరెన్సు , పొల్యూషన్ మరియు డ్రైవింగ్ లైసెన్స్ చెల్లుబాటులో ఉండే విధముగా చూసుకోవలెనని తెలిపారు. ప్రతి ఒక్క వాహనములో తప్పనిసరిగా ఇద్దరు డ్రైవర్స్ ఉండాలని అదేవిధంగా శబరిమల సీజన్ కావునా తీసుకోవలసిన తగు జాగ్రత్తలపై పలు సూచనలు చేయుట జరిగినది. శబరిమల భక్తులకు వారు వెళ్లి వచ్చు వరకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా వారిని సురక్షితముగా గమ్యస్థానములకు చేర్చాలని వారి పట్ల మర్యాదపూర్వకంగా మెలగాలని సూచించారు.

## కొనసాగుతున్న అంగన్వాడీల సమ్మె



కందుకూరు, మేజర్‌న్యూస్: తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు ఇస్తామని చెప్పింది మీరే కదా? అప్పుడే మరిచారా అని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కటారి అజయ్ కుమార్ ప్రశ్నించారు. అంగన్వాడీల నిరవధిక సమ్మె పదవరోజు చేరింది. ఈరోజు స్థానిక తహాసిల్దార్ ఆఫీస్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె పరిష్కరించనందుకు నిరసనగా 24మంది అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు రిలే నిరాహార దీక్షలు చేశారు. సమ్మె జయప్రదానికై జరుగుతున్న జిల్లా పర్యటనలో భాగంగా కందుకూరు వచ్చిన అజయ్ కుమార్ అంగన్వాడీల దీక్షలను ఉద్దేశించి మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మనకున్న సంపద, ఆదాయం ఏ రాష్ట్రానికి లేదని పేర్కొన్నారు.నిన్న గాక మొన్న అధికారం చేపట్టిన తెలంగాణ ప్రభుత్వం అంగన్వాడీలకు 18వేలు వేతనాన్ని ఇస్తానని, మినీ అంగన్వాడీ సెంటర్లను అప్ గ్రేడ్ చేసిందని,4 వేలు ఆయా పోస్టులు భర్తీ చేస్తావని తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిందని, కానీ ఆంధ్ర లోని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అలాంటి ప్రయత్నాలు చేయకపోవడం శోచనీయమన్నారు. నాలుగున్నర సంవత్సరాల క్రితం తెలంగాణ కంటే అదనంగా వేతనాలు ఇస్తానన్న హామీ ఏమైందని, మీకు గుర్తు లేదా జగన్మోహన్ రెడ్డి అని ప్రశ్నించారు. దౌర్జన్యంగా తాళాలు పగలగొట్టిన వారిపై ప్రైవేటు కేసు వేస్తామని పేర్కొన్నారు. అలాంటి చర్యలు ఉపసంహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు జీవీబీ కుమార్,ఎస్.ఏ. గౌస్,ఎస్ పవన్ కుమార్, ఆర్ సరస్వతి, అంగన్వాడి యూనియన్ రాష్ట్ర నాయకురాలు ఏ అనురాధ, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) కందుకూరు ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు కే రాజేశ్వరి, ఎస్.కె రహంతున్నీసా,ఏ. ప్రభావతి,ఆర్ శశికళ, ఏ అరుణ, ఎస్ సంపూర్ణ, కే రాధా, దామా అనూష, కే ఉమామహేశ్వరి, వి మస్తానమ్మ, కే మాధవి, కే మల్లేశ్వరి,బేబీ.ఝాన్సీ, కృష్ణమ్మ, కే.అరుణ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించిన వైసీపీ నాయకులు

సంతమాగులూరు, మేజర్ న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలలో భాగంగా అద్దంకి వైసీపీ ఇంచార్జ్ పాణ్యం అనిమిరెడ్డి సోదరుడు నరసింహారెడ్డి మండలంలో పర్యటించారు ముందుగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేసి స్థానిక ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు పాఠశాల అభివృద్ధికి తన వంతు సాయం అందిస్తానని నరసింహారెడ్డి ప్రకటించారు ఏల్చూరు కస్తూర్బా గాంధీ పాఠశాల సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు ఎంతోకాలంగా విద్యార్థులకు మంచినీటి సమస్య ఉండడంతో తన వంతు సాయం అందిస్తానని ప్రకటించారు ఈ కార్యక్రమంలో అద్దంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనంతరావు ఏల్చూరు సర్పంచ్ మందా సూరిబాబు బివి కృష్ణారెడ్డి జోసెఫ్ రెడ్డి వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.







ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఢిల్లీలోని పార్లమెంట్ భవనంలో వైఎస్ఆర్‌సిపీ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఇతర పార్లమెంట్ సభ్యులు

-ఒంగోలు, మేజర్‌న్యూస్

# విద్యార్థులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

**ప్రభుత్వ విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట**

**8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్స్ పంపిణీ చేసిన జిల్లాకలెక్టర్**





ఒంగోలు, మేజర్‌న్యూస్ : సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు కూడా ప్రపంచవ్యాప్తంగా పోటీపడేలా విద్యారంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్‌కుమార్ చెప్పారు. ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం వరుసగా రెండో ఏడాది ట్యాబ్స్ పంపిణీ చేస్తున్న సందర్భంగా జిల్లా స్థాయి కార్యక్రమాన్ని ప్రకాశం భవనంలోని స్పందన హాలులో విద్యా శాఖ అధికారులు గురువారం నిర్వహించారు. కలెక్టర్ తోపాటు తూర్పు రాయలసీమ ఉపాధ్యాయుల నియోజకవర్గ ఎం.ఎల్.సి పి.చంద్రశేఖర రెడ్డి, ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ కుప్పం ప్రసాద్, ఒంగోలు నగరపాలక సంస్థ మేయర్ గంగాడ సుజాత, ట్రైనీ కలెక్టర్ శౌర్య మన్ పటేల్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వారు ట్యాబ్స్ అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేడు ప్రతి రంగంలోనూ సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతోందన్నారు. ఈ క్రమంలో విద్యాబోధనలో కూడా టెక్నాలజీని సమర్థంగా వినియోగించుకోవడంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. ఇందులో భాగంగా ఒకటి నుంచి ఐదవ తరగతి కలిగిన పాఠశాలలకు ప్రతి 60 మంది విద్యార్థులకు ఒక స్మార్ట్ టి.వి, 6 నుండి 10వ తరగతి కలిగిన పాఠశాలల్లో ప్రతి సెక్షన్‌కు ఒక ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ (ఐ.ఎఫ్.పి.) అందించిందన్నారు. వీటికి అదనంగా 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్లు కూడా అందిస్తున్నట్లు చెప్పారు.

జిల్లాలోని 496 పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న 21,617 మంది విద్యార్థులకు వీటిని పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. పాఠశాలల్లో టీచర్లు బోధించిన పాఠ్యాంశాలను తిరిగి ఇంటివద్ద నేర్చుకోవడానికి వీలుగా ముఖ్యాంశాలను వీడియోల రూపంలో ఈ ట్యాబ్‌లో చక్కగా పొందుపరిచారన్నారు. విద్యార్థులకు ఏమైనా సందేహాలు వస్తే నివృతి చేసుకోవడానికి ఈ ట్యాబ్లో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌తో పనిచేసే 'స్విఫ్ట్ ఛాట్' అనే అప్లికేషన్‌కు కూడా డౌన్లోడ్ చేసినట్లు తెలిపారు. పేదలకు కూడా నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ సదుపాయాలను కల్పించినట్లు చెప్పారు. వీటిని చక్కగా ఉపయోగించుకుని వివిధ పాఠ్యాంశాలలో అవగాహన పెంచుకుంటూ ముందడుగు వేయా లని విద్యార్థులకు కలెక్టర్ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎం.ఎల్.సి, ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ కుప్పం ప్రసాద్, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, జిల్లా విద్యాశాఖ అధికారి వి.ఎస్. సుబ్బారావు, ఏ.ఎల్.ఎస్. కో-ఆర్డినేటర్ వి.సుబ్బారావు, డిప్యూటీ డి.ఈ.ఓ.లు, ఎం.ఈ.ఓ.లు, పలువురు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# క్రీడాస్ఫూర్తితో క్రికెట్‌లో సత్తాను చాటాలి

**- సంతపేట మున్సిపల్ స్కూల్‌లో క్రికెట్ పోటీలను ప్రారంభించిన సిఐ జగధీష్ -**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : క్రీడల్లో గెలుపు ఓటమిలను సమానంగా భావించి క్రీడా స్ఫూర్తితో ముందుకు నడవాలని ఒంగోలు రెండో పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ జగదీష్ అన్నారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని మల్లెబోయిన యశ్వంత్ యాదవ్ మెమోరియల్ ఆధ్వర్యంలో ఒంగోలులోని సంతపేటలోగల మున్సిపల్ హై స్కూల్ క్రీడా మైదానం నందు నిర్వాహకులు చిక్కాల కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో జరుగుతున్న క్రికెట్ పోటీలను సిఐ జగదీష్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకు చిక్కాల కిరణ్ కుమార్ సాదర స్వాగతం పలికారు. అనంతరం క్రీడాకారులను అతిథులు పరిచయం చేసుకొని క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులతో కలిసి సిఐ జగదీష్ క్రికెట్ ఆడుతూ క్రీడాకారుల్లో క్రీడా స్ఫూర్తిని నింపారు. అనంతరం జగదీష్ మాట్లాడుతూ తన స్నేహితుడి జ్ఞాపకార్థంగా కిరణ్ కుమార్ ఇటువంటి పోటీలు నిర్వహించడం సంతోషిదాయకమని కొనియాడారు. నిర్వహకులు చిక్కాల కిరణ్ కుమార్ మాట్లాడుతూ క్రీడాకారుడిగా ఎంతోమంది మన్నలను పొందిన వ్యక్తి కీ''శే మల్లెబోయిన యశ్వంత్ యాదవ్ అని అన్నారు, విధిఆడిన వింత నాటకంలో తమ నుండి దూరమైనా తన మిత్రుడిని జ్ఞాపకాలు చేసు కుంటూ గత మూడు సంవత్సరాలుగా ఈ క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నామని తెలియజేశారు. నేటి నుంచి ప్రారంభమైన క్రికెట్ పోటీలు ఈనెల 26వ తేదీ వరకు నిర్విరామంగా కొనసాగుతాయని తెలిపారు. మొత్తం 16 జట్లు నందు పాల్గొనడం జరిగి ందని పేర్కొన్నారు, టోర్నీ నందు గెలుపొందిన విజేతలకు 26వ తేదీన ముగింపు ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులచే బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఈనాటి కలం ఎడిటర్, ప్రముఖ న్యాయవాది మన్నం సుధీర్ కుమార్, ఏజే సొల్యూషన్స్ డైరెక్టర్ ప్రియ, ఎస్‌వీ షాపింగ్ మాల్ అధినేత శ్రీను, కునంనేని చక్రవర్తి, శ్రీ రామ్ స్కూల్ కరస్పాండెంట్ ములక రామిరెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

# శ్రీ హరిహరక్షేత్రంలో అంగరంగ వైభవంగా ధనుర్మాస వ్రత వేడుకలు



**అంకురార్పణ చేసిన టీటీడీ పాలక మండలి సభ్యులు శిద్దా సుధీర్, మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దంపతులు**

**స్వామివారి కైంకర్య పోషకులు జ్యోతి గ్రానైట్ సి.ఓ.ఓ మావులేటి శివరామ్ దంపతులు**

**ప్రాతఃకాలంలో గోదాదేవి సమేత శ్రీ రంగనాథస్వామి తిరుప్పావై పారాయణం**

**నయన మనోహరంగా స్వామి అలంకరణ**



చీమకుర్తి, మేజర్‌న్యూస్: 41 కేజీలతో పులిహోర, 516 మినప గారెలు, డ్రైఫ్రూట్స్ పుష్పమాలికలికతో సాక్షాత్తూ తిరుమల 'శ్రీవేంకటేశ్వరస్వామి' వారి 'రూపము'ను అలంకరణగా తయారు చేసి 'శ్రీ హరిహరక్షేత్రం, శ్రీవారి మహామండపం'లో స్వామి వారి దర్శనం భక్తులను అలరించింది. ప్రాతఃకాలంలో స్వామి వారికి తిరుప్పళాండు, తిరుప్పల్లెలుచి, తురుప్పావై పారాయణం, ప్రథమ ఆరాధన, అర్చన, నైవేద్యం, హారతి, శాత్తు మొరై, పాశురం సమర్పణ భక్తులచే సామూహిక విష్ణు సహస్ర పారాయణం ఘనంగా నిర్వహించారు. సాయంత్రం శ్రీ హరిహర క్షేత్రంలో జరిగిన శ్రీ గోదాదేవి సమేత శ్రీ రంగనాథ స్వామి వారి విశిష్ట సేవలో భాగంగా తిరుప్పావడ సేవలో మావులేటి శివరామ్ దంపతులు ఉభయదాతలుగా వ్యవహరించారు. స్వామి వారికి అమ్మవారికి శివరామ్ దంపతులు పట్టు వస్త్రాలను సమర్పించి ఆశీస్సులు అందుకున్నారు. ధనుర్మాసం సందర్భంగా టీటీడీ పాలక మండలి సభ్యులు శిద్దా సుధీర్ కుమార్, మాజీమంత్రి శిద్దా రాఘవరావు సతీమణి లక్ష్మిపద్మావతి ఆలయంలో వేంచేసి ఉన్న మూల విరాట్టులకు విశేష పూజాలు నిర్వహించారు. అనంతరం శ్రీ గోదాదేవి సమేత శ్రీ రంగనాథ స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు, తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఆలయ అర్చకులు వెంకటహరి వెంకట కుమారాచార్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు. శిద్దా వెంకటేశ్వర్లు, వెంకట సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అల్పాహారం, వాహన సౌకర్యం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శిద్దా పెద్దబాబు సాయిబాబు, శిద్దా వెంకటేశ్వర ప్రసాద్, శిద్దా కుటుంబ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# కట్టుదిట్ట భద్రతలో ఈవిఎంలు

**ఈవిఎంల గోదాములను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని మామిడిపాలెంలోని ఈ.వి.ఎం గోదాములను జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ గురువారం సందర్శించారు. త్రైమాసిక తనిఖీలలో భాగంగా గోదాములో భధ్రపరచిన ఈ.వి.ఎంల పరిస్థితిని రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలసి ఆయన పరిశీలించారు. సంబంధిత రికార్డులను కలెక్టర్ తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికలలో వినియోగించటం కోసం జిల్లాకు వచ్చిన ఈ.వి.ఎం.లకు ఇటీవల ఎఫ్.ఎల్.సి నిర్వహించి సక్రమంగా ఉన్న వాటిని పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఒక క్రమపద్ధతిలో గోదాములలో భద్రపరిచామన్నారు. లోపాలు ఉన్నట్లు గుర్తించిన ఈ.వి.ఎంలను ఆ సమయంలోనే ఎలక్షన్ కమిషన్‌కు సరెండర్ చేశామ న్నారు. జిల్లాకు కొత్త ఈ.వి.ఎంలు వచ్చినందున ఈసారి ఎన్నికలలో ఈ.వి.ఎంల పరంగా పెద్దగా సమస్యలు ఎదురుకావనుకుంటున్నట్లు ఆయన చెప్పారు. త్వరలోనే రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ర్యాండమైజేషన్ నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వెంట రాజకీయ పార్టీల ప్రతినిధులు దామరాజు క్రాంతికుమార్ (వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ), రసూల్ (కాంగ్రెస్), జి. సత్యనారాయణ (బి.జె.పి), జిల్లా ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, ఇతర అధికారులు ఉన్నారు.

# పిడిసీసీ బ్యాంకులో సిఎం జగన్ జన్మదిన వేడుకలు

**కేక్ కట్ చేసిన ఛైర్మన్ ప్రసాద్‌రెడ్డి**



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లిమిటెడ్, కేంద్ర కార్యాలయంలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 51వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహింరు. బ్యాంకు చైర్‌పర్సన్ వైయం ప్రసాద్ రెడ్డి కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తండ్రి తగ్గ తనయుడుగా సిఎం జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారని ఛైర్మన్ ప్రసాద్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సీఈవో ఈ కోటిరెడ్డి, జీఎం కె.రాఘవయ్య, సీనియర్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్స్ పంపిణీ

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రభుత్వ బడులలో చదువు 8వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు బైజూస్ కంటెంట్‌తో కూడినటువంటి ట్యాబులను పంపిణీ చేయడం జరిగింది. ఈ ట్యాబుల పంపిణీ కార్యక్రమం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల మరియు కస్తూరిబా పాఠశాల నందు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం మండల విద్యాశాఖ అధికారి బి మస్తాన్ నాయక్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథులుగా మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంటా వెంకటరమణారెడ్డి మండల వైసీపీ నాయకులు గుమ్మ పద్మజా యల్లేష్ లు హాజరైనారు. విద్యార్థిని విద్యార్థులకు ట్యాబులను పంపిణీ చేయడం జరిగింది. గుమ్మ ఎల్లేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఈ ట్యాబుల పంపిణీ కార్యక్రమం భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత శిఖరాలు అందుకోవడానికి దోహదపడుతుందని అందులో భాగంగానే ముఖ్యమంత్రి జగనన్న ఈ ఉన్నతమైన ఆలోచనతో ప్రభుత్వ పాఠశాలల్లో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్‌వి నారాయణరెడ్డి, కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్ అనూష, ఉప సర్పంచ్ దూదేకుల రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు, ప్రజలకు నాణ్యమైన విద్యుత్‌ను అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### - సిపిడిసిఎల్ సూపర్డెంట్ ఇంజనీర్ కేవిజి సత్యనారాయణ

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని డివిజన్ కార్యాలయంలో డివిజన్ పరిధిలోని ఏఈలు డీఈలు, విద్యుత్ శాఖ అధికారులతో ఒంగోలు



సిపిడిసిఎల్ సూపర్డెంట్ ఇంజనీర్ కేవిజి సత్యనారాయణ రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రైతులకు 9 గంటల కరెంటు అదేవిధంగా గ్రామీణ ప్రాంతాలలో, పట్టణ ప్రాంతాలలో 24 గంటలు కరెంటు అందించే విధంగా విద్యుత్ శాఖ కృషి చేస్తుందని అన్నారు. జిల్లా స్థాయిలో ప్రభుత్వ సర్వీసులు మినహాయించి సుమారు 380 కోట్ల వేరియర్స్, మార్కాపురం డివిజన్ ప్రాంతంలో 70 కోట్ల వేరియర్స్ ఉన్నాయని తెలిపారు. ఈ వారంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వారి వారి పరిధిలో ఉన్నటువంటి వేరియర్స్ను పరిశీలించి డబ్బు కట్టని కనెక్షన్లు తొలగించే విధంగా సూచించడం జరిగిందని అన్నారు. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పివి నాగేశ్వరరావు, స్థానిక ఏడి నాయక్, విద్యుత్ శాఖ అధికారులు ఉన్నారు.

## షాదీఖానా నిర్మాణానికి రెండు కోట్లు మంజూరు

మార్కాపురం, మేజర్‌న్యూస్: డివిజన్ కేంద్రమైన మార్కాపురం పట్టణంలో అనేక దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న షాదీ ఖానా నిర్మాణ పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డితో పలు దపాలుగా చర్చించి రెండు కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించిన ఎమ్మెల్యే కెపి నాగార్జున రెడ్డికి మైనారిటీ వర్గం తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు వైసిపి రాష్ట్ర సెక్రటరీ డాక్టర్ ఎం.షంషీర్ అలీ భేగ్ ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో ఏ



ప్రభుత్వం చేయని విధంగా వైసీపీ ప్రభుత్వం మైనారిటీల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేసిందని అన్నారు. ఫలితంగా మైనారిటీలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని అన్నారు. ముఖ్యంగా ఎమ్మెల్సీ అలాగే ప్రభుత్వ నామినేటెడ్ పదవుల్లో మైనారిటీ వర్గానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధిక ప్రాధాన్యతను ఇచ్చారని వైసిపి రాష్ట్ర సెక్రెటరీ డాక్టర్ ఎం.షంషీర్ అలీ భేగ్ గుర్తు చేశారు.

# డిజిటల్ విద్యతో అత్యాధునిక బోధన

### - ట్యాబ్‌ల పంపిణీలో యంపిపి మూడమంచు వెంకటేశ్వర్లు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రభుత్వ పాఠశాలల్లో సాంకేతికవిద్యతో అత్యాధునిక బోధనకు అవకాశం ఉంటున్నట్లు మండల పరిషత్ అధ్యక్షుడు మూడమంచు వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం స్థానిక కెజిబివి పాఠశాలలో ప్రభుత్వం అందజేసిన ఉచిత బైజుస్ ట్యాబులను విద్యార్థినులకు అందజేశారు. అనంతరం యంపిపి, పలువురు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నాయకత్వంలోని వైసీపీ ప్రభుత్వం సాంకేతిక విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చి విద్యార్థులు సాంకేతికంగా అభివృద్ధి చెందడానికి అన్నివసతులు కల్పిస్తున్నట్లు అందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో స్మార్ట్ టివిలు, బైజూస్ ట్యాబులు, ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్ వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో బోధిస్తున్నారని అంతర్జాతీయ నైపుణ్యాలను పెంపొందించేందుకు టోఫెల్, సిబియస్ఇ, ఐబి సంస్కరణలను చేపట్టినట్లు బోధనా సిబ్బంది విద్యార్థినులకు ట్యాబులపై అవగాహన కల్పించి ఉన్నతస్థాయిలో రాణించే విధంగా కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యంపిపి మూడమంచు వెంకటేశ్వర్లు, యంఇఓలు



ప్రసాదరావు, ఆర్.కొండారెడ్డి, వైసీపీ మైనారిటీ సెల్ రాష్ట్రకార్యదర్శి షేక్ బుజ్జి (సర్పంచ్), మండల జెసిఎస్ కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, సర్పంచ్ బొట్లా చిరంజీవి,కమ్మనేతి వెంకటేశ్వర్లు, పి.మాలకొండయ్య,నాయకులు ఇర్ల వీరాంజనేయులు, బి.దేవరాజు, పలువురు నాయకులు, కెజిబివి సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## మాలధారణ దీక్షాపరులకు బ్యాంకు మేనేజర్ బిక్షవసతి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్ పురంలోని శ్రీ కామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానంలో మాలధారణ చేసి దీక్షలు చేపట్టిన స్వాములకు మండల కేంద్రమైన సిఎస్ పురంలోని కెనరా బ్యాంక్ మేనేజర్ ఈశ్వర్ గురువారం భోజనవితరణ కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీకామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి



దేవస్థానం పీఠం నందు ఇండ్ల వెంకటసత్యం అధ్వర్యంలో అయ్యప్ప, గోవిందా, శివ, ఆంజనేయ, భవానీ మాలధారణ స్వాములకు బిక్షవసతి కల్పించిన బిక్షదాతలను పీఠం గురుస్వాములు స్వామివారి పట్టువస్త్రంతో సత్కరించి అభినందనలు తెలుపుతూ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్వాములు, బ్యాంక్ సిబ్బంది, పలువురు స్థానికులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ట్యాబులు పంపిణీ

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్



మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా మండలంలోని చినారికట్ల ప్రభుత్వ పాఠశాలలో గురువారం విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ మురళీకృష్ణ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అనే కార్యక్రమాలు అమలు చేస్తున్నారని అందులో భాగంగానే సీఎం జగన్ పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేశారన్నారు. విద్యార్థులు ట్యాబ్లు ఉపయోగించుకుని తమ విద్యా పరిజ్ఞానం పెంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో విద్యార్థి విభాగం జిల్లా కార్యదర్శి ఏలూరి సంజీవరెడ్డి, ఎంపీటీసీ ఉడుముల ధనలక్ష్మి ,బీసీ సెల్ మండలం పెసిడెంట్ వెంకటరావు, స్కూల్ చైర్మన్ మారవుతు బాల నరసయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఖాదర్ వలీ స్వామి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని ముండ్లపాడు రోడ్డులో గల ఖాదర్ వలి స్వామి దర్గాలో గురువారం గంధం మహోత్సవం సందర్భంగా స్వామిని దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన వైఎస్సార్ సీపీ నాయకులు చేరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, అంతకుముందు దర్గా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు లతీఫ్ ఖాన్, పివై ఖాన్ చెరెడ్డి ని శాలువా కప్పి పూలమాలలతో సాధారంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో



వైయస్సార్‌సీపీ నాయకులు మానం వెంకటరెడ్డి, మానం రమణా రెడ్డి, జయరాం రెడ్డి, కమిటీ సభ్యులు ఉపాధ్యక్షులు షుకూర్, ట్రెజరి ఇటుకల వలి, ఇబ్రహీం, బిస్మిల్లా ఖాన్ రాజా తదితరులు పాల్గొన్నారు.

## నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించాలి

### - చర్చ్ ఆఫ్ క్రైస్ట్ ఇవాంజలిస్ట్ డి.సుధీర్ బాబు

### - సువార్తికులకు నూతన వస్త్రాలు పంపిణీ

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: ప్రేమ, కరుణ దయ కలిగి నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించుమన్న పరిశుద్ధ లేఖనం ప్రకారం ఒకరి పట్ల ఒకరు ప్రేమ కలిగి భక్తి జీవితం జీవించాలని చర్చ్ ఆఫ్ క్రైస్ట్ ఇవాంజలిస్ట్ డి.సుధీర్ బాబు అన్నారు. గురువారం జరిగిన కార్యక్రమంలో 40 మంది సువార్తికులకు పట్టణంలోని ప్యాంటు షర్ట్, చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దైవజనులు డి.సుధీర్ బాబు మాట్లాడుతూ ఏసుక్రీస్తు జన్మించినది కేవలం పాపులను రక్షించడానికే కాదు, అపవాది క్రియలను లయపరచుటకు, లోకమును రక్షించుటకు, దేవుని రాజ్య సువార్త ప్రకటించుటకు, పరిచారం చేయుటకు, తండ్రి చిత్తం నెరవేర్చుటకు,



అపవాదిని మరణం ద్వారా నశింపచేయుటకు, ఆత్మీయ అంధుల కళ్ళను తెరవబడుటకు, నిత్యజీవం ఇచ్చుటకు జన్మించాడని ప్రబోధించారు. సువార్తికుడు ఇమ్మానుయేలు మాట్లాడుతూ మానవుని మంచి మార్గంలో నడిపించుటకు మోషేను దేవుడు చూశాడని వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సువార్తికులు డిపి యేసయ్య, తంగరాల యాకోబు, దర్శనం యోహాను, డి.యోబు, గౌతమ్, ఎల్లయ్య, దొండపాటి యేసయ్య, టి.యేసురత్నం, అబ్రహాం నాయక్, యడవల్లి ఏసు, తంగరాల సురేష్, చంద్ర, మోజెస్, ప్రకాశం, శాంతి వర్ధన్, సింగ వెంకటేశ్వర్లు, సింగ ఆవులయ్య, పోతురాజు, బయన్న, మాండ్ల వెంకటేశ్వర్లు, సాత్విక్, ఎజ్రా, పి.వెంకటయ్య, జాషువా, పలువురు సువార్తకులు పాల్గొన్నారు.

## మండల స్థాయి చెకుముకి పోటీలు

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: జన విజ్ఞాన వేదిక, వెలిగండ్ల మండల శాఖ, మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాల్లో భాగంగా గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్



ఉన్నత పాఠశాలలో మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాల ప్రశ్నాపత్రాలను ఎంఈఓలు దాసు ప్రసాద్, దేవి రెడ్డి రామిరెడ్డి, వెలిగండ్ల హై స్కూల్ హెచ్‌ఎం రాఘవాచారి ఆవిష్కరించారు. అనంతరం మండల స్థాయి చెకుముకి పరీక్ష నిర్వహించారు. మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లిలోని కెవి యన్ అండ్ ఎల్ హై స్కూల్ విద్యార్థులు ఎన్ బ్రహ్మ వర్ధన్, ఎస్.సృజన కుమార్, ఎం.భరత్ రెడ్డి మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించారు. వీరిని ఎంఈఓలు, కెవియన్ అండ్ ఎల్ హై స్కూల్ కరస్పాండెంట్ ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులు జనవరి ఏడో తేదీన జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాల్లో పాల్గొంటారు.

## కోలలపూడి యువకుడు రాంబాబు ఎస్ఐగా సెలెక్ట్



మార్టూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోనే కోలలపూడికి చెందిన గాలి రాంబాబు బుధవారం రాత్రి ప్రకటించిన ఎస్ఐ పరీక్ష ఫలితాల లో ఎంపిక అయ్యారు. గుంటూరు రేంజ్ లో ఎంపిక అయ్యారు. 10వ తరగతి కొలలపూడి హైస్కూల్, ఇంటర్ విజయవాడ శ్రీచైతన్య కాలేజ్, డిగ్రీ చిలకలూరిపేట డిఅర్.యన్.డిగ్రీ కాలేజీలో విద్య అభ్యసించారు. ప్రస్తుతం రైల్వేలో ఉద్యోగం చేస్తూ, ఎస్ఐ పరీక్షలకు శిక్షణ తీసుకున్నారు. తల్లిదండ్రులు రాజారావు-పద్మావతి వ్యవసాయ కూలీలు, తల్లిదండ్రులు రాజారావు, పద్మావతి, అన్నయ్య వెంకట్రావు నా చదువుకు ఎంతో కష్టపడ్డారని రాంబాబు తెలిపారు. చిన్నప్పటి నుంచి ఆటలు అంటే ఎంతో ఇష్టమని, అటలతోపాటు కష్టపడి చదివానని, ఎస్ఐ సాధించాలని కోరిక మొదటి ప్రయత్నంతో సాధించామని తెలిపారు. కష్టపటి చదివితే ఏదయినా సాధించవచ్చు అని రాంబాబు తెలిపారు. రాంబాబు ఎస్ఐగా ఎంపిక పట్ల సర్పంచ్ ఎం.సతీష్ కుమార్, గ్రామస్థులు రాంబాబుకు అభినందనలు తెలిపారు.

## సిఎం జగన్ జన్మదిన వేడుకలు



మార్టూరు, మేజర్‌న్యూస్: విజయనగర్ కాలనీ వెంకయ్య సోషల్ వెల్ఫేర్ సొసైటీ ఆశ్రమంలోని వృద్ధులకు ముఖ్య మంత్రి వైఎస్ జగన్ హన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా గడ్డం మస్తాన్ వలి బ్రెడ్, ఫ్రూట్స్ మరియు అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా గడ్డం మస్తాన్ వలి (బాపట్ల జిల్లా వర్క్స్ బోర్డ్ సెక్రటరీ )మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా జగన్ పాలనలో ఎంతోమంది బడుగు బలహీన వర్గాల ప్రజలకు మేలు జరిగిందని అన్నారు. ప్రతి వర్గానికి జగన్ మోహన్ రెడ్డి సహాయ సహ కారాలు అందిస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో ఆశ్రమ నిర్వాహకుడు శివ రాజేష్, పాల్గొన్నారు.

## కలెక్టర్ స్పందన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి - గుంటక



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలం ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణ లో బుధవారం నాడు జరుగు స్పందన కార్యక్రమంలో ప్రకాశం జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు హాజరవుతారు. మండల ప్రజలు రెవిన్యూ సమస్యలు, వ్యక్తిగత సమస్యలు ఏవైనా స్వయంగా కలెక్టర్‌కి విన్నవించుకుంటే పరిష్కారం అవుతాయి. ఇదే స్పందన ప్రతి సోమవారం ఒంగోలులో జరుగుద్ది ఒంగోలులో కాకుండా వెలిగండ్లలో జరుగుతున్నందున మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరుతున్నాము.

## రామనబోయిన నేతృత్వంలో జగనన్న జన్మదిన వేడుకలు

కనిగిరి, మేజర్‌న్యూస్: బలహీనవర్గాల బలం, ఆడపడు చుల ఆత్మబంధువు,మాట తప్పని మడమ తిప్పని నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా కనిగిరి శాసనసభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్ ఆదేశాల మేరకు కనిగిరి పట్టణంలోని 1 వార్డ్ రామనబోయిన శ్రీనివాసులు, గృహ సారథి నాగమణి ఆధ్వర్యంలో ఘనంగా జన్మదినోత్సవ వేడుకలు నిర్వహించారు. ముందుగా దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాని కి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫూర్ ,వైస్ చైర్మన్ పులి శాంతి, మహిళా సీనియర్ నాయకులు తమ్మినేని సుజాత, సీనియర్ నాయకులు బసిరెడ్డి పిచ్చిరెడ్డి మాట్లాడుతూ 2024లో ముఖ్యమంత్రిగా సీఎం జగన్మోహన్ రెడ్డి తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కనిగిరిలో ఎమ్మెల్యేగా బుర్ర మధు యాదవ్ గెలుస్తారని అన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదినం సంధర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎస్ఎఫ్ఐ బాపట్ల జిల్లా ప్రధమ మహాసభ




బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఎస్ఎఫ్ఐ ప్రధమ మహాసభ లో ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు ప్రసంగిస్తూ బాపట్ల జిల్లాలో ప్రభుత్వ పీజీ సెంటర్ ను ఏర్పాటు చేయాలి అని అన్నారు. బాపట్ల జిల్లాలో ప్రభుత్వ విద్యాసంస్థల నిర్మాణానికి చేసిన తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఎన్నికైన జిల్లా నూతన కమిటీతో ఎస్ఎఫ్ఐ బాపట్ల జిల్లా ప్రధమ మహాసభ బాపట్ల పట్టణంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.బాపట్ల టౌన్ హాల్ నుండి రథం బజార్ సెంటర్ మీదుగా ఎన్జీవో హెూం వరకు విద్యార్థుల ప్రదర్శన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు పాల్గొన్నారు.ర్యాలీ అనంతరం ఎన్జీవో హెూం ప్రాంగణంలో స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం లక్ష్యాలు కలిగిన ఎస్ఎఫ్ఐ జెండాను బాపట్ల జిల్లా అధ్యక్షులు పి మనోజ్ కుమార్ ఆవిష్కరించారు.ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న కె ఎస్ లక్ష్మణ్ రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నూతన జాతీయ విద్యా విధానం 2020 ను రద్దు చేయాలని ఈ విద్యా విధానం దేశంలో పేద విద్యార్థులకు చదువును దూరం చేసి విద్యను మరింతగా కార్పొరేట్లకు అప్పజెప్పే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తుందని అన్నారు, విభజన హామీల్లో భాగంగా రాష్ట్రానికి రావలసిన 11 కేంద్ర విశ్వవిద్యాలయాలను కేంద్ర ప్రభుత్వం విస్మరించిందని, ఇప్పటికే యూనివర్సిటీకి రావాల్సినటువంటి నిధులను ఇవ్వకుండా జాపం చేసిందని ఫలితంగా ఉన్నత విద్యలో ఫీజులు భారంతో విద్యార్థులు అనే కాందోళనలో ఉన్నారని అన్నారు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్నకుమార్ మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం పేరుతో అభివృద్ధిని గాలికి వదిలేసిందని అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ ని ప్రకటిస్తామని హామీ ఇచ్చి నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత డీఎస్సీ మాటే ఎత్తడం లేదని, పాఠశాల కళాశాలలో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేయకుండా బైజూస్ వంటి సంస్థలకు రాష్ట్ర సంపాదన దోచిపెడుతున్నారని పడ్డారు, నాడు నేడు పాఠశాలలతో పాటు సంక్షేమ హాస్టళ్లకు వర్తింపజేసి సంక్షేమ హాస్టల్ అభివృద్ధికి కృషి చేయాలని డిమాండ్ చేశారు, పెండింగ్ లో ఉన్న విద్యా దేవన డబ్బులు వెంటనే విడుదల చేయాలని జీవో నెంబర్ 77 రద్దుచేసి ప్రైవేటు కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు కూడా విద్యాదేవన అమలు చేయాలని డిమాండ్ చేశారు, ఎస్ఎఫ్ఐ బాపట్ల జిల్లా కార్యదర్శి ఆర్య మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో గత సంవత్సరం కాలంలో అనేక విద్యార్థుల సమస్యలపై ఎస్ఎఫ్ఐ కృషి చేసిందని గత అనుభవాలను సమీక్షించి భవిష్యత్తులో బాపట్ల జిల్లా విద్యారంగ అభివృద్ధికి మరింతగా కృషి చేస్తామని అన్నారు .

## వివేక సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: దేవుని పట్ల అచంచల విశ్వాసం, భక్తి శ్రద్ధలతో మానవుడు తన జీవిత కాలంలో నైతిక విలువలతో జీవిస్తూ తన జీవిత పరమార్థాన్ని గ్రహించగలుగుతాడని వివేక సర్వీస్ సొసైటీ కార్యదర్శి అంబటి మురళి కృష్ణ అన్నారు. బాపట్ల మండలం వెదుళ్ళపల్లి , తులసీ నగర్ వివేక సర్వీస్ సొసైటీ ఆవరణలో సెమీ క్రిస్మస్ వేడుకలను గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక క్రిస్మస్ కేకును సర్వీస్ సొసైటీ అధ్యక్షులు ఎన్ వి వి నాగరాజు చేతుల మీదుగా కట్ చేసి, క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వివేక సర్వీస్ సొసైటీ కార్యదర్శి అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ తన్ను తాను హెచ్చించుకొనువాడు తగ్గింపబడుననియు తన్ను తాను తగ్గించుకొనువాడు హెచ్చింపబడుననే బైబిల్ సందేశం మనిషి యొక్క నడవడికను సరైన మార్గంలో పెడుతుందన్నారు. అదేవిధంగా నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించుమనే సందేశం సమాజంలో మానవాళి మధ్య స్నేహం, ప్రేమానురాగాలను పెంపొందించే దిశగా నడిపిస్తుందని వ్యాఖ్యానించారు. గత రెండు దశాబ్దాలుగా వివేక సర్వీస్ సొసైటీ సెమీ క్రిస్మస్ వేడుకలను జరుపుతోందని, అనుబంధ పాఠశాలలు విద్యార్థులను, ఆనంద నగర్ కాలనీ వాసులను కూడా భాగస్వాములను చేయడం ద్వారా సమాజంలో స్నేహపూర్వక పరిమళాలను వెదజల్లడం జరుగుతోందన్నారు. చిన్నారి బాలలు చేసిన ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో వివేక విద్యాశ్రమ్ హై స్కూల్ డైరెక్టర్ పుట్ట పోతురాజు రెడ్డి, లిటిల్ జెమ్స్ డైరెక్టర్ మొవ్వ లక్ష్మీ సుభాషిణి, మొవ్వా సాంబశివరావు, సహకార సంఘాల అధ్యక్షులు తరిగొప్పుల అమరేశ్వరి, ఆకురాతి పద్మినీ దేవి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## చెకుముకి పోటీలలో జిల్లాకు ఎంపికైన చెన్నారెడ్డిపల్లి పాఠశాల విద్యార్థులు



తర్లుపాడు, మేజర్‌న్యూస్: జెవివి ఆధ్వర్యంలో చెకుముకి, క్విజ్ కార్యక్రమాలను మండల కేంద్రమైన తర్లుపాడు లోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారంఏర్పాటు చేశారు. ఈ పోటీ పరీక్షలకు మండల పరిధిలోని సుమారు 8 పాఠశాల నుండి విద్యార్థులు పాల్గొన్నారు. వీరు నిర్వహించిన చెకుముకి, క్విజ్ పోటీ పరీక్షలలో చెన్నారెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో నిలిచి జిల్లా స్థాయిలో నిర్వహించబోయే చెకుముకి పోటీకి అర్హత సంపాదించారు. క్విజ్ పోటీలో తుమ్మలచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానం, తర్లుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తృతీయ స్థానం పొందారు. గెలుపొందిన విజేతలందరికీ జెవివి అధ్యక్ష, కార్యదర్శులు, ప్రధానోపాధ్యాయుల చేతుల మీదుగా గోల్డ్, సిల్వర్ మెడల్స్, సర్టిఫికెట్లు, విలువైన బహుమతులు అందజేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.సుధాకర్ మాట్లాడుతూ ఇలాంటి పరీక్షల్లో విద్యార్థులు పాల్గొనిప్రతిభను చాటుకోవాలన్నారు. విద్యార్థి దశ నుండి సైన్స్ పట్ల అవగాహన పెరుగుతుందన్నారు. సైన్స్ పరిజ్ఞానం పెరిగిన ప్రతి ఒక్కరు మూఢనమ్మకాలపై విశ్వాసం సన్న గిల్లుతుందన్నారు. తదుపరి మండల రెండవ విద్యాశాఖ అధికారి అచ్యుత సుబ్బారావు, జెవివి అధ్యక్ష కార్యదర్శులు రాజగోపాల్, ఎస్ ఎండి రఫీలు ప్రసంగిం చారు.ఈ సందర్భంగా విద్యార్థులకు అన్ని వసతులతోపాటు భోజన వసుతి కల్పించి, కార్యక్రమాన్ని దిగ్విజయం చేసెందు కుదోహదపడినప్రధానోపాధ్యాయులు ఎం.సుధాకర్, పి.కోటి మోహన్, గోసు శ్రీనివాసులకు జన విజ్ఞాన సమితి వారు ప్రత్యేకంగా కృతజ్ఞతాభివందనాలు తెలిపారు.

# 8వ తరగతి బాలికలకు ట్యాబ్స్ పంపిణీ



గిద్దలూరు, మేజర్‌న్యూస్: విద్యార్థుల విద్యాభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ప్రతి సంవత్సరం ప్రభుత్వం 8వ తరగతి విద్యార్థులకు బైజూస్ ట్యాబ్స్ ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమం గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గర్ల్స్ నందు ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు షేక్ సుభాని ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమం నందు గిద్దలూరు మండలం ఎంపీపీ కడప లక్ష్మీ, మాజీ ఎంపీపీ వంశీధర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కాతా దీపిక, మండల విద్యాశాఖ అధికారులు కావడి వెంకటేశ్వర్లు, జింక వెంకటేశ్వర్లు, గిద్దల్లూరు మండలం నందలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. గిద్దలూరు మండలమునకు మొత్తం 743 టాబ్స్ మంజూరు కాగా మొదటి విడతగా 270 ట్యాబ్లు వచ్చాయి. వీటిని మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలలు, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలకు అందించడం జరిగినది. కడప లక్ష్మీ మాట్లాడుతూ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థానాలకు వెళ్లాలని ఆకాంక్షించారు. మండల విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ టాబ్స్‌లో ఉన్న కంటెంట్ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## వల్లూరమ్మ తల్లికి మంత్రి ప్రత్యేక పూజలు



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలం లోని వల్లూరు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వల్లూరమ్మ తల్లికి రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి, కొండేపి నియోజకవర్గం వైకాపా ఇంచార్జ్ ఆదిమూలపు సురేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదములు స్వీకరిం చారు. తొలుత మంత్రి సురేష్ కు మేళ తాళాలతో, వేద పండితుల మంత్రాలతో సురేష్‌కు దేవాలయ ట్రస్ట్ చైర్మన్ కాలే శ్రీనివాసరావు, దేవాలయ కార్యనిర్వహణ అధికారి బి.రమేష్ బాబు, దేవాలయ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కొండేపి నియోజకవర్గం లోని ఆరు మండలాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు ఎస్ఐ పోస్టులుకు ఎంపిక

  

దర్శి, మేజర్‌న్యూస్: మండలంలో ముగ్గురు ఎస్ఐ ఉద్యోగానికి ఎంపిక య్యారు. ఇటీవల నిర్వహించిన ఎస్ఐ పరీక్ష ఫలితాలు వెలువడ్డాయి. దర్శి కొత్తపాలెంకు చెందిన వెంకటేశ్వరరెడ్డి ఎస్ఐగా సెలక్ట్ అయ్యారు. ప్రస్తుతం వెంకటేశ్వరెడ్డి మార్కాపురం డి.ఎస్.పి ఆఫీసులో కానిస్టేబుల్‌గా పనిచేస్తు న్నారు. ఇతను రాష్ట్ర స్థాయిలో 25వ ర్యాంక్‌ను గుంటూరు రేంజ్ పరిధులో 6వ ర్యాంక్ వచ్చింది. లోంకోజనపల్లి రోడ్డు లోని షేక్ సిరాజ్ ఎ.పి. ఎస్.పిఆర్.ఎస్.ఐగా ఎంపికయ్యారు. సిరాజ్ ఒంగోలులో స్పెషల్ పార్టీలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఎర్ర ఓబ్బన్న పల్లికి చెందిన పేరం శిరీష ఎస్ఐగా ఎంపిక అయినట్లు సమాచారం. ఎస్ఐగా ఎంపిక అయిన ముగ్గురిని బంధువులు, స్నేహితులు, గ్రామస్థులు అభినందించారు.

# పది కాలాల పాటు జగనన్నే సీఎంగా ఉండాలి

## – జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

## – చీమకుర్తిలో ఘనంగా 'సీఎం జగన్' జన్మదిన వేడుకలు

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి పది కాలాల పాటు ముఖ్యమంత్రి ఉండాలని, ఆయన పాలన తెలుగు ప్రజలకు ఎల్లప్పుడూ ఉండాలని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే డాక్టరు.బూచేపల్లి శివప్రసాదు రెడ్డి పేర్కొన్నారు. సీఎం వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి



జన్మదిన వేడుకలను పురస్కరించుకొని బూచేపల్లి కార్యాలయంలో సీఎం జన్మదినోత్సవ కేక్‌ను జెడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ,మాజీ ఎమ్మెల్యే డాక్టరు.బూచేపల్లి శివప్రసాదు రెడ్డి కట్ చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు,మండల కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు,పట్టణ అధ్యక్షుడు క్రిష్టిపాటి శేఖర్‌రెడ్డి,జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు,మున్సిపల్ ఛైర్‌పర్సన్ జీ.రాజ్యలక్ష్మి,కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు హాజరైనారు.

**– మండల పరిషత్ కార్యాలయంలో..........**

చీమకుర్తి మండల పరిషత్ కార్యాలయంలో సి.ఎం.జన్మదిన కేక్‌ను ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు, జెసిఎస్ మండల కన్వీనర్ చిన్నపురెడ్డి మస్తాన్‌రెడ్డి, వైస్ ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, వైఎస్సార్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న దేశానికి ఆదర్శం

## - గాయం బలరాం రెడ్డి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: నవరత్నాలు ప్రజలకు చేరవేతంలో దేశానికి వన్నెతెచ్చిన అపరద భగీరధుడు మన జగనన్న అని మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి అన్నారు. మండల పార్టీ కన్వీనర్ యక్కంటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ముఖ్యమంత్రి జగనన్న పుట్టినరోజు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా యం.బలరాం రెడ్డి పాల్గొని కేక్‌ను కట్ చేసి ముఖ్యమంత్రి జగనన్నకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి పదంలో నడపాలంటే మన సీఎం జగన్ వల్లనే జరుగుతుందనీ పేదల పక్షపాతి నవరత్నాలు ప్రతి ఇంటికి చేరవేయడంలో పేద ప్రజల మనులను పొందాడని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు, ఎంపిటిసిలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీల నిరసన

మద్దిపాడు, మేజర్‌న్యూస్: తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీలు చెవిలో పూలు పెట్టుకొని నిరసనను తెలిపారు. మండల కేంద్రమైన మద్దిపాడు లో అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం 10వ రోజుకు చేరింది. ప్రభుత్వం స్పందించే వరకు తమ పోరాటం ఆగదని చెప్పారు. ఈ సమ్మెకు అంగన్వాడి మద్దిపాడు ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి నాతాని ధనలక్ష్మి అధ్యక్షత వహించారు. సమ్మెలో సిఐటియు నాయకులు బంక సుబ్బారావు, ఉబ్బా ఆదిలక్ష్మి, అంగన్వాడీలు యన్.రమ, వెంకటసుబ్బమ్మ, ఆదిలక్ష్మి, రజిని, శారద, మాధవి, ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## రక్తదానం చేసిన ఆర్డీఎఫ్ ప్రదాన కార్యదర్శి నరేంద్ర

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తి మండలం రాజుపాలెం గ్రామానికి చెందిన తానికొండ రమణమ్మ అనారోగ్యకారణంగా ఒంగోలు వెంకట రమణ హాస్పిటల్‌లో చేరారు. చికిత్స నిమిత్తం ఆమెకు ఏ నెగిటివ్ బ్లడ్ అవసరం ఉండగా, వారి కుటుంబ సభ్యులు రెడ్ డ్రాప్ ఫౌండేషన్ (ఆర్డీఎఫ్) స్వచ్ఛంద సేవా సంస్థను సంప్రదించగా సంస్థ సభ్యులు ప్రకాశం జిల్లా ఆర్డీఎఫ్ ప్రదాన కార్యదర్శి దోమతోటి నరేంద్ర వెంటనే స్పందించి గురువారం రక్తదానం చేయటం జరిగింది.రమణమ్మ కుటుంబ సభ్యులు రక్తదాత నరేంద్రకు కృతజ్ఞతలు తెలిపారు.



# పార్వతీపురంలో ఐక్య క్రిస్మస్ వేడుకలు



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని పాస్టర్స్ ఇవాంజలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్(రి.307) ఆధ్వర్యంలో గురువారం రామన్నపేట పంచాయతీ పరిధిలోని పార్వతీపురం మెస్సయ్య మెర్సీ మందిరం నందు ఐక్య క్రిస్మస్ వేడుకలు మద్దాల ఇజ్రాల్ సహకారంతో పాస్టర్ చార్లెస్ పిన్ని అధ్యక్షన ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చార్లెస్ పిన్ని జరగబోవు క్రీస్తు జన్మదిన వేడుకలు అందరం ఘనంగా జరుపుకోవాలని సూచించారు. అందరి కుటుంబాలు ఆనందంగా జీవించే విధంగా చూడాలని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. తదుపరి దైవ సందేశం అందించి ప్రతీ ఒక్కరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో వైస్ ప్రసిడెంట్ జీ.బాబు, సెక్రటరీ పి.యెహోవా, జాయింట్ సెక్రటరీ ఏసయ్య, ట్రజరర్ జీ. ప్రసన్న, బాబు, ఎగ్జికుటివ్ బాడీ మెంబర్స్, అసోసియేషన్ సభ్యులు, దైవ సేవకులు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇజ్రాయిల్ మాట్లాడుతూ సెమీ క్రిస్మస్ బాల బాట కార్యక్రమం జరిగిందని తెలిపారు. ఈ అసోసియేషన్ 2008లో ప్రారంభమై నేటివరకు నిర్విరామంగా కొనసాగుతుందని దైవ కృపతో ప్రతి సంవత్సరం వలే ఈ సంవత్సరం కూడా సంతోష శుభాకాంక్షలు అందరికి అందిస్తూ, ఈ యూనియన్ ఐక్యత తో మరింత అభివృద్ధి పొందాలని కోరుకుంటున్నానని అన్నారు.

# సీఎం జగన్మోహన్ రెడ్డికి, డిప్యూటీ సీఎం అంజాద్ బాషాకి కృతజ్ఞతలు



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలో మైనార్టీల షాదీఖానా నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మరియు మైనార్టీ మినిస్టర్ అంజద్ భాషా గారికి మార్కాపురం ముస్లింలు మరియు మైనార్టీ నాయకులు సయ్యద్ గౌస్ మొహిద్దీన్ ధన్యవాదాలు తెలిపారు. షాది తోఫా పథకం పేద ముస్లిం మైనార్టీల జీవితాల్లో వెలుగులు నింపుతున్న జగన్మోహన్ రెడ్డి గారికి మైనార్టీలందరు రుణపడి ఉంటారని, జగన్ చేస్తున్న మేలును ఎవరు మర్చిపోరని సయ్యద్ గౌస్ మొహిద్దీన్ అన్నారు. ముస్లిం మైనార్టీలకు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వెన్నెముకగా నిలిస్తే...సీఎం జగనన్న ముస్లింలకు అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పించి ముస్లిం మైనార్టీల హార్ట్ బీట్‌గా మారారని అన్నారు. తదితర పథకాలను అమలు చేసి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నెరవేర్చారని ఆయన తెలిపారు. ఇచ్చిన హామీల విషయంలో వైస్ జగన్మోహన్ రెడ్డి మడమ తిప్పరని మరోసారి రుజువైందని, ఇప్పటికైనా ప్రతిపక్షాలు ఓసారి ఆత్మపరిశీలన చేసుకొవ్వాలని ఆయన కోరారు. ఎన్ని విమర్శలు చేసిన వచ్చే ఎన్నికల్లో తమ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం, రాష్ట్ర జనాభాలో అత్యధికంగా ఉన్న ఎస్సి ఎస్టి బీసి మైనార్టీలు వైసీపీ వైపే ఉన్నారని సయ్యద్ గౌస్ మోహిద్దీన్ తెలిపారు.డిప్యూటీ సీఎం, మైనార్టీ మినిస్టర్ అంజాద్ భాషా సహకారంతో షాధీ ఖానా నిర్మాణాన్ని త్వరగా పూర్తిచేసి ముస్లింలకు కానుకగా ఇవ్వాలని సయ్యద్ గౌస్ మోహిద్దీన్ డిప్యూటీ సీఎం అంజద్ బాషాకు విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థులు శాస్త్రీయ దృక్పదాన్ని అలవరుచుకోవాలి...

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః గత 30 సంవత్సరాలుగా తెలుగు రాష్ట్రాలల్లో మూఢ నమ్మకాలపై, అంధ విశ్వాసాలపై జన విజ్ఞాన వేదిక పోరాటం చేస్తుందని, విద్యారులల్లో శాస్త్రీయ దృక్పదాన్ని అలవరచుకోవడం సైన్సుపై అవగాహన కోసం ప్రతి సంవత్సరం కూడా చెకుముకి సంబరాలు నిర్వహిస్తున్నామని జన విజ్ఞాన వేదిక జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టరు.బి.జవహర్ పేర్కొన్నారు. గురువారం చీమకుర్తి గురుకుల పాఠశాలలో జరిగిన చెకుముకి టాలెంట్ టెష్టు ప్రశ్నా పత్రాలను జనవిజ్ఞాన వేదిక జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టరు.బి.జవహర్ ఆవిష్కరించారు. జేవివి మండలశాఖ అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వరరావు, ప్రదాన కార్యదిర్శి చలువాది రమేష్, కోశాధికారి బి.ఆంజనేయులు ఆధ్వర్యంలో



టాలెంట్ టెష్టు నిర్వహించారు. మొదటి బహుమతి ప్రభుత్వ పాఠశాలల విభాగంలో గోనుగుంట జిల్లాపరిషత్ హైస్కూల్, ప్రైవేట్ పాఠశాలల విభాగంలో సిపియస్ విద్యార్థులు మొదటి బహుమతి, ప్రభుత్వ పాఠశాల విభాగంలో రెండవ బహుమతి దేవరపాలెం హైస్కూలు విద్యార్థులు, బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినిలు తృతీయ బహుమతి సాధించారు. ప్రైవేటు పాఠశాలల విభాగంలో గౌతమ్ హైస్కూలు విద్యార్థులు, ద్వితీయ బహుమతి పొందగా, తృతీయ బహుమతి లిటిల్‌స్టార్ హైస్కూలు విద్యార్థులు దక్కించుకున్నారు. విజేతలకు ముఖ్యఅతిథిలు చేతుల మీదగా బహుమతి ప్రదానం చేయటం జరిగింది. గెలుపొందిన విద్యార్థులకు చీమకుర్తి ఎస్.ఐ.జి.రామిరెడ్డి బహమతులను సమకూర్చారు. పోటీలల్లో పాల్గొన్న విద్యార్థులందరికి ఒంగోలు గెలాక్సీ గ్రానైట్ అధినేత చలువాది బదరీనారాయణ సైన్సు పుస్తకాలు, లాంగ్ నోటు పుస్తకాలు, ప్రముఖ పారిశ్రామికవేత్త నూనె సుబ్రహ్మణ్యం జామెంట్రీ బాక్సులు అందజేశారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షులు నూనె హేమసుందరం విద్యార్థులకు రైటింగ్ ప్యాడ్స్,పెన్నులు బహుకరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శాంతి మాధురి, క్రిష్ణిప్రియ, జె.వి.వి.ప్రతినిధులు ఎన్.హరిప్రసాదు, ప్రసాదు, తిరువెంగళం, సోమాశ్రీను, దెవదాసు, మన్నం సుబ్బారావు, చలువాది శ్రీను, జయప్రద, విశ్వభారతి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజా రవాణా అధికారి ఉద్యోగ వ్యతిరేక విధానాలకు నిరసనగా గేట్ సమావేశం



మార్కాపురం, మేజర్‌న్యూస్: ఏపీ పిటిడి (ఏపి ఎస్ఆర్‌టిసి) ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కమిటీ రెండు రోజు పిలుపుమేరకు గురువారం మార్కాపురం డిపో వద్ద జోనల్ సహాయ కార్యదర్శి సోమయాజుల శాస్త్రి అధ్యక్షతన గేట్ మీటింగ్ జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ జనార్ధన రావు మాట్లాడుతూ సస్పెన్షన్ రిమూవ్స్ అయిన ఉద్యోగుల అప్పీల్స్‌ను వెంటనే పరిష్కరించాలని, చిన్నచిన్న డ్యామేజీలకు అధిక పనిష్మెంట్లను ఇవ్వడం మానుకోవాలని, ప్రయాణికుల నుంచి వచ్చిన కంప్లైంట్స్ పై ఇరుపక్షాల విచారణ జరిపిన తరువాత చర్యలు తీసుకోవాలే గాని ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవద్దని తెలియజేస్తున్నాము. అలాగే జిల్లా స్థాయిలో కండక్టర్ల,డ్రైవర్ల డ్యూటీ చార్టులను వెంటనే వేయాలి, ఉద్యోగుల పనిష్మెంట్‌ల్‌పై ఆర్టీసీలో సురేంద్ర బాబు (ఐపీఎస్) విసి అండ్ ఎండి ఇచ్చిన 2019 సర్క్యులర్‌ను మాత్రమే అమలు పరచాలని డిమాండ్ చేసినారు. మార్కాపురం డిపోలో గ్యారేజీ అధికారి అయిన ఎంఎఫ్ యూనియన్ పక్షపాతిగా వ్యవహరిస్తూ గ్యారేజ్‌లోని మెకానికులను శ్రామికులను చాలా ఇబ్బంది పెడుతున్నారు. సెలవులు అడిగితే నీ ఇష్టం వచ్చింది చేసుకోపో అంటున్నారు. ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఎవరు వచ్చినా నేను మాట్లాడను అని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. కావున ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ గేట్ మీటింగ్‌లో రీజనల్ ప్రచార కార్యదర్శి శేఖర్ నాయుడు, డిపో అధ్యక్షులు వెంకటేశ్వర్లు, గ్యారేజీ అధ్యక్ష కార్యదర్శులు రాజేష్, మోహన్ రావు లతో పాటుగా అత్యధిక మంది పాల్గొన్నారు.

# చీమకుర్తిలో ఎం.ఈ.ఎఫ్.క్యాలెండరు ఆవిష్కరణ

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తి పట్టణంలోని క్రిష్టియన్‌పాలెంలో గురువారం మాదిగ ఉద్యోగుల సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు బొంత యేసుదాసు మరియు పాలిపోగు బాబురావు ఆధ్వర్యంలో ఎం.ఈ.ఎఫ్.క్యాలెండరును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి మండల ఎంఆర్‌పియస్ సీనియర్ నాయకులు బుట్టి సాల్మన్, లైన్మెన్ కోటయ్య, మరియదాసు, చిన్న తదితరులు పాల్గొన్నారు.



# పండుగ వేళల్లో విషాదం

## -కల్వర్టు గోడను ఢీకొని విద్యార్థి దుర్మరణం

## - మరో ఇద్దరికి గాయాలు



మద్దిపాడు, మేజర్‌న్యూస్: పండుగ వేళల్లో ఓ కుటుంబంలో విషాదం నెలకొంది. బైక్ అదుపు తప్పడంతో ఒకరు మృతిచెందగా, మరో ఇద్దరు విద్యార్థులు గాయపడ్డారు. ఈ ఘటన మండల పరిధిలోని వెల్లంపల్లి గ్రామ ఎంట్రన్స్‌లో బుధవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. ఎస్సై శ్రీకాంత్ వివరాలు ప్రకారం కొలచనకోట గ్రామానికి చెందిన డొక్కా వంశీ ఒంగోలులోని ఏకేవీకే కాలేజీలో డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. పండుగ వేళ ల్లో తన స్నేహితులతో కలిసి ఒంగోలు నుండి స్వగ్రామానికి అర్ధరాత్రి సమయంలో బయలుదేరగా వెల్లంపల్లి ఎంట్రన్స్‌లోకి వచ్చేసరికి కల్వర్టు గోడను ఢీకొనడంతో వంశీ అక్కడికక్కడే మృతిచెందగా మరో ఇద్దరు విద్యార్థులు గాయపడ్డారు. వీరిని ఒంగోలు రిమ్స్ హాస్పిటల్ కు తరలించారు. వంశీ మరణ వార్త తెలుసుకున్న కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

## డిపిటివో నిరంకుశ వైఖరి మార్చుకోవాలి

### ఏపిపిటిడీ ఎంప్లాయిస్ యూనియన్ హెచ్చరిక

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా డిపిటివో ఉద్యోగ వ్యతిరేక, నిరంకుశ, పక్షపాత, కక్ష సాధింపు చర్యలను మానుకోవాలని ఏపిపిటిడి ఎంప్లాయిస్ యూనియన్ హెచ్చరించింది. డిపో ఆవరణలో డిపో కార్యదర్శి జీ. మాధవరావు అధ్యక్షతన డిపో మేనేజర్ కార్యాలయం వద్ద ఎర్ర బ్యాడ్జీలను ధరించి ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఏపిపిటిడీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఛీఫ్ వైస్ ప్రెసిండెంట్ కాకుమాని నాగేశ్వరరావు ధర్నాను ఉద్దేశించి మాట్లాడారు. అన్నీ డిపోల్లో వోడీలను నోటీసు బోర్డు ద్వారా విల్లింగ్ కమ్ సీనియారిటీ ప్రకారం తీసుకోవాలని కోరారు. డిపిటివో కక్ష సాధింపు చర్యలు, పక్ష పాత వైఖరి మానుకోవాలని హెచ్చరించారు. జిల్లాలోని అన్నీ క్యాటగిరీల్లోని ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. డిపిటివో పరిధిలని రెగ్యులేషన్ 30లోని ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి కోరారు. పెండింగ్‌లో ఉన్న గ్రేడ్ - 1 ప్రమోషన్లు ఇవ్వాలని కోరారు. బిఎస్ నాయక్ డ్రైవర్‌ను వెంటనే డ్యూటీ ఇవ్వాలని, దీర్ఘకాలంగా ఉన్న డిశ్చాబ్‌గా ఉన్న మెకానికల్‌లను మార్చాలని కోరారు. గ్యారేజ్‌ల్లో వర్క్ అలాట్‌మెంట్‌లో జరుగుతున్న పక్షపాత చర్యలను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వాకాడు సుబ్బారావుతో పాటు ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## 'జైత్ర యాత్ర' సినిమా షూటింగ్ ప్రారంభం

### ఒంగోలులో ముహుర్తపు షాట్‌కు క్లాప్ కొట్టిన బాలినేని ప్రణీత్‌రెడ్డి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జైత్ర యాత్ర (కింగ్ ఆఫ్ ఏపి) అనే పేరుతో సినిమా ప్రారంభం అయ్యింది. ఒంగోలులో తొలి ముహూ ర్తపు షాట్‌కు యువ నేత బాలినేని ప్రణీత్‌రెడ్డి క్లాప్ కొట్టారు. మా నాన్నలా జనం గుండెల్లో నుండి పాదయాత్రగా వచ్చాను, మళ్లీ జైత్ర యాత్రలా వస్తాను, అనే హిరో డైలాగ్‌కు క్లాప్ కొట్టారు. ఈ చిత్రానికి దర్శకత్వ పర్యవేక్షణ విక్కీ మాస్టర్ నిర్వహించారు. ఈ చిత్రానికి జగనన్న ఫౌండేషన్ ఛైర్మన్ వార వీరరాజు, కెమారా స్విచాన్ చేశారు. ఫస్ట్ షాట్‌కి విక్కీ మాస్టర్ దర్శకత్వం వహించారు. పాటలు గయాజ్, రైటర్ సబ్బు, మేకర్ ఏ.వి కుమార్, కెమారమెన్ రఘు, నిర్మాణం జే. ఫిలిమ్స్, నిర్మాత ఏ.బి రెడ్డి, పాత కొత్త నటీటులతో నిర్మిస్తున్న చిత్రమే జైత్రయాత్ర ప్రజలు ఆదరించాలని కోరారు.

## సంక్షేమ పథకాలతో ఆర్థిక భరోసా

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలకు ఆర్థిక భరోసా ఇస్తుందని ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్ అన్నారు. మండలంలోని మరపు గుంటలో గురువారం నాడు గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్ రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అమలు చేసిన పథకాలను గురించి బుక్లెట్లు అందజేశారు. గడప గడపకు గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే బుర్రకు ఆ గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తాతపూడి సుకుమార్, సిపి కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు నాగూర్ యాదవ్, టి.నాని, మండల ప్రధాన కార్యదర్శి గంజి రవీంద్ర రెడ్డి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: నాయకులు, కార్యకర్తలు, అభిమానుల హర్షద్వానాలతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 51వ జన్మదిన వేడుకలు స్థానిక వైయస్సార్ విగ్రహం వద్ద గురువారం ఘనంగా జరిగాయి. రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు రామాల.సింగారెడ్డి కేక్ కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి నిరంతరాయంగా కృషి చేస్తున్న ముఖ్యమంత్రి దేశంలో ఎవరైనా ఉన్నారంటే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డియే నని వారు తెలిపారు. తొలుత దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం హాస్పిటల్లో రోగులకు పండ్లు, పాలు, బ్రెడ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్ జగన్ పుట్టినరోజు వేడుకలు

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 51వ పుట్టినరోజు వేడుకలను గురువారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలను నిర్వహించారు. మండల వైసీపీ అధ్యక్షులు గంటా వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా దివంగత నేత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసినటువంటి పుట్టినరోజు కేకును కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. అదేవిధంగా స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మండల పరిషత్ అధ్యక్షులు జోగి వెంకటనారాయణ, స్థానిక సర్పంచ్ చిత్తూరి హారిక, ఉప సర్పంచ్ దూదేకుల రసూల్, చంద్రకాంత్ నాయక్ నాయకులు బొగ్గరపు రమేష్, యక్కంటి వెంకటేశ్వర రెడ్డి, పరుచూరి సీతారామయ్య, అల్లు వెంకటరమణారెడ్డి, యక్కంటి సుబ్బారెడ్డి, యక్కంటి వెంకటేశ్వర రెడ్డి, అల్లు రాంభూపాల్ రెడ్డి, మొద్దు తిరుపతిరావు, లాలు నాయక్, మండలంలోని అన్ని గ్రామాల నుండి నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరైనారు.

# యేసుక్రీస్తు బోధనలు అనుచరణీయం





### సెమీ క్రిస్మస్ వేడుకల్లో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి మేరుగు నాగార్జున

ఒంగోలు, మేజర్‌న్యూస్ : బీదల పట్ల ప్రేమ, శాంతి, సోదరభావంతో జీవించాలని ఏసు క్రీస్తు చేసిన బోధనలు మనందరికీ ఆచరణీయమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి మేరుగు నాగార్జున అన్నారు. జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం ప్రకాశం భవనంలో నిర్వహించిన తేనీటి విందు (సెమీ క్రిస్మస్) కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్, మాదిగ కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మూరి కనకారావు, ఒంగోలు నగరపాలక సంస్థ మేయర్ గంగాడ సుజాతతో కలిసి క్రిస్మస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి నాగార్జున మాట్లాడుతూ ఏసు క్రీస్తు చూపిన మార్గంలో బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మైనార్టీ వర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఖర్చు చేస్తున్న వివరాలను వెల్లడించారు. జగనన్న విద్యా దీవెన పథకంలో 2022-23 ఆర్థిక సంవత్సరంలో 3242 మంది మైనార్టీ విద్యార్థుల తల్లుల ఖాతాలలో రూ.1,94,38,850 లను జమ చేసినట్లు చెప్పారు. జగనన్న వసతి దీవెన పథకంలో 3152 మంది లబ్ధిదారులకు ఇదే విధంగా రూ.3,01,00,000ల ఆర్థికప్రయోజనం కల్పించినట్లు తెలిపారు. 2020-21 ఆర్థిక సంవత్సరానికి 31 చర్చిలు మంజూరు చేసి వాటి నిర్మాణం కూడా పూర్తి చేసినట్లు చెప్పారు. ప్రస్తుతం ఐదు నూతన చర్చిల నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు. రూ.50 లక్షలతో సంతమాగులూరులోనూ, రూ.12 లక్షలతో సి.ఎస్.పురం మండలం అరివేముల లోనూ కమ్యూనిటీ హాల్స్ నిర్మించామన్నారు. జిల్లాలో 601 మంది పాస్టర్లకు గౌరవ వేతనం క్రింద ఒక్కొక్కరికి నెలకు రూ.5 వేల చొప్పున వారి బ్యాంకు ఖాతాలలో రాష్ట్ర ప్రభుత్వం జమ చేస్తున్నట్లు చెప్పారు.

కొమ్మూరి కనకారావు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మైనార్టీలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తూ ఆయా వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఏ. సునీల్ కన్న, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ విజయ్ కుమార్, ఎస్.సి. కార్పొరేషన్ డైరెక్టర్ లింగంగుంట రవికుమార్, మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ మహబూబ్, జిల్లా పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు ఆదం షరీఫ్, బిషప్ ప్రవీణ్ కుమార్, ఒంగోలు చర్చెస్ డినామినేషన్ అధ్యక్షులు ఎస్. ఐజాక్ బాబు, పాస్టర్ విలయం కేరీ, పలువురు క్రైస్తవ పెద్దలు పాల్గొన్నారు.

# పెరిగిన ధరలతో జీవనం సాగించలేకపోతున్నాం..

### 24వ డివిజన్‌లో 67వ రోజు జనచైతన్య యాత్ర

ఒంగోలు, మేజర్‌న్యూస్: పెరిగిన ధరలతో జీవనం సాగించలేకపోతున్నామని జనచైతన్య యాత్ర బృందం ముందు వడ్డెపాలెం వాసులు వాపోయారు. ఒంగోలు నగర జనసేన పార్టీ కార్యదర్శి గోవింద్ కోమలి ఆధ్వర్యంలో ప్రజా సమస్యలను తెలుసుకోవడంలో భాగంగా 67వ రోజు జనచైతన్య యాత్రలో భాగంగా ఒంగోలులోని 24వ డివిజన్ గంటపాలెం దగ్గర వడ్డెపాలెంలో పర్యటించారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ప్రజానీకం జనసేన నాయకులతో మాట్లాడుతూ ఈ జగన్ రెడ్డి ప్రభుత్వంలో పెరిగిన ధరలతో మేము జీవనం సాగించడం చాలా కష్టంగా మారిందని, ప్రజల ఆదాయం పెరగలేదు కానీ కుటుంబ పోషణ ఖర్చు మాత్రం పెరిగిందని, ఇప్పటిదాకా అందరికీ ఒక అవకాశం ఇచ్చామని మాకు ఎవరూ చేసింది ఏమీ లేదని, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తాను అధికారంలోకి వస్తే ఏమి చేస్తారో చెప్పిన విధానం మమ్మల్ని బాగా ఆలోచింప చేసిందని అలాంటి నాయకుడికి ఈసారి అండగా నిలుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు



కళ్యాణ్ ముత్యాల, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శులు ఆర్ కె నాయుడు ముత్యాల,పల్ల ప్రమీల,ఒంగోలు నగర జనసేన పార్టీ కార్యదర్శి గోవింద్ కోమలి, ఒంగోలు నగర జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శులు పోకల హనుమంతురావు, ఆకుపాటి ఉష, 28వ డివిజన్ అధ్యక్షులు కోట సుధీర్, వీర మహిళ మాదాసు సాయి నాయుడు, జనసేన నాయకులు అరవింద్ బాబు ముత్యాల, బ్రాయెడ్డి వేణు, చెన్ను నరేష్, నరసింహారావు, ఉంగరాల వాసు, తదితరులు పాల్గొన్నారు.

## 10వ రోజుకు చేరిన అంగన్‌వాడీల సమ్మె



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రభుత్వ కళ్ళు తెరిచి అంగన్‌వాడీ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద అంగన్వాడి వర్కర్స్ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న పదో రోజు నిర్వాదికి సమ్మె కొనసాగించారు. ఈ సందర్భంగా సిఐటియ జిల్లా ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి వర్కర్స్ సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. ఆటో యూనియన్ నగర కార్యదర్శి, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నగర కార్యదర్శి ఎస్‌టి హుస్సేన్, తంబి శ్రీనివాసులు మాట్లాడారు.

**దర్శిలో...**

పట్టణంలోని ఐ.సి.డి.ఎస్ కార్యాలయం వద్ద నుంచి ప్రదర్శనగా గడియారం స్థంభం సెంటర్‌కి వచ్చి మానవహారం చేస్తుండగా ఎస్ఐ, పోలీసులు వచ్చి వెంటనే ఇక్కడ నుండి వెళ్ళి పోవాలని, మీకు పర్మిషన్ లేదని, లేకపోతే అరెస్టు చేస్తామని అన్నారు. సిఐటియు నాయకులు సందు వెంకటేశ్వరరావుని నెట్టి వేయడంతో ఒక్కసారిగా ఉద్రికత పెరిగి, అంగన్ వాడీ మహిళలు అంతా ఒక్కసారిగా పదిరోజుల నుంచి ధర్నా, సమ్మె శాంతి జబయుతంగా చేసినా ప్రభుత్వం పట్టించుకోలేదని, మా సమస్యలను పట్టించుకోక పోవడంతోనే పోరాటాలు చేస్తున్నామని అందరిని అరెస్టు చేయాలని పెద్ద ఎత్తున ఎస్ఐతో వాధనకి దిగి, రోడ్డుపై ట్రాఫిక్ అడ్డంగా బైటాయించడంతో ఘర్షణ వాతవరణం మొదలు అయ్యింది. దీంతో పోలీసులు వెనుకకు తగ్గి ప్రజలకు అంటకం లేకుండా ఆందోళనలు చేయాలని సర్దిచెప్పడంతో మానవహారం నిర్వహించారు. ఆందోళనలలో యూనియన్ నాయకులు అచ్చమాంబ, అజిత,పద్మావతి, ప్రశాంతి, కవలకుంట్ల బాలమ్మ, శ్రామల, లక్ష్మీ, ఫాతిమా, సుజాత, విశ్వవాణి, వెంకట రమణ, సిఐటియు నాయకులు రంగనాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర పథకాలకు జగన్ స్టిక్కర్లు వేయడం హాస్యాస్పదం

దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని ప్రజలకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నట్లు జగన్ ప్రభుత్వం చెప్పుకోవటం సిగ్గు చేటు అని బిజెపి అధికార ప్రతినిధి లంక దినకర్ అన్నారు. మండలంలోని రాజంపల్లి గ్రామంలో వికాసిత్ భారత్ సంకల్ప యాత్ర గురువారం జరిగింది. భారతీయ జనతా పార్టీ అధికార ప్రతినిధి లంక దినకర్‌గా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పథకాలను కేంద్ర సబ్సిడీ మీద ఇచ్చే ఎరువుల గురించి ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డుల గురించి విశ్వకర్మ యోజన రుణాలు ఉచిత రేషన్ బియ్యం గురించి కేంద్ర ప్రభుత్వం ఇచ్చే 25 ఉచిత పథకాల గురించి క్షుణ్ణంగా గ్రామ ప్రజలకు లబ్ధిదారులకు వివరించారు. ఎంపీడీవో హనుమంతరావు, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు, భారతీయ జనతా పార్టీ యువ మోర్చా నాయకుడు పువ్వాడి దామోదర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కూకట్ల నాగేశ్వరరావు, కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు ఉన్నం శ్రీనివాసులు, దర్శి నియోజకవర్గ ఇన్చార్జ్ మాడపాకుల శ్రీనివాసులు, నియోజకవర్గ కో కన్వీనర్ తిండి నారాయణరెడ్డి, ఎస్సీ మోర్చా ప్రధానకార్యదర్శి జాస్తాది ఆంజనే యులు, దర్శి రూరల్ మండల అధ్యక్షుడు కాకర్ల నాగసాయి తదితరులు పాల్గొన్నారు.

## జడ్పిటిసి క్యాంపు కార్యాలయంలో జగనన్న జన్మదిన వేడుకలు



కనిగిరి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు కనిగిరి జెడ్పిటిసి క్యాంపు కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి మరియు విజిలెన్స్ కమిటీ సభ్యులు మడతల కస్తూరి రెడ్డి,హను మంతునిపాడు జడ్పిటీసి డాక్టర్ దద్దాల నారాయణ, పీడిసిసి బ్యాంకు చైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి ,యంపిపి దంతులూరి ప్రకాశం లు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను నేరుగా ప్రజలకు అందిస్తున్న ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రజలందరికీ మరింత సంక్షేమ పాలన అందించే విధంగా భగవంతుడు జగనన్నకు నిండు నూరేళ్లు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు అధ్యక్షులు సూరసాని మోహన్ రెడ్డి,కోశాధికారి మండాది కృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి,దద్దాల రాములు, సర్పంచులు బ్రహ్మారెడ్డి,మూలే గోవిందరెడ్డి, ముద్దా బాబు, వెంకటయ్య,రజక సంఘం అధ్యక్షుడు కొండయ్య, ముత్యాల సుధాకర్ రెడ్డి, నియోజకవర్గ రైతు అధ్యక్షుడు సిద్ధారెడ్డి, సేవాదళ్ అధ్యక్షులు శ్రీహరి రెడ్డి, చలవాది నారాయణ, దాదిరెడ్డి మాలకొండ రెడ్డి, వెంకటేశ్వర్లు, వెంకట్రావు, తిరుపతయ్య, నాగిరెడ్డి, లక్కిరెడ్డి హనుమారెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సంక్షేమపాలన ఆదర్శం

**- జడ్పీటిసి మేకల శ్రీనివాసులు యాదవ్**



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అందిస్తున్న సంక్షేమపాలన దేశానికి ఆదర్శంగా నిలిచినట్లు జడ్పీటిసి మేకల శ్రీనివాసులు యాదవ్, పలువురు నాయకులు అన్నారు. గురువారం సిఎస్ పురం సెంటరులో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ముందుగా అభిమానులు ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ చేసి అనంతరం పలువురు ఒకరికొకరు తినిపించుకుని పంచిపెట్టారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అవినీతి రహిత పారదర్శక పాలన అందిస్తూ సంక్షేమ రంగంలో చరిత్రసృష్టించి ప్రజల హృదయాలను గెల్చుకున్న ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అని అదేవిధంగా ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా సచివాలయ వ్యవస్థ ఏర్పాటుచేసి గ్రామవాలంటీర్లను నియమించి ప్రజలవద్దకు ప్రభుత్వ సేవలు అందిస్తున్న ఏకైక నాయకుడు జగన్ అని అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికి దక్కుతుందని తెలుపుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈసందర్భంగా కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టరుగా ప్రమాణస్వీకారం చేసిన మండలంలోని జంగంవారిపల్లె గ్రామానికి చెందిన కత్తులపల్లి రమణారెడ్డిని జడ్పీటిసి, నాయకులు సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి మేకల శ్రీనివాసులు యాదవ్, పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి, కె.రమణారెడ్డి, గట్లా విజయ భాస్కరరెడ్డి, దుగ్గిరెడ్డి జయరెడ్డి, సంగిశెట్టి వాసు, బి.రమణయ్య, పులి శేఖర్, సర్పంచులు ప్రవీణ్, భాను తేజ్, పలువురు నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# పేద ప్రజల కోసం జగనన్న చేస్తున్న కృషి గర్వించదగినది



రేపల్లె మేజర్ న్యూస్:రాష్ట్రంలో ప్రతి పేదవారిని ఆర్థికంగా స్థిరపరచాలని నిరంతరం శ్రమిస్తున్న యువ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి దేవుడు మంచి ఆరోగ్యం అందించాలని రేపల్లె పట్టణ వైఎస్సార్ పార్టీ అధ్యక్షులు గడ్డం రాధాకృష్ణ మూర్తి కోరారు.గురువారం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను పెటేరు పంచాయితీ లో గ్రామ సర్పంచ్ కనపర్తి వసుమతి, కన్వీనర్ రవికిరణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతాలలో కనుమరుగవుతున్న సాద ్నం లాంటి కార్యక్రమాలను చేపట్టి ప్రజలను వినోదపరిచారు. దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి కి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా గడ్డం మాట్లాడుతూ రాష్ట్రంలో కులాలు పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తూ పేద ప్రజల హృదయాలలో జగనన్న చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. పంచాయతీ పార్టీ ఇంచార్జ్ కనపర్తి రవికిరణ్ మాట్లాడుతూ జగన్ అన్న స్ఫూర్తితో రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు ఆధ్వర్యంలో పంచాయతీని అన్ని హ%శీ%గులతో ఉత్తమ పంచాయతీగా తీర్చిదిద్దుతున్నామన్నారు. సంక్షేమ పథకాల ద్వారా ఈ నాలుగు సంవత్సరాల కాలంలో సుమారు 60 కోట్ల రూపాయలను పార్టీలకతీతంగా ప్రతి లబ్ధిదారునికి అందజేశామని తెలిపారు. అదేవిధంగా అంతర్గత రహదారులను నిర్మించి ప్రతి కాలనీకి మంచినీటి సదుపాయాలు కూడా ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హ్యాండీక్రాఫ్ కార్పొరేషన్ డైరెక్టర్ చిత్రాల ఒబేద్,చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శి పట్టెం శ్రీనివాసరావు, మండల పరిషత్ అధ్యక్షులు పెనుమాల సుశీల, మెడికొండ సుధాకర చంద్రహాసన్,వైస్ ఏం. పి.పి.రావు నెప్రూ లక్ష్మీ ప్రభాకర్, కౌన్సిలర్ అద్దేపల్లి వెంకట స్వామి,రేపల్లె మాండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు దారం విజయ్, సర్పంచ్ లు కరి శివ మల్లేశ్వరరావు,కారాని కృష్ణ కుమారి శ్రీనివాసరావు, యార్లగడ్డ లక్ష్మీ సోమ శేఖర్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు షేక్ ఫరీద్, వైఎస్ఆర్ పార్టీ లీగల్ సెల్ కార్యదర్శి అల్లం శెట్టి శ్రీనివాసరావు,గ్రామ ఉపసర్పంచ్‌లు గట్టు రాఘవయ్య,మాజీ కౌన్సిలర్ పెనుమూడి వెంకటే శ్వరరావు, వైఎస్సార్ పార్టీ నాయకులు కురగంటి ప్రకాష్, పడమటి నాగ రాజు,పెద్దపల్లి జాన్ హనోక్, రాంబాబు,సోషల్ మీడి యా రఫీ,మురళి, భాస్కర రావు,వైయస్సార్ పార్టీ నాయ కులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వెలుగు కార్యాలయంలో ఘనంగా సెమీక్రిస్మస్ వేడుకలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: గురువారం మండల కేంద్రమైన సి.ఎస్.పురం వెలుగు కార్యాలయంలో క్రిస్టమస్ సందర్భంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలను అదేవిధంగా ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పుట్టినరోజు వేడుకలను వెలుగు ఏపీయం గంటా విద్యాసాగర్, వెలుగు సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా సీఎం జగన్ పుట్టినరోజు కేక్ కటింగ్ చేసి అనంతరం సెమీక్రిస్మస్ వేడుకల సందర్భంగా కేక్ కటింగ్ చేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ముందుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతూ పొదుపు సంఘాల ప్రతినిధులు గ్రామాలలో మహిళల జీవనోపాదులకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలపై అవగాహన కల్పించి ఆర్థికంగా అభివృద్ది చెందడానికి కృషిచేయాలని మండలంలో మహిళా సంఘాలు బ్యాంకు రుణాలను సకాలంలో చెల్లించే విధంగా కృషిచేయాలని జిల్లాలో రుణాల చెల్లింపులో మండలంలో మెరుగైన స్థానంలో ఉన్నట్లు అందుకు కృషిచేసిన గ్రామైఖ్యసంఘం ప్రతినిధులకు అభినందనలు తెలుపుతున్నట్లు రుణాల మంజూరు రికవరీలో మండలాన్ని ఆదర్శంగా నిలిపేందుకు పొదుపు సంఘాల ప్రతినిధులు కృషిచేయాలని అన్నారు. అనంతరం పలువురికి చీరెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపియం విద్యాసాగర్, వెలుగు సిసిలు నారాయణమ్మ, మస్తాన్ రెడ్డి, కాశయ్య, గ్రామైఖ్య సంఘం ప్రతినిధులు, పలువురు పొదుపు మహిళలు పాల్గొన్నారు.

## విద్యతోనే భవిష్యత్‌కు బాటలు: ఆమంచి కృష్ణమోహన్



మార్టూరు, మేజర్‌న్యూస్: ఉన్నత విద్యతోనే విద్యార్థులు బంగారు బాటలు వేసుకోవాలని చీరాల మాజీ శాసనసభ్యులు పర్చూరు వైకాపా సమన్వయకర్త ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. గురువారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 52వ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మార్టూరు జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణంలో 255 మంది పిల్లలకు ట్యాబులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతికి వారు చదువుల కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కష్టపడుతున్నారని అన్నారు. తమ పిల్లలను చదివించుకోవాలని తల్లిదండ్రుల కోరికను, వారి ఆశయాలను జగన్మోహన్రెడ్డి ప్రభుత్వంలో ఈ నాలుగు సంవత్సరాలు కాలంలో వేల కోట్లు వెచ్చించి, స్కూల్లో ఎన్నడు లేని విధంగా మౌలిక వసతుల కల్పనే దేయంగా పనిచేస్తున్నారని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిగా మనకు అవసరం అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆమంచి పాటు పర్చూరు నియోజకవర్గంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పటాన్ కాలేశావలి, రవి చందు, బాబు నాయక్, గ్రామ సర్పంచ్ సమితా బాయ్, బాబు నాయక్, బాపట్ల జిల్లా వర్క్స్ బోర్డ్ సెక్రటరీ గడ్డం మస్తాన్వలి, ఉపసర్పంచ్ కాకోలు రామారావు, వెంకటేశ్వర్లు, సులేమాన్, ఎంపిటిసి కరీముల్లా ఎస్సీ సెల్ కన్వీనర్, సుకుందరావు, సర్పంచ్ జంపని వీరయ్య చౌదరి, ఉప్పలపాటి అనిల్ చౌదరి, సోషల్ మీడియా మొహమ్మద్ రఫీ, తదితరులు వైసీపీ నాయకులు కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జనహృదయ జననేత జగన్మహనరెడ్డి: సర్పంచ్ ముత్యాల భారతి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా సంక్షేమ పథకాలను సృష్టించి అమలుచేసిన సంక్షేమరంగ రథసారథి, జనహృదయ జననేత ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అని నియోజకవర్గ వైసీపి నాయకులు, అయ్యలూరివారిపల్లె పంచాయితీ సర్పంచ్ ముత్యాల భారతి నారాయణరెడ్డి అన్నారు. గురువారం ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు నాయకుల ఆనందోత్సాహాల మద్య సర్పంచ్ కేక్ కటింగ్ చేసి ఒకరికొకరు పంచుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ భారతి నారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాలను సృష్టించి అమలుచేసి దేశానికి ఆదర్శంగా నిలిచిన జననేత సీఎం జగన్ అని అదేవిధంగా ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను పూర్తిగా అమలుచేసి సరికొత్త సంక్షేమ పథకాలను కులమతవర్గాలకు అతీతంగా రాష్ట్రప్రజలకు అందిస్తున్నారని పాలనలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి అవినీతిరహిత సంక్షేమపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రజల దీవెనలతో భగవంతుని ఆశీస్సులతో ప్రజలకు సేవలు అందించాలని కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముత్యాల భారతి నారాయణరెడ్డి, యం.రమణారెడ్డి, పి.రామిరెడ్డి, పి.నాగిరెడ్డి, డీ.కృష్ణారెడ్డి, యస్.శివారెడ్డి, జి.రామచంద్రారెడ్డి, వెంకటరామిరెడ్డి, యస్.తిరుపతయ్య, పలువురు అభిమానులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు విద్యార్థుల భోజనాలు బరువు మోత ?

**ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులకు పని భారం**

**విద్యార్థులతో ఉపాధ్యాయులు వెట్టి చాకిరి**



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని రెడ్డి పాలెం సెంటర్లో ప్రధాన కుడలిలో గల క్రిస్ ప్రవేట్ పాఠశాలలో ఉపాధ్యాయులకుఆ పాఠశాలలో విద్యను అభ్యసించేవిద్యార్థులు ప్రతిరోజు మధ్యాహ్నం సమయంలో రెడ్డి పాలెం సెంటర్లో లో గల భోజనం హోటల్ నుండి భోజనాలు పార్సెల్ తీసుకురావడం ఉపాధ్యాయులు పనితీరుకు అర్థం పడుతుంది.విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించాల్సిన గురువులే విద్యార్థులకు ఈ భోజనాలు బరువ మోత ఏమిటని అయోమయంలో ఉన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాల కంటే దీటుగా ప్రైవేటు పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్పిస్తారని వేలకు వేలు ఖర్చు చేసి తమ పిల్లల్ని ఇలాంటి ప్రవేట్ పాఠశాలకు పంపిస్తుంటే పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది తమకి ఇవేమీ పట్టి పట్టనట్టుగా వ్యవహరిస్తూ విద్యార్థుల చేత అడ్డమైన పనులు చేస్తూ తమ జేబులు నింపుకుంటున్నారు.ఇప్పటికైనా జిల్లా మండల విద్యాశాఖ అధికారులు స్పందించి ఈ పాఠశాల నిర్వహిస్తున్న వారిపై తక్షణ చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.ఈ విషయంపై మండల విద్యాశాఖ అధికారి ఉయ్యూరు వెంకటేశ్వరరావు వివరణ కోరగావిద్యార్థుల చేత ఇలాంటి పనులు చేయించకూడదు పూర్తి వివరాలు పరిశీలించి పాఠశాల యాజమాన్యం పైచర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు.

## సీఎం జగన్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఆమంచి కృష్ణమోహన్



మార్టూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని మార్కెట్ యార్డ్ ఆవరణంలో గురువారం సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం వేడుకలను పురస్కరించుకొని రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పర్చూర్ నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఆమంచి కృష్ణమోహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వైసిపి నేతలు, కార్యకర్తలు అభిమానులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మార్టూరు ఏరియా ఆసుపత్రిలో రక్తదాన చేస్తున్న కార్యకర్తలను, నాయకులను కలిసి పండ్లు అందజేశారు. ముందుగా నేతలు ఆమంచికీ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆమంచితో పాటు పర్చూరు నియోజకవర్గంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, జడ్పీటీసీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ హెూదా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఖాజీపాలెం పెట్రోల్ బంక్ లో పలు మోసాలకు తెర

పిట్టలవానిపాలెంమేజర్‌న్యూస్: మండలంలోని ఖాజీపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న భారత్ పెట్రోలియం బంక్ లో పలు మోసాలకు తెర తీస్తున్నారు. వాహన చోదకులు బొంబే లు ఎత్తిపోతున్నారు పెట్రో ల్ బంకులో పనిచేస్తున్న సిబ్బంది వాహనాలు పెట్రోల్ నింపే సమయంలో తమ చేతివాటాన్ని ప్రదర్శిస్తున్నారు. అని వాహనదారులు వాపోతున్నారు. ద్విచక్ర ఇతర వాహనదారులు పెట్రోల్ డీజిల్120 రూపాయలకు , 240. రూపాయలకు ఇలా ఆయిల్ వాహనంలో నింపమనగా పెట్రోల్ ఫిల్లింగ్ మిషన్లో సహజంగానే 120,140 200, 300, 400, 500, రౌండ్ ఫిగర్ ఇలూ ఫీడ్ చేసి గన్ లాక్ చేస్తారు తర్వాత తమ చేతివాటన్ని ప్రదర్శిస్తూ గన్ లో లాక్ తీసి మెల్లగా లాక్ తమ ఆధీనంలోకి తీసుకొని గన్ పంపును పైకి కిందకు ప్రెస్ చేస్తూ వాహనదారు కళ్ళకు గంతల కడుతూ మోసాలకు పాల్పడుతున్నారు. ఈ పెట్రోల్ బంకులో బాల కార్మికులనుపనిలో పెట్టుకుని వేటి చాకిరి చేస్తూ ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కుతున్నారు. ఈ విషయంపై పెట్రోల్ బంక్ యజమాని వివరణ కోరగా దురుసుగా సమాధానం వదిలిస్తూ అంతా ఆన్లైన్ సిస్టం మా చేతిలో ఏముండదు అంటూ బొకాయించారు. నేనే రాజు నేనే మంత్రి అన్న చందనంగా వ్యవహరిస్తున్నారు. ఈ పెట్రోల్ బంక్ పై స్థానిక తహసిల్దార్ ఇతర జిల్లా శాఖల అధికారులు స్పందించి పెట్రోల్ బంకుల్లో అక్రమాలు అవినీతికి పాల్పడకుండా తనిఖీలు నిర్వహించి తగిలి చర్యలు తీసుకోవాలనివాహనదారులు పలువురు కోరుతున్నారు.



## నెరవేరిన రైతులచిరకాల వాంఛ

భట్టిప్రోలు,మేజర్ న్యూస్:కృష్ణా నది పరివాహక లంక గ్రామాల రైతులకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సూచనల మేర భట్టిప్రోలు మండల పరిధిలోని సొసైటీ భూములు సాగు చేస్తున్న రైతుల చిరకాల వాంఛ అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మాత్యులు డాక్టర్ మేరుగ నాగార్జున అన్నారు.గురువారం మండల కేంద్రమైన భట్టిప్రోలు వ్యవసాయ మార్కెట్ యార్డు నందు నిర్వహించిన కార్యక్రమం లో లంక సొసైటీ భూములను అనాదిగా సాగు చేస్తున్న 863 మంది రైతులకు మంత్రి నాగార్జున తదితరులు పట్టాలు అందించారు.ఈ సందర్భంగా జరిగిన సభకు తాసిల్దార్ ధూళిపూడి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ మేరుగ నాగార్జున మాట్లాడుతూ ఏళ్ల తరబడి సాగు చేసుకుంటున్న రైతాంగానికి హక్కు పత్రాలు లేకపోవడం బాధాకరం అని ఆ రైతులతో మాట్లాడినపుడు వారు చెప్పిన మాటలు నా మనసు కలిచి వేసిందన్నారు. గతంలో నాకంటే ముందు ఈ ప్రాంతంలో ప్రాతినిధ్య వహించిన మంత్రులు చేయలేని పని తాను ముఖ్యమంత్రి తో మాట్లాడి పట్టాలకు కృషి చేశానన్నారు.సాగు చేసుకున్న రైతులకు ప్రకృతి వైపరీత్యాల కారణంగా వరదల సమయంలో అనేక మార్లు నష్టపోయి ఉంటారన్నారు.ఆ భూమిపై హక్కులు లేకుండా ఉండటంవల్ల బ్యాంకులలో రుణాలు తీసుకుని వ్యవసాయానికి పెట్టుబడులు పెట్టేందుకు వీలు లేకుండా పోయిందని ఆయన అన్నారు.దీనిపై అనేకమార్లు ముఖ్యమంత్రితో,జిల్లా కలెక్టర్లతో లంక గ్రామాల రైతుల వివరాలను తెలియ పరచడం జరిగిందన్నారు. సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి నా మాట నమ్మి పట్టాలు ఇచ్చేందుకు సుముఖత వ్యక్తం చేశారన్నారు. 596 జీవో ప్రకారం భూ హక్కు చట్టాన్ని క్రమబద్ధీకరించటం జరిగిందన్నారు. ఆనాటి నుండి రెవిన్యూ, సర్వేయర్ సిబ్బంది 11 బృందాలుగా ఏర్పడి, కొల్లూరు, భట్టిప్రోలు మండల గ్రామాలలో, తదితర గ్రామాలలో సర్వే చేశారన్నారు.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 52వ జన్మదినోత్సవ సందర్భంగా గురువారం ఇవ్వడం జరిగిందన్నారు.ఈ పట్టాలు ఇచ్చే కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా జరిగాయన్నారు. ఓలేరు గ్రామానికి చెందిన 123 మందికి,వెల్లటూరులో 203,పెద్ద పులివర్రులో 383,పెదలంకలో 154 మందికి పట్టాలు లభించాయని,మిగిలిన వారికి కూడా త్వరలో అందిస్తామన్నారు.అదేవిధంగా కొల్లూరు మండల గ్రామాలైన దోనేపూడి లో 125, జువ్వలపాలెం లో28, తిప్పలకట్టలో 18, తోకలవానిపాలెంలో 15,చిరుమూరులో 70,సుగ్గన లంక చింతల లంకలలో 201 మందికి పట్టాల అంజయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దావూరి వెంకట లలిత మల్లేశ్వరరావు, జడ్పిటిసి తిరువీధులు ఉదయభాస్కరి బాలాజీ,గ్రామ సర్పంచ్ దారా రవికిరణ్మయి చెన్నయ్య,మండల వైస్ ఎంపీపీలు కౌతరపు పిచ్చియ్యశాస్త్రి,మల్లోలు ఉషారాణి,కుండేటి రమేష్,షేక్ సలీం,మన్నెం శ్రీనివాసరావు, గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.



## పొగాకు పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: పొగాకు పంటలో సస్యరక్షణ చర్యలు సుస్థిర వ్యవసాయ పద్ధతులు పాటించాలి అని టంగుటూరు టుబాకు బోర్డు వేలం నిర్వహణ అధికారి ఏ శ్రీనివాసరావు తెలిపారు గురువారం మండల పరిధిలోని చిలుకూరు పాడు గ్రామంలో పొగాకు పంటల సస్యరక్షణ చర్యలు పై రైతులకు అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి బోర్డు అధికారులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఏ.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమంలో ముందుగా తోటలోనూ పరిశీలించి రైతులకు పలు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. రైతులు వీలైనంత వరకు తగ్గించవలెనన్నారు జీవ సంబంధిత పురుగుల మందుల వాడటం పై ముగ్గు చూపవలెను అన్నారు సిఫారస్ చేసిన పురుగు మందులను తగ్గిన మోతాదులో వాడవలెనని మోతాదును మించి పురుగుల మందులు అవశేషాలు వచ్చిన ఎడల ఐదువేల రూపాయలు అపరాధ రుసుమును విధించబడునున్నారు ప్రస్తుతం పొగాకు తోటలను పొగాకు లద్ది పురుగు జల్లెడ పురుగు ఉన్నందున ఇమామోటిన్ బెంజోమేట్ ఐదు గ్రాములు మందును 10 లీటర్ల కలుపుకుని పిచ్చి కా లి చేయాలన్నారు పొగాకు తోటలలో లింగాకర్షణ బుట్టలు పక్షి స్థావరాలు తగిన మోతాదులలో ఏర్పాటు చేసుకోవాలని రైతులకు అవగాహన కల్పించారు పొగాకు తోటల చుట్టూ జొన్న మొక్కజొన్న వంటి పంటలను రెండు మూడు వరుసలలో పెంచిన ఎడల తెల్ల దోమ కొంతవరకు నివారించవచ్చని ఈ సందర్భంగా తెలిపారు. శనగ పచ్చ పురుగు నివారణకు పూ బెండ్మెంట్ వాడకం గురించి ఈ సందర్భంగా రైతులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు అయితే ప్రధానంగా పురుగుమందుల యాజమాన్యం పురుగుమందుల వాడటం పొగాకులో తలపించి పిలక నాసినులు తెగులు నివారణ మైలైన నారు ఎంపిక ఎరువుల యాజమాన్యం నీటిలో కలిగించి వాడే ఎరువుల మోతాదుని గురించి పొగాకేతల అన్యపదార్థాల నిర్మూలన గురించి ఇటీవల మించింగ్ తుఫాన్ ప్రభావం కురిసిన వర్షాలకు పొగాకు సబ్సిడీ తోటలలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి బోర్డు ద్వారా రాయితీలపై ఇస్తున్న ఉపకరణాల గురించి కర్ణాటకలో ప్రస్తుతం జరుగుతున్న పొగాకు మార్కెట్ ధరలు గురించి మొదలైన అంశాలు గురించి రైతులకు ఈ శిక్షణలో క్షేత్ర సిబ్బందికి అవగాహన కల్పించినట్టు బోర్డువేలం నిర్వహణ అధికారి శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోర్డు అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## 13వ రైతు సంఘం మహాసభలను జయప్రదం చేయండి

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని జిల్లా రైతు సంఘం అధ్యక్షులు దేవేండ్ల శ్రీనివాస్ అన్నారు. ఈ నెల 28,29 తేదీల్లో జిల్లా రైతుసంఘం 13 వ మహాసభలు త్రిపురాంతకంలో ఆర్యవైశ్య వాసవి సత్రంలో నిర్వహిస్తున్నామని, సభలను జయప్రదం చేయాలని కోరుతూ ఆయన గురువారం పుల్లలచెరువులో పర్యటించారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద మహాసభల గోడపత్రికను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ ఖరీఫ్‌లో తీవ్రమైన కరువు పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. వర్షాలు కురవకపోవడంతో సాగు చేసిన పంటలన్నీ పూర్తిగా దెబ్బతిని రైతులు నష్టపోయారని వివరించారు. ప్రభుత్వాలు స్పందించి కరువు నివారణకు ప్రత్యేక ప్యాకేజీ కేటాయించాలని కోరారు. అలాగే రైతుల పంట రుణాలు ప్రయివేట్ అప్పులతో సహా ఒకేసారి మాఫీ చేయాలన్నారు. పంట నష్టపోయిన రైతులకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ఆధారంగా పంట నష్టపరిహారం ఎకరాకు రూ.10 వేలు వరకు ఇవ్వాలన్నారు. డ్రిప్, స్ప్రింక్లర్లపై జిఎస్‌టి రద్దు చేసి, దరఖాస్తు చేసుకున్న ప్రతి రైతుకు 90 శాతం సబ్సిడీతో ఇవ్వాలన్నారు. జిల్లాలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలన్నారు. రైతులకు పంట నష్టపరిహార. ఈ సందర్భంగా బాణాల రామయ్య, జీవి గురునాధం మాట్లాడుతూ జిల్లాలో వేలాది మంది కౌలు రైతులు కౌలుకు పంటలు సాగు చేసి పెద్ద ఎత్తున నష్టపోయారు. సాగు కోసం చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. జిల్లాలో 20 వేలకు పైబడి కౌలు రైతులు ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం కేవలం జిల్లాలో 5 వేల మందికి మాత్రమే సిసిఆర్‌సి కార్డులు జారీ చేసిందన్నారు. ఎకరాకు రూ.30 వేల నుంచి రూ.50 వేల వరకు ముందస్తుగా కౌలు చెల్లించి రైతులు పంటలు సాగు చేసి తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. పంట నష్టపరిహారం భూ యజమానులకు వస్తుందని, పంటలు వేసి నష్టపోయిన కౌలు రైతులకు మాత్రం నయా పైసా కూడా రావడం లేదన్నారు. ప్రభుత్వం స్పందించి కౌలు రైతులను ఆదుకోవాలని కోరారు. మండలంలోని రైతులు అధిక సంఖ్యలో పాల్గొని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మహాసభలను విజయవంతం చేయాలని కోరారు .







## ఘనంగా సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

టంగుటూరు, మేజర్‌న్యూస్: గురువారం జరిగిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల వైకాపా నాయకులు ఘనంగా నిర్వహించారు. కొండేపి రోడ్డులోని వైకాపా కార్యాలయం నందు వైకాపా మండల పార్టీ అధ్యక్షులు మల్లవరపు రాఘవరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగినాయి. ఈ సందర్భంగా దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల వైకాపా అధ్యక్షులు మల్లవరపు రాఘవరెడ్డి, కొండపి వైకాపా సీనియర్ నాయకులు ఆనం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న అతి చిన్న వయసులో ముఖ్యమంత్రి పదవులు చేపట్టి రాష్ట్ర ప్రజల తలరాతను మార్చి వేసిన వ్యక్తిని కొనియాడారు. రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల ఆర్థిక అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని తెలిపారు. జగనన్న రాష్ట్రంలో గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేసి సరికొత్త పరిపాలనకు శ్రీకారం చుట్టారని తెలిపారు. వాలంటరీ వ్యవస్థను ప్రవేశపెట్టి దళారీ వ్యవస్థను దూరపరిచి ప్రతి సంక్షేమ పథకం నేరుగా ప్రజల ఖాతాలోనే జమ చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రిగా రావాలని అందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని రాఘవరెడ్డి సత్యనారాయణరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు సిహెచ్ రాజేశ్వర రావు, చింతపల్లి హరిబాబు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు సోమేపల్లి మురళీకృష్ణ, సింగయ్య, బీనీడి ఉదయ్ కుమార్, రావూరి ప్రవీణ్, చిడిపోతు సుబ్బారావు తదితరు నాయకులు పాల్గొన్నారు.

**అట్టహాసంగా సియం జగనన్న పుట్టినరోజు వేడుకలు**

కురిచేడు, మేజర్‌న్యూస్: జగనన్న పుట్టినరోజు వేడుకలను కురిచేడు గ్రామంలో స్థానిక బస్టాండ్ సెంటర్ నందు వైఎస్ఆర్సిపి పర్టీ మండల నాయకులు నడుమ అటహాసంగా గురువారం నిర్వహించారు. వైయస్సార్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మధ్య కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించి తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి మండల నాయకులు నుస్సుం వెంకట నాగిరెడ్డి (ప్రిన్సిపాల్) మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షుడు మన ప్రియతమ నాయకుడు జగన్మోహన్ రెడ్డి 50 సంవత్సరాలు పూర్తి చేసుకుని 51 వ సంవత్సరం లోకి అడుగుపెట్టడం ఆనందంగా ఉందన్నారు. ఆయన ఆరోగ్యవంతంగా ఉండాలని ఆంధ్ర రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్సీపి నాయకులు మేరువా పిచ్చిరెడ్డి, మేరువ సుబ్బారెడ్డి, ఆవుల వెంకటరెడ్డి, జడ్పిటిసి నాగిరెడ్డి, ఎంపీటీసీ పుల్లం వెంకట నరసయ్య, లింగారెడ్డి, వూట్ల వెంకటేశ్వర్లు, కౌలూరి నరసింహారావు, ఏడుకొండలు, మౌలాలి, జోసఫ్, అంకె వెంకటేశ్వర్లు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.